సెప్టెంబర్ 2013 ₹ 5

ఆంధ్రప్రదేశ్

అందరికీ నచ్చే మాసపత్రిక

ఈ సంచికలో . . .

పాఠకుల స్పందన 2
ముందుమాట 3
సంపాదకీయం 4
వెలితి (కవిత) 5
ఆయన పేరు వింటే ప్రభుత్వం ఒణికిపోయేది..(తెలుగువెలుగులు) 6
రుంటరూప్యా (కథ) 7
పాప పాత్రం నిండింది ! 10

పంచాయతీలలో మహిళలకు పట్టాభిషేకం... 9

అందరికీ సంక్షేమ ఫలాలు... 11

సమృద్ధిగా వర్షాలు.... 14
తేనెటీగలతో రైతులకు లాభం 15
'శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలి' 16
తెలుగు అందం (కథ) 17
బామ్మ.. పిల్లలు మరియు టీ.వీ (గోరుముద్దలు) 20
మంగిపూడి వారి 'పురుషమేశ్వలు' (సాహితీ విన్యాసాలు) 21
చవితి 'ఉండ్రాళ్ళు' (కార్టూన్లు) 22
ఇట్లుగూడ (పల్లెటి బాలకిషన్) 23

అవి రేకలు ఇక తెల్లబడవే !..... 25

చరిత్రలో ఇదో కొత్త రికార్డు 27
మారితేనే భవిష్యత్తు. 28
సి.ఎం. సమీక్షలు. 29
దేనికింత ప్రాధాన్యం?! (మన సమస్యలు-మహాపరిష్కారాలు). 31
అక్కడ ఇప్పటికీ వివేకానందుడి ప్రభావం.... 32
జీ.వోలు 33
మున్సిపాలిటీల్లో 'విప్లవం' 36
జీ.వోలు 38

గణేశ్ చెప్పే పత్రి రహస్యం. . 41

ముఖ్యమంత్రి డైరీ 43
ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు అవార్డుల ప్రదానం 45
చెట్లు నరికే వారికి జీవిత ఖైదే సరైన శిక్ష: సి.ఎం. 46
నడుస్తున్న చరిత్ర 47
బస్సుల్లో తిరిగిన మంత్రి 49
మాలతి వెళ్ళిపోయిందా!. 51
అభినయ పరిణామం - నాగభూషణం 52
తల్లికూతుళ్ళు (కథ) 53
కాశ్మీర్‌లో క్రీస్తుని 'కన్నా'న్నారు (ఎందరో సైన్స్ మహానుభావులు). 55
వేదాల్లోంచి బయటకొస్తోంది లోహశాస్త్రం. 57
'ఇందిర జలప్రభ'తో జీవనోపాధి భద్రం.. 60
సొంత ఇంట్లో అద్దెకు !. 61
ప్రతి కొల్లా ఒక వింత 62
పర్యాటకంలో మనం ఎక్కడున్నాం? 63
కావాలి మనకో 'ఎస్‌టీవీ' (కథ కాని కథ). 65
తెలుగు పలుకుబడులు. 67
పుస్తక సమీక్ష 69
శ్రీ'రమణీయం' 72

శాలివాహన శకం 1935
భాద్రపదం 10 - ఆశ్వయుజం 8

సంపుటి : 57 సంచిక : 3

ఆంధ్రప్రదేశ్

(తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో ప్రచురితం)

కమీషనర్ & పబ్లిషర్
ఎం. దానకిషోర్, ఐ.ఎ.ఎస్.

ప్రధాన సంపాదకులు
జి. వల్లీశ్వర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
కె.ఎస్. శాస్త్రి

సహ సంపాదకులు
చెన్నూరి గణేశ్, రాజఫణి వి.
ప్రసాద్ గోపాల, ఎ. మధుసూదన రెడ్డి

ముఖచిత్రం
సిద్ధిలోని పంచముఖ విఘ్నగణపతి

రెండవ కవర్
బడికి పరుగులు
(ఫోటో : ఎస్. రవీందర్, మెదక్)

మూడవ కవర్
బంగారు తల్లి
(ఫోటో : ఎ. సంపత్‌కుమార్, వరంగల్)

నాల్గవ కవర్
స్వాతంత్ర్యదిన వేడుకల్లో
బహుమతులు పొందిన శకటాలు

ప్రతి రూ. 5/- ఏడాది చందా రూ. 50/-

ప్రచురణ
సమాచార, పౌర సంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి. గార్డ్స్
హైదరాబాద్ - 500 028

ఫోన్ : 040-23300258

ముద్రణ
లాక్సిన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవని భావించనక్కరలేదు.

పాఠకుల స్పందన

'ముందుమాట' బాగుంది

తాత్కాలికమైన ఆవేశంతో కోతి మూకలాంటి సమస్యలకు లొంగి ఆత్మహత్యలకు పాల్పడటం సమస్యలకు పరిష్కారమా? అంటూ 'ఆంధ్రప్రదేశ్' ఆగష్టు సంచికలో 'ముందుమాట'లో కమీషనర్ శ్రీ దాన కిషోర్ గారు చక్కగా చర్చించారు. ప్రతి వ్యక్తి ఒక స్వచ్ఛంద సంస్థగా, వ్యవస్థలా పని చేస్తే 'సిగరెటు' పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలవంతమవుతుందని 'సంపాదకీయం'లో సంపాదకులు చక్కగా చెప్పారు.

అనంతపురం వాసులు ఎప్పటికీ మరచిపోని గుత్తి కేశవపిళ్ళే సేవలు ప్రశంసనీయం. 'అప్పటి 'గీత' ఇప్పటి గీతల్ని మారుస్తుందా' అన్న వ్యాసం బాగుంది. రాఖీ కార్టూన్లు కావలసినంత హాస్యం పంచాయి.

ద్వా.నా. శాస్త్రి గారు రాసిన అరుదైన స్వాతంత్ర్యోద్యమ కవితలు వ్యాసం గుర్తుంచుకో తగినదిగా వుంది. 'తెలుగు పలుకుబడులు' విజ్ఞానదాయకంగా, 'శ్రీరమణీయం' వినోదాత్మకంగా ఉన్నాయి.

– డాక్టర్ శివభూషణం,
నరసింహారావు పేట, కర్నూలు

అమితానందం కల్గించింది

'ఆంధ్రప్రదేశ్' ఆగష్టు సంచికలో 'తెలుగు వెలుగులు' శీర్షికన గుత్తి కేశవ పిళ్ళే గురించి శ్రీ జి.వి. రామారావు రాసిన వ్యాసం గుత్తిలో పుట్టి పెరిగి, విశ్రాంత ఉపాధ్యాయునిగా ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడిన నాకు అమితానందం కల్గించింది.

కేశవ పిళ్ళే గుత్తి ప్రాంతానికి, అనంతపురం జిల్లాకి చేసిన సేవలు ప్రశంసనీయం. వారు లాయరుగా వున్న రోజుల్లో గుత్తిలోని అప్పటి న్యాయస్థానాన్ని పాలనాపరమైన కారణాలతో పొరుగు ప్రాంతమైన గుంతకల్లుకి మార్చాలన్న ప్రతిపాదనలకి వారు ఆనాడు అడ్డుపడి వుండకపోతే నేడు గుత్తిలో న్యాయస్థానాలు విస్తరించి వుండేవి కాదు.

ఈ వ్యాసం చదివిన తెలుగు పాఠకులతో పాటు, రాయల సీమ వాసులు, ముఖ్యంగా అనంతపురం జిల్లా పౌరులు గర్వపడేలా చేస్తుందనడంలో సందేహం లేదు.

–ఎగ్గోని శ్యామసుందర్
పుప్పాలగూడ, హైదరాబాద్

ప్రతి సంచికా ఆసక్తిదాయకం

'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక ప్రతి సంచికా ఎంతో ఆకర్షణీయంగా, ఆసక్తిని రేకెత్తించే, చక్కటి సమాచారంతో ఎంతో ఆకట్టుకుంటోంది.

ముఖ్యంగా ఆగష్టు సంచికలో 'పౌర సంబంధాలతో ఎదిగిన అలుపెరుగని 'సింహం' అంటూ డాక్టర్ సి.వి. నరసింహారెడ్డి గురించిన వ్యాసం, విశాఖపోర్టుపై రాసిన వ్యాసాలు మరింత ప్రాముఖ్యతను తెచ్చిపెట్టాయి. సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రచురిస్తున్న 'ఆంధ్రప్రదేశ్' పత్రికలో డాక్టర్ సి.వి. నరసింహారెడ్డి గురించి ప్రచురించడం హర్షణీయం.

– ఎ. మాధవన్ నాయర్
విశాఖపోర్టు మాజీ సమాచార అధికారి, కొచ్చిన్

'పెద్దబహుమతి' బాగుంది

'ఆంధ్రప్రదేశ్' జూలై సంచికలో 'గోరు ముద్దలు' శీర్షికన శ్రీ గీతా సుబ్బారావు గారు రాసిన 'పెద్దబహుమతి' కథ చాలా బాగుంది. ఎస్.సి.ఎస్.టి. సబ్‌ప్లాన్, తదితర అంశాలపై ప్రచురించిన వ్యాసాలు, కవితలు బాగున్నాయి.

–యు. మురళీ మోహన్,
రాజాం, శ్రీకాకుళం జిల్లా

సంపూర్ణ పత్రిక

'ఆంధ్రప్రదేశ్' పత్రిక చదివి సంపూర్ణ తృప్తిని పొందాను. చక్కటి తెలుగు భాష, విజ్ఞానం, వినోదం, నవరసాలతో నిండివుంది.

ఒక గొప్ప పత్రికను పాఠకులకు అందజేస్తున్నందుకు అభినందనలు. వార్తలు, విశేషాలు, చారిత్రిక, సామాజిక, సాంస్కృతిక అంశాలెన్నో పత్రికలో చోటు చేసుకుంటున్నాయి. ఎప్పటికీ ఇలాగే ఈ పత్రిక అలరించేలా చేయాలని కోరుకుంటూ....

– డాక్టర్ ఎస్. వెంకట సుబ్బయ్య,
శేషాద్రినగర్, మహబూబ్‌నగర్

అర్థవంతంగా వుంది

'ఆంధ్రప్రదేశ్' ఆగష్టు సంచిక చాలా బాగుంది. 'ఆత్మహత్యే పరిష్కారమా?' అంటూ 'ముందు మాట' లో కమిషనర్ గారు చక్కగా వివరించారు. ఆత్మహత్యల నేపథ్యం గురించి బాగా వివరించారు. అర్థవంతంగా వుంది. 'నాన్న కోసం', 'ప్రేమంటే' కథలు బాగున్నాయి. అలాగే, మట్టిబంధం కవిత బాగుంది.

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి మంచి సమాచారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు. డాక్టర్ సి.వి. నరసింహారెడ్డి గురించి ప్రచురించిన వ్యాసం, 'టెలిగ్రాం' గురించి రాసిన వ్యాసం బాగున్నాయి.

– బి.ఎస్.కె. చక్రవర్తి,
తిరుపతి, చిత్తూరు జిల్లా

హైదరాబాద్‌లో జాతీయ యువ సాహితీ సమ్మేళనం

హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాజ గాన సభ వేదికగా సెప్టెంబర్ 27 నుంచి అక్టోబరు 5 వరకూ జాతీయ యువ సాహితీ సమ్మేళనానికి జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని 'వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' వారు నిర్వహిస్తున్నారు. కేవలం యువతీ, యువకులకు ప్రాధాన్యత కల్గిస్తూ నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు యువతను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తెలుగు యువ రచయితలు, సాహిత్యాభిలాషులు అనేక ప్రాంతాల నుంచి వచ్చే తోటివారిని కలుసుకొని సాహిత్య పరంగా చర్చించుకొని, కొత్త పరిచయాలు పెంచుకోవడానికి, తెలుగు భాషా సాహిత్యాలపై మక్కువ చాటుకోవడం లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహించనున్నారు.

15 నుంచి 35 సంవత్సరాల లోపు తెలుగు యువతీ యువకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. ఈ సమ్మేళనంలో పాల్గొనదలచిన వారు తమ తమ వివరాలను సెప్టెంబరు 1లోగా ఈ క్రింది చిరునామాకి పంపవలసి వుంటుంది.

శ్రీ వంశీ రామరాజు, మేనేజింగ్ ట్రస్టీ,
వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా,
సత్యసాయిపురం, సర్వే నంబర్ : 139,
కుంట్లూర్, హాయత్ నగర్ మండలం,
రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ – 501505.

'ఆంధ్రప్రదేశ్' పత్రికకు చందా

అన్ని వర్గాల ప్రజలను అలరించే విధంగా, వినూత్నంగా, విజ్ఞానదాయకంగా వెలువడుతున్న 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక ఇంటింటా చదవవలసిన ఒక విశిష్ట పత్రిక. ఈ పత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయల మనియార్డరును **'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, హైదరాబాద్'** పేరిట పంపాలి. పూర్తి చిరునామాతో సహా ఈ క్రింది చిరునామాకు ఎం.ఓ. పంపించాలి.

అకౌంట్స్ ఆఫీసర్
సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి. గార్డ్స్,
మాసాబ్‌ట్యాంక్, హైదరాబాద్ –500 028



కోరుకుందాం

"ఏదన్నా ప్రభుత్వ కార్యాలయంలో పని జరగటం లేదు"

అనగానే, ప్రభుత్వం మొత్తాన్ని పట్టుకుని విమర్శించటం, దిగజారిపోతున్న పని సంస్కృతి గురించి రేవు పెట్టడం, "మా చిన్నతనంలో/ మా నాన్న చిన్నతనంలో / బ్రిటీష్ పాలనలో ఎంత బాగుండేదో" అంటూ ఉన్నవీ లేనివీ ఊహించుకుని నెమరువేసుకోవడం మనం బాగా అలవాటు పడిన విషయాలు.

'పని జరగటం లేదు' అంటే ఎంత తీవ్రంగా స్పందిస్తామో, పని బాగా జరుగుతోందంటే అంత తీవ్రంగాను స్పందిస్తామా?

పురపాలక సంస్థలలో కొత్త 'సిటిజన్స్ ఛార్టర్'ని ప్రవేశ పెట్టి మూడు మాసాలు దాటింది. ప్రజలు 'సిటిజన్స్ ఛార్టర్' ద్వారా మున్సిపల్ సేవలు పొందుతున్నారు. కాని ఈ విషయం పత్రికలలో ప్రముఖంగా రాదు. కనీసం ప్రజలు పత్రికలకి లేఖలు కూడా రాయరు.

ఇందుకు స్పందించాలంటే – "ఏ ప్రభుత్వ సంస్థలయినా వున్నది దేనికి? ప్రజలకు సేవ చెయ్యడానికే. అందులో విశేషం ఏ ముందని స్పందించాలి?" – అని అడిగే వాళ్ళున్నారు. ఆ సేవలు సరిగ్గా అందటం లేదన్నప్పుడు స్పందించారు కదా? ఇప్పుడు నిర్దిష్ట కాల వ్యవధిలో, అవినీతికి ఆస్కారం లేని విధంగా సేవలు లభిస్తున్నాయంటే ప్రజాస్వామిక ప్రభుత్వ స్ఫూర్తితో పాలన సాగుతున్నట్లే కదా! ఎందుకు స్పందన కనబడదు?

124 పురపాలక సంస్థలలో 23 రకాల పురపాలక సేవలను 'సిటిజన్స్ ఛార్టర్' క్రిందకి తీసుకువచ్చారు. గత మే 15 నుంచి అమల్లోకి వచ్చింది.

ఈ 'సిటిజన్స్ ఛార్టర్' (సేవా పత్రం)కి గతంలో మనం వినివున్న 'సిటిజన్స్ ఛార్టర్'కి తేడా వుంది. గతంలో సేవల కాలపరిమితిని మాత్రమే నిర్దేశించేవారు. ఇప్పటి పురపాలక శాఖ కమీషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి మరో అడుగు ముందుకువెళ్ళి, నిర్దిష్ట కాల వ్యవధిలోపల సేవలు ఆయా దరఖాస్తుదారులకి లభ్యం కాకపోతే, సంబంధిత ఉద్యోగుల నుంచి జరిమానా వసూలు చేసి, దరఖాస్తుదారుడికి చెల్లించే ఏర్పాటు చేశారు. ఈ జరిమానా కొన్ని విభాగాల సేవల విషయంలో రోజుకి రూ. 50 వంతున, ఇతర విభాగాల సేవల విషయంలో రోజుకి రూ. 100 వంతున వుంది.

ఉద్యోగుల నుంచి వసూలు చేసే ఇలాంటి జరిమానాలు గత మూడున్నర మాసాల్లో రూ.75,000లకి చేరుకున్నాయి.

అంతేకాదు. ఒక ఉద్యోగికి ఒక ఏడాది లోపల మూడుసార్లు ఇలాంటి జరిమానా విధించబడితే, అతని మీద శాఖాపరమైన చర్యలు తీసుకొంటారు.

ఇలా 'సిటిజన్స్ ఛార్టర్' క్రింద ఈ ఆగస్టు మాసాంతం వరకూ ఈ 23 సేవలు సుమారు 40 లక్షల మందికి పైగా ప్రయోజనం చేకూర్చాయి.

ఇప్పుడు 'సిటిజన్స్ ఛార్టర్' అంటే ఒక జవాబుదారీతనం, ఒక కొత్త పని సంస్కృతి, భయభక్తులతో పనిచేసే విధానం..

ఏ పథకమైనా ప్రజలు వాడుకుంటేనే అర్థవంతంగా వుంటుంది. 'సిటిజన్స్ ఛార్టర్' విజయవంతంగా అమలు జరగటం అంటే – ప్రజలు ఆ సేవల్ని పరిపూర్ణంగా వినియోగించుకోవటం, ఛార్టర్ అమల్లో లోపాలుంటే నేరుగా పురపాలక శాఖ కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్ళటం.

ఇదో అసాధారణ పరిణామం. స్థానికపాలనలో విజయవంతం కావాలని కోరుకుందాం.

వెలితి

సి.హెచ్.వి. బృందావన రావు

[illegible]

[illegible]

పండిట్ నరేంద్రజీ

పూర్వపు హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటం నాటికి ఆర్యసమాజ్ సుప్రసిద్ధ నాయకుడు పండిట్ నరేంద్రజీ యువకుడు. హిందీలో మంచి వక్త. ఉత్తేజకరమైన ఆయన ఉపన్యాసాలు వినడానికి పెద్ద సంఖ్యలో యువకులు వచ్చేవారు. ప్రభుత్వం ఆయనంటే వొణికిపోయేది.

ఒకసారి ఆయనను మానామూరులో నిర్బంధించారు. ఈ ప్రదేశాన్ని సంస్థానంలో 'కాలాపానీ' అనే వారు. నల్లనీరు అని దీని అర్థం. (బ్రిటీష్ వారి హయాంలో అండమాన్ దీవులను కాలాపానీ అనేవారు. రాజకీయ ఖైదీలను అక్కడి జైల్లో ఉంచేవారు. సావర్కర్ తన జైలు జీవితాన్ని అక్కడే గడిపారు) మహబూబ్‌నగర్ జిల్లాలోని నల్లమల అడవులలో అమరాబాద్ సమీపాన ఉండే గ్రామం. అక్కడి నీరు, వాతావరణం ఆరోగ్యకరమైనవి కాదు. కాలాపానీలో ఆయన మూడు సంవత్సరాల నిర్బంధకాలం గడిపారు.

ఆయన పేరు వింటే ప్రభుత్వం ఒణికిపోయేది

నరేంద్రజీ 1907 ఏప్రిల్ 10వ తేదీన శ్రీరామ నవమినాడు హైదరాబాద్ నగరంలో ఒక మధ్యతరగతి కాయస్థ కుటుంబంలో జన్మించారు. ఆయన అసలుపేరు నరేంద్రప్రసాద్ సక్సేనా. తండ్రి మనసబ్ దారు. వారిది నిజాం నవాబులకు అత్యంత విధేయత గల కుటుంబం. ఆయన తండ్రి రాయ్‌కేశవ ప్రసాద్ చనిపోయాక నరేంద్రజీ అక్క గారికి సగం మన్సబ్ కొనసాగింది. నరేంద్ర ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నందున ఆయన సగభాగం మన్సబ్ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ రద్దు చేశారు. తర్వాత ఆయన నిజాంపై పోరాటాన్ని ఉధృతం చేశారు.

హైదరాబాద్ నగరంలో 1929వ సంవత్సరంలో ఆర్యసమాజ్ మహానాయకుడైన రామచంద్ర దెహల్వీ ఇచ్చిన ఉపన్యాసాలు విని ముగ్ధుడైన నరేంద్రజీ ఆర్యసమాజ్ సంస్థ పట్ల ఆకర్షితుడై ఆర్యసమాజ్‌లో సభ్యుడిగా చేరారు. 1930 నుంచి 1933 వరకు మూడు సంవత్సరాలు లాహోర్‌లోని దయానంద ఉపదేశక విద్యాలయంలో వైదిక సిద్ధాంతాలను అధ్యయనం చేసి, హిందీ, సంస్కృత భాషల్లో మంచి ప్రావీణ్యం సంపాదించారు.

నరేంద్రజీ ప్రసంగాలు ఉద్రేక పూర్వకంగా, ఉద్వేగ భరితంగా ఉండేవి. నవయువకులను తిరుగుబాటుకు ప్రేరేపించేవి. హైదరాబాద్ సంస్థానంలోని బీదర్ జిల్లా హాలీఖేడ్ గ్రామంలో జరిగిన ఆర్యసమాజ్ సభలో నరేంద్ర 'పాపానికి భయపడాలి, కానీ పాపాత్ములకు కాదు' అనే అంశంపై ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తున్నంత సేపు హాలీఖేడ్ ప్రజలు దిక్కులు పిక్కటిల్లేలా హర్షధ్వానాలు చేస్తూనే వున్నారు. నిజాం నవాబు నిరంకుశ పోకడల ను ఎదిరించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని హర్షధ్వానాల మధ్య చాటి చెప్పారు. నిజాం నవాబు ముందడుగు కార్యకలాపాలు, పక్షపాత వైఖరిని ఎండగడుతూ 'వైదిక ఆదర్శం' పత్రికలో నరేంద్రజీ రాసిన వ్యాసాలు ప్రభుత్వాన్ని గడగడలాడించాయి. 'వైదిక ఆదర్శం' వార పత్రిక ప్రారంభమైన రెండు నెలలకే నిజాం ప్రభుత్వం దాని ప్రచురణ కర్త ఆయన నరేంద్రజీకి నోటీసు జారీ చేసింది.

1936లో ఆయన ఆర్యసమాజ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1942లో, 1945లో ప్రభుత్వం నరేంద్రజీపై రాజద్రోహనేరం మోపి అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగింది.

నిజాం ప్రభుత్వం నరేంద్ర మీద కత్తిగట్టింది. ఆయనను తిరుగుబాటుదారుగా, అపాయకరమైన వ్యక్తిగా పరిగణించింది. నరేంద్రను కట్టడి చేయకపోతే ప్రభుత్వం మీద తిరుగుబాటుకు ప్రేరేపిస్తాడని భయపడింది. తర్వాత ఆయన ఉపన్యాసాలు, రచనల ను ఏడాది పాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పుడు నరేంద్ర లాహోర్ నుంచి వెలువడే 'ఆర్య గెజిట్' 'ప్రకాశ్' పత్రికల్లో మారుపేరుతో వ్యాసాలు రాశారు. నిజాం ప్రభుత్వం ఈ సంగతి పసిగట్టి 'ఆర్య గెజిట్' పత్రిక హైదరాబాద్ రాష్ట్ర సరిహద్దులకు రాకుండా నిషేధం విధించింది. హైదరాబాద్ నగరం విడిచిపోకూడదంటూ ఆంక్షలు విధించింది. అదే పనిగా తన చర్యలు కొనసాగించడం వలన నరేంద్రుడికి సంవత్సరం పాటు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా కూడా విధించింది. ఆర్యసమాజ్ నాయకులు దీనిపై హైకోర్టులో అప్పీలు చేసి విజయం సాధించారు.

పోలీసు చర్య తరువాత వెంటనే ప్రభుత్వం ముగ్గురు నాయకులను విడుదల చేసింది. వారు స్వామీ రామానంద తీర్థ, వినాయకరావు విద్యాంకర, పండిట్ నరేంద్రజీ. నగరంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా మతసామరస్యాన్ని కాపాడాలని ప్రభుత్వం యీ ముగ్గురు నాయకుల ను కోరింది. ప్రభుత్వం ఒక శాంతి సంఘం నెలకొల్పింది. దానికి స్వామీజీ అధ్యక్షుడు. నరేంద్రజీ కార్యదర్శి. బాకర్ అలీమీర్జాతో పాటు వీరు జంటనగరాలలో వివిధ బస్తీలు తిరిగి ఎటువంటి సంఘర్షణలు జరగకుండా చూశారు.

1952లో శాసన సభకు ఆయన ఎన్నికయ్యారు. ఏ.ఐ.సి.సి. సభ్యులుగా కొనసాగారు. హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్యక్షులుగా హిందీ భాష ప్రచారానికి, అభివృద్ధికి నరేంద్రజీ చేసిన కృషి చిరస్మరణీయమైనది. హైదరాబాద్ నగరంలో అనేక సాంస్కృతిక, సామాజిక, విద్యా, నిర్మాణ సంస్థల స్థాపనకు, అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు.

పండిట్ నరేంద్రజీ బ్రహ్మచారి. తన జీవితంలోని అధిక భాగాన్ని ఆర్యసమాజ్ ఆశయాల ప్రచారానికి వెచ్చించారు. ఆయన గొప్ప వ్యక్తి. ఆ రోజులలో ఇత్తెహాదుల్ ముస్లిమీ నాయకుడు బహదూర్ యార్‌జంగ్‌తో పోటీపడి ఉపన్యసించే సత్తా ఆయన ఒక్కరికే ఉండేది. తన జీవిత చివరి దశలో సన్యాసాశ్రమం స్వీకరించారు.

1976లో సెప్టెంబర్ 24వ తేదీన తనువు చాలించారు. హైదరాబాద్ సంస్థాన విమోచన పోరాటంలో పండిట్ నరేంద్రజీ సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ నగర ప్రజలు కోఠి ఆంధ్రాబ్యాంకు ఎదుట ఆయన కాంస్య విగ్రహాన్ని స్థాపించుకొని, గౌరవించుకున్నారు.

☆

తెలుగు వెలుగులు

- జి. వెంకట రామారావు

తుంటర్యా

రీడింగ్ చేయసాగాడు...

చివరి ప్రశ్నకు వచ్చేశాడు జయంత్.

అతని బుర్రలో బోధివృక్షపు తాలూకు లైట్ వెలిగింది.

"దండాయస్కాంతానికి మధ్యభాగంలో అయస్కాంత శక్తి ఎంత?..." అని ప్రశ్నించాడు జయంత్.

పవర్ కట్టైనట్లుగా బల్బులు వెలగడం లేదు.

ముగ్గురు మేనేజర్ల బేజారు... బేజారు...

వాళ్ళలో ఏదో తెలియని అశాంతుల అపశృతులు 'హ్హా... హ్హా... హ్హో..' అంటూ గేలి చేస్తూ నృత్యం చేయసాగాయి..

పందరి ముందు స్టాప్ వాచ్ 30...20...10.. .5...3...2...1...0.

బజర్ శబ్దంతో బాటుగా గుర్రపు సకిలింతలు....

"కంగ్రాట్స్... జయంత్... ఉద్యోగం గెల్చుకున్నావ్..." అంటూ డైరక్టర్ పందరి తన ముఖమంతా నోరు చేసుకొని ముగ్గురు మేనేజర్ల దంగైన ముఖాలను చూస్తూ వికటాట్టహాసం చేయసాగాడు.

జయంత్‌కు నమ్మశక్యం గావడం లేదు...

"సార్... నాకు నిజంగా ఉద్యోగమిస్తారా?" అంటూ సందేహాత్మకంగా అడిగాడు జయంత్.

"యింకా అనుమానమా?... యు వన్ ది గేమ్... తుంటర్ర్వ్యూలో గెలుపు నీదే.." మెప్పుకోలు సకిలింత...

"సార్ నాకు ఉద్యోగమొస్తే సంతోషించాల్సింది పోయి మీ మేనేజర్లెందుకలా ముఖాలు మాడ్చుకున్నారు?..." ఎంతో అమాయకంగా అడిగాడు జయంత్.

"ఓ.. అదా నీ అనుమానం... చెప్తా. కాని ముందు నాకిది చెప్పు... నీ ఆరిజిన్ బి.ఏ. గదా.. మరి భౌతిక శాస్త్ర ప్రశ్ననెందుకలా సెలెక్ట్ చేసి అడిగావ్?... నీకు సమాధానం తెలుసా?... అది చెప్తేనే నీకుద్యోగం పక్కా.." అంటూ ఎంతో ఉత్సాహంగా అడుగుతూ మరో అనధికార మెలిక పెట్టాడు పందరి.

"సమాధానం తెలుసు సార్... కఠినమైన ప్రశ్నలకు ప్రిపేరై వచ్చారు మీ మేనేజర్లు అని గ్రహించాను. అతి సులభమైన ప్రశ్న వేయాలని రూటు మార్చి అడిగాను. విజయం సాధించాను. అయితే యీ ప్రశ్నకు వెనకాల చిన్న ఫ్లాష్ బ్యాకుంది" అంటూ గొంతు సవరించుకున్నాడు జయంత్.

అది ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ కళాశాల సుబేదారి... హన్మకొండ...

ప్రిన్సిపాల్ పేరు జనార్థన్... అద్దం మీది పెసర గింజలా ఒక దగ్గర నిలకడగా నిలబడే మనస్తత్వం కాదతనిది. విద్యార్థులు బయట తిరగకుండా తనే స్వయంగా తిరిగేవాడు సుడిగాలిలా. అందుకే అతన్ని విద్యార్థులంతా 'ధనా ధన్' అనే మారు పేరుతో పిల్చేవాళ్ళు.

చండశాసనుడు. వయసుతో బాటు అతన్ని వరించిన అదనపు ఆభరణం కాస్త మతిమరుపు.

అయినా ఏమాటకామాటే చెప్పుకోవాలి... విద్యార్థులు ఏమాత్రం నష్టపోకుండా తరగతుల నిర్వహణ కంకణబద్ధుడు. పైగా భౌతిక శాస్త్రంలో నిష్ణాతుడు.. లెక్చరర్లకు కష్టమైన తన కిష్టమైన పాఠ్యాంశాలనెన్నుకొని సైన్సు విద్యార్థులకు బోధించేవాడు.

ఓ రోజు సైన్సు విద్యార్థులకు క్లాసు తీసుకోవాల్సిన సమయమైంది.

ధనాధన్ పత్తాలేడు... తన ఆఫీసులో అరా తీస్తే క్లాసుకెళ్ళాడని తేలింది.

ఆ క్లాసు మానిటర్ సాంబయ్య ఒక్కొక్క క్లాసును తనిఖీచేస్తూ అనుమానమొచ్చి ఒక క్లాసు గుమ్మం ముందు ఆగిపోయాడు.

అప్పటికే ఆ క్లాసులో భౌతిక శాస్త్రంలోని 'అయస్కాంత ధర్మాలు' పాఠ్యభాగాన్ని వివరిస్తున్న ధనాధన్ గొంతు విని బిత్తరపోయాడు. క్లాసంతా నిశ్శబ్దంగా ఉంది. విద్యార్థులంతా పాఠంలో లీనమై పోయారు.

యింతలో ఒక విద్యార్థిని ధనాధన్ ఏదో ఒక ప్రశ్న వేశాడు. వాడు మౌనంగా లేచి నిలబడి తలదించుకున్నాడు.

"అ మాత్రం తెలియదా?... ఏం చదువు తున్నారు?... ఎందుకొస్తారు కాలేజీకి మా ప్రాణాలు తోడెయ్యడానికి కాకపోతే.. కూర్చో..." అంటూ ముఖమంతా చిట్లించుకుంటూ... ఆ ప్రశ్నకు జవాబు చెప్పి వివరిస్తూ తిరిగి పాఠంలో లీనమయ్యాడు ధనాధన్.

సాంబయ్య నివ్వెరపోయాడు... నెమ్మదిగా ధైర్యం తెచ్చుకొని క్లాసు తలుపుతట్టాడు.

"కమిన్..." అంటూ ధనాధన్ స్వాగతించే సరికి సాంబయ్య నెమ్మదిగా తలుపు తోసుకుంటూ లోనికెళ్ళాడు.

"సార్!..." అంటూ సాంబయ్య ఆముదం త్రాగిన వాడిలా ముఖం బెట్టేసరికి 'ఏం కావాలి?' అన్నట్లు కనుబొమ్మలెగరేశాడు ధనాధన్.

"సార్ యిప్పుడు మా క్లాసు..." అంటూ నీళ్ళు నములసాగాడు.

"తీసుకుంటున్నాను గదా.. ఆలస్యంగా వస్తావ్... పైగా క్లాసు డిస్టబ్ ఒహాటి... కూర్చో..." అంటూ మళ్ళీ పాఠం చెప్పబోతుంటే...

"యీ క్లాసు మాది గాదు సార్.. మాది బి. ఎస్సీ ఫస్టియర్..." అని కొంచెం సాహసించాడు సాంబయ్య.

"మరైతే యిదే క్లాసు?... ఏమయ్యా?..." అంటూ ముందు బెంచీలో కూర్చున్న వాణ్ణి ధనాధన్ బెదిరించేసరికి వాడు పులి ఎదురుబడ్డ జింక పిల్లలా భయపడ్తూ లేచి...

"సార్ యిది బి.ఏ. ఫస్టియర్... యిప్పుడు మాకు ఇంగ్లీష్ పీరియడ్.. సార్ రాలేదు.. మీరు వస్తుంటే పరుగెత్తుకుంటూ వచ్చి క్లాసులో కూర్చున్నాం... మీరు క్లాసు తీసుకుంటున్నారు.." అనే సరికి కీచు, కీచు మంటూ క్లాసు రూమంతా ప్రతిధ్వనించింది. అది ధనాధన్ నవ్వులు... అయనతో అందరూ శృతి గలిపారు.

"మరీ యింత సీరియస్‌గా ఆర్ట్స్ పిల్లలై ఉండి నా సైన్స్ పాఠం వింటున్నారేమయ్యా?..." అంటూ అలనాటి హాస్యనటుడు అల్లురామలింగయ్యలా సాంబయ్య వెంట వాళ్ళ క్లాసు కెళ్ళాడు ధనాధన్...

*****

"ఆవాళ మా బి.ఏ. క్లాసులో మా జనార్థన్ ప్రిన్సిపాల్ గారు పొరబాటున మాకు సైన్స్ పాఠం చెబుతూ అడిగిన ప్రశ్నకు తలొంచుకొని నిల్చున్నది నేనే..." అంటూ తానానాడు తెలుసుకున్న 'సున్నా' అనే సమాధానాన్ని విప్పి చెప్పాడు జయంత్..

మరోమారు పందరి సకిలింతలతో హాలంతా మారుమ్రోగింది.

"వెరీ గుడ్.. జయంత్.. యూ ఆర్ రైట్.. ఉద్యోగంలో రేపే చేరిపో.." అంటూ ప్రశంసిస్తుంటే లోలోన సంతోషిస్తున్నా తన అంతరంగ అనుమానాన్ని వదల్లేదు జయంత్.

అది గమనించిన పందరి ముసి ముసి నవ్వులు నవ్వుతూ...

"మా ముగ్గురు మేనేజర్లకు ముచ్చటగా ముగ్గురు బావమర్దులున్నారు... హోం డిపార్ట్‌మెంట్ నుండి ఒత్తిడెక్కువై ఉద్యోగం కావాలంటూ నాపై ఒత్తిడి పెంచారు. ఉన్నదొక్క ఉద్యోగం.. ఎలా అని యీ తుంటర్వ్యూ ప్రయోగించాను. యిందులోని నియమాలేంటంటే...

నంబర్ వన్.. ఏ ఒక్క ప్రశ్నకైనా ఎవరూ సమాధానం చెప్పకున్నా ఉద్యోగం వృచ్ఛకునికే వెళ్తుంది.

నంబర్ టూ.. ఏ యిరువురికి సమాన పాయింట్స్ వచ్చినా నో జాబ్.

నంబర్ త్రీ... ముగ్గురికీ సమంగా పాయింట్స్ వచ్చినా నో...

పాపం!... బావమర్దులపై గల ప్రేమతో ప్రిపేరయ్యారుగాని ఏం లాభం? ఓడిపోయారు...

నీ మేధశ్శక్తి మా మేధశ్శక్తి కంపెనీలో విలీనమైంది... యిక నుండి వ్యాపార సలహాలలో నీకూ భాగస్వామ్యముంది..." అంటూ పందరి జయంత్‌ను అభినందించసాగాడు.

☆

పంచాయతీలలో మహిళలకు పట్టాభిషేకం

ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి స్వప్నం సాకారమైంది. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో సగానికి పైగా మహిళలను మహారాణులుగా చేసి పరిపాలనా పగ్గాలు వారికి అప్పగించారు.

రాష్ట్ర వ్యాప్తంగా మూడు దశలలో 21 వేలకు పైగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగగా అందులో 10 వేలకు పైగా గ్రామపంచాయతీలకు మహిళలు సర్పంచులుగా ఎన్నికయ్యారు. వీరేకాక వేలాది సంఖ్యలో మహిళలు వార్డు సభ్యులుగా గెలిచారు.

పంచాయతీ ఎన్నికల్లో మహిళలకు సగానికి పైగా సర్పంచుల సీట్లు కేటాయిస్తామని పలు సందర్భాలలో చెప్పిన ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి రిజర్వేషన్లు కల్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎక్కడా అతిక్రమించకుండా ఈ ప్రక్రియ సాఫీగా జరిగేలా ముఖ్యమంత్రి కృషి చేశారు.

ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలు సాధికారత దిశగా అడుగులు వేస్తూ దేశం మొత్తంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశం మొత్తంలో బ్యాంకులు ఇస్తున్న రుణాల్లో సగానికి పైగా మన రాష్ట్రంలోనే మహిళలు తీసుకుంటున్నారంటే వారి రంగంలో సాధించిన ప్రగతి సులభంగా అర్థం చేసుకోవచ్చు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఇప్పటికే కీలకపాత్ర నిర్వహిస్తున్న మహిళలు ఇప్పుడు నేరుగా రాజకీయాల్లోకి రావడం శుభపరిణామంగా చెప్పుకోవచ్చు. రాజకీయాల్లో పంచాయతీ వ్యవస్థను తొలిమెట్టుగా వ్యవహరిస్తుంటారు. అక్కడి నుంచి ఎదిగి వచ్చే వారే రాష్ట్ర రాజకీయాల్లోనూ, దేశ రాజకీయాల్లోనూ కీలకపాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయి.

మహిళలు పెద్ద సంఖ్యలో పోటీ చేయడం వల్ల ఈ సారి పంచాయతీ ఎన్నికల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరిగింది. జిల్లాల వారీగా చూసినపుడు మూడు దశలలో పోలింగ్ శాతం ఇలా ఉంది.

అదిలాబాద్ (76.59), అనంతపురం (88.09), చిత్తూరు (85.21), తూర్పు గోదావరి(83.18), గుంటూరు (87.12), కరీంనగర్ (80.03), ఖమ్మం (88.49), కృష్ణా (88.78), కర్నూలు (83.46), మహబూబ్‌నగర్ (85.45), మెదక్ (88.81), నల్గొండ (91.25), నిజామాబాద్ (80.46), ప్రకాశం (88.86), రంగారెడ్డి (86.31), పొట్టి శ్రీరాములు నెల్లూరు (87.36), శ్రీకాకుళం (85.56), విశాఖపట్నం (83.28), విజయనగరం (89.68), వరంగల్ (86.76), పశ్చిమగోదావరి (87), వై.యస్.ఆర్. జిల్లా (84.44).

గ్రామపంచాయతీల వేలంపాటను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఎన్నికల సంఘం 18 గ్రామ పంచాయతీలలో తిరిగి ఎన్నికలు జరిపేలా ఆదేశాలు జారీ చేసింది. ఇలా రీపోలింగ్ జరిపిన పంచాయతీలలో నెల్లూరు జిల్లాలో 3, ప్రకాశం జిల్లాలో 5, కృష్ణా జిల్లాలో 1, నల్గొండ జిల్లాలో 1, నిజామాబాద్ జిల్లాలో 2, గుంటూరు జిల్లాలో 5, వై.యస్.ఆర్. జిల్లాలో 1 ఉన్నాయి.

రాష్ట్రంలోని పలు జిల్లాలలో కురిసిన భారీ వర్షాల వల్ల మొదటి, రెండో విడత ఎన్నికలను వాయిదా వేశారు. అలాగే అభ్యర్థులు చనిపోవడం వల్ల 19 స్థానాలలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. రిటర్నింగ్ అధికారులు తప్పిదాల వల్ల 6 స్థానాలలో, శాంతి భద్రతల వల్ల 7 స్థానాలలో ఎన్నికలు వాయిదా వేయగా వీటన్నింటిని తిరిగి నిర్వహించాలని ఎన్నికల కమీషన్ నిర్ణయించింది.

– వెన్నూరి గణేశ్

సాకారమైన ముఖ్యమంత్రి కిరణ్ స్వప్నం

జిల్లాల నుంచి...

పాప ప్రాణం నిలిచింది!

ముద్దులొలికే ఈ 4 ఏళ్ల పాప పేరు హర్షిత. గుడిపాల మండలం చుక్కావారిపల్లిలో కొయ్యపని చేసుకునే రఘు, వాణిల గారాల కూతురు. గుండె వద్ద నొప్పి అని తరచూ ఏడ్చేది. చిత్తూరు ప్రైవేటు వైద్యశాలలో చూపించగా వైద్యులు పరీక్షించి పాపకు గుండె ఆపరేషన్ చేయాలని, లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయం విన్న తల్లిదండ్రులకు ఒక్కసారిగా పాతాళంలోకి జారి వెళ్లు అయింది.

నిత్యం బ్రతుకు పోరాటం చేసే వీరికి అంత ఖరీదైన వైద్యం అందించలేని పరిస్థితి. దిక్కుతోచని స్థితిలో వున్న సమయంలో ఆ గ్రామానికి 'ఆరోగ్యమిత్ర' ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు వచ్చిన వైద్యులు పిహెచ్‌సిలో గత ఏడాది నవంబరులో పాపను పరీక్షించి హైదరాబాదులోని ఇన్నోవా కార్పొరేట్ ఆసుపత్రికి సిఫారసు చేశారు. అక్కడి ఆసుపత్రిలో 'ఆరోగ్య శ్రీ' పథకం క్రింద హర్షితకు ఉచితంగా ఆపరేషన్ చేశారు.

పాప ప్రాణాలు నిలిచాయి. ఆపరేషన్ తరువాత సంవత్సరం వరకు ప్రతి మూడు నెలలకొకసారి ఉచితంగా మందులు ఇచ్చారు.

"ఆరోగ్య శ్రీ' మాకొక వరం లాంటిది. ఈ రోజు మా పాప కళ్ల ముందు సంతోషంగా ఆడుకుంటోంది అంటే ఆరోగ్యశ్రీ నే కారణం" అని రఘు, వాణిలు ఎంతో ఆనందంగా తెలిపారు.

ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అయితే జీవన యానం సాగించడానికి నిత్య పోరాటం చేసే నిరుపేదల కుటుంబాలలోని వారికి అనారోగ్యం కలిగితే... చిన్న చిన్న జబ్బులైతే అప్పో, సప్పో చేసి వైద్య చేయించుకుంటారు. అదే ఉజ్వల భవిష్యత్ ఉన్న ఒక చిన్నారికో, యుక్త వయస్సులో ఉన్న బిడ్డకో... కుటుంబాన్ని ఆదుకుంటున్న యజమానికో... తల్లికో, తండ్రికో.. .. గుండెజబ్బులాంటి ప్రాణాంతకమైన వ్యాధి ఉందని తెలిసినప్పుడు పైసా కూడా లేని ఆ కుటుంబం తమ వారి ప్రాణాలు కాపాడుకోవడానికి ఎదుర్కొనే మానసిక క్షోభ వర్ణణాతీతం. వేలు, లక్షలు ఖర్చు చేసి ఆపరేషన్లు చేయించుకోలేని పరిస్థితి.

ఇలాంటి దీన స్థితి నుంచి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నాణ్యమైన వైద్య సదుపాయం కల్పించాలనే సమున్నత లక్ష్యంతో 'రాజీవ్ ఆరోగ్య శ్రీ' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఆరోగ్యశ్రీతో అందరికి ఆరోగ్యం ప్రసాదించాలని, నిరు పేదకు సైతం కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలో 942 వ్యాధులకు ఈ పథకాన్ని వర్తింప జేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ కోసం ప్రత్యేక పడకలు ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ సేవలలో 108, 104 అంబులెన్స్‌లు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జనాభాలో 85 శాతం ప్రజలకు ఆరోగ్యభీమా క్రింద ప్రయోజనం కలుగుతోంది. నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అన్ని విధాల అభయహస్తాన్ని అందిస్తోంది.

పెద్ద పెద్ద జబ్బులకు కార్పొరేట్ ఆస్పత్రులలో ఈ పథకం క్రింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించుకొని ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన కుటుంబాలు చిత్తూరు జిల్లాలో ఎన్నో వున్నాయి.

జిల్లాలో ఈ పథకం అమలైనప్పటి నుండి ఆగష్టు మాసం వరకు 1804 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి 3,74,597 మందిని పరీక్షించడం జరిగింది. మొత్తంగా 65, 768 మందికి రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వివిధ శస్త్ర చికిత్సల కొరకు రూ. 183.21 కోట్లను ఖర్చు చేయడం జరిగింది.

- బి.ఆర్. లీలావతి, చిత్తూరు

అందరికీ సంక్షేమ ఫలాలు

సోదర, సోదరీమణులందరికీ 67వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల నుంచి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనలో చూపిన బాటలోనే మన ప్రభుత్వం ఇప్పటికీ నడుస్తున్నది.

స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న మన రాష్ట్రానికి చెందిన యోధులందరికీ ఇప్పుడు ఇస్తున్న 4 వేల రూపాయల పెన్షన్‌ను ఇప్పటి నుంచి 7 వేల రూపాయలకు పెంచుతున్నాం.

2004-05 సంవత్సరంలో జి.ఎస్.డి.పి. 2 లక్షల 25 వేల కోట్ల రూపాయలు కాగా, 2012-13 నాటికి మూడింతలు పెరిగి, 7 లక్షల 46 వేల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో తలసరి ఆదాయం 2004-05లో 25,321 రూపాయలు వుండగా, 2012-13 నాటికి 78,177 రూపాయలకు పెరిగింది.

గత తొమ్మిదేళ్ళుగా ఈ తలసరి ఆదాయం జాతీయస్థాయి కంటే ఆంధ్రప్రదేశ్‌లో అధికంగా నమోదవడం గర్వకారణం. గత ఏడాది నుంచి వచ్చే ఐదేళ్ళ కాలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా 3 లక్షల 43 వేల కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రణాళికా లక్ష్యంగా నిర్ణయించడం సంతోషదాయకం. మొత్తం మీద 10 శాతం అభివృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో మన రాష్ట్రం అడుగులు వేస్తోంది.

పేదరిక నిర్మూలనతో అగ్రస్థానం

జాతీయస్థాయిలో పేదరికం 21.9 శాతం కాగా, మన రాష్ట్రంలో 9.2 శాతానికి తగ్గటం విశేషం. 2011-12 సంవత్సరం నాటికి ఏడేళ్ళలో రాష్ట్రంలో 156 లక్షల మందిని పేదరికం నుంచి పైకి తీసుకురాగలిగాం. నిజాయితీ, పారదర్శకమైన పాలన ద్వారా అన్ని రంగాల్లో ప్రగతిని సాధించి, ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం.

దేశంలోనే తొలిసారిగా అధిక సంఖ్యలో పేదల జీవితాలలో పెనుమార్పులు తెచ్చే 'ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల, తెగల ఉప ప్రణాళిక చట్టం' తెచ్చిన ఘనత మన ప్రభుత్వానిదే. ఎస్.సి., ఎస్.టి. లకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికి, ఈ వర్గాలకు చెందిన యువత ప్రపంచంలోనే అందరికీ దీటుగా పోటీతత్వంతో రాణించడానికి అవకాశాలు కల్పించి ఈ చట్టాన్ని అంకిత భావంతో అమలు చేస్తున్నాం. వారి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి, వారికి ఉద్దేశించిన ప్రతి రూపాయి వారి చదువు, ఆరోగ్యం, నైపుణ్యత పెంపుదల, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయడం జరుగుతుంది.

2013-14 ఆర్థిక సంవత్సరానికి ఎస్.సి ఉపప్రణాళిక క్రింద 8,585 కోట్ల రూపాయలు, ఎస్.టి. ఉప ప్రణాళిక క్రింద 3,666 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగింది. ఈ నిధులతో ఇందిరమ్మ ఇళ్ళకు ఆర్థిక సాయం పెంపుదల, 50 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు, బకాయిల రద్దు, ఉన్నత విదేశీ విద్యకు గ్రాంటు, రుణ సదుపాయం, భూములు కొనుగోలు, అభివృద్ధి, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, నిరుద్యోగులకు స్వయం ఉపాధి వంటివి చేపడుతున్నాం.

ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

మహిళా సాధికారత

మన రాష్ట్రం 13 లక్షల 69 వేల మహిళా బృందాలు, కోటి 46 లక్షల మంది సభ్యులతో దేశంలోనే అగ్రస్థానంలో వుంది. ఈ ఏడాది మహిళా బృందాలకు 16 వేల 500 కోట్ల రూపాయలను రుణాలుగా అందజేస్తున్నాం. 5 లక్షల రూపాయల వరకు రుణాలపై మహిళా బృందాలు అసలు కడితే చాలు, వారి తరపున ప్రభుత్వమే వడ్డీ కడుతుంది. ఈ పథకాన్ని దేశంలో మన రాష్ట్రమే అమలు చేస్తున్నది.

'అభయ హస్తం' పథకం క్రింద ప్రస్తుతం వున్న 49 లక్షల మంది సభ్యులకు అదనంగా ఈ ఏడాది మరో 9 లక్షల మందికి విస్తరింప చేస్తున్నాం. శిశువు మంచి ఆరోగ్యంతో జన్మించడానికి - గర్భిణీ స్త్రీకి పౌష్టికాహారం, ఆసుపత్రుల్లో ప్రసవం, సరైన సమయంలో టీకాలు, మందులు, ఆడపిల్ల చదువుతో సహా సమగ్ర అభివృద్ధి కోసం 'బంగారుతల్లి' చట్టం తెచ్చాం. ఆడపిల్ల సంపూర్ణ సాధికారత సాధించడానికి ప్రతి అడుగు వెనుక ప్రభుత్వ తోడ్పాటు వుండే విధంగా పుట్టినప్పటి నుంచీ చదువుకునే ప్రతి ఏడాదీ ఆర్థిక సాయం అందించి డిగ్రీ పూర్తి చేస్తే 21 సంవత్సరాలు నిండగానే లక్ష రూపాయలు ఒకేసారి అందిస్తాం. ఈ ఏడాది మే 1 తరువాత పుట్టిన ఆడపిల్లలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నాము. ఇప్పటి వరకు 50 వేల మంది ఆడపిల్లలను నమోదు చేశాం. ఎవరు అధికారంలో వున్నా ఈ పథకాన్ని అమలు చేసి తీరాలనే లక్ష్యంతోనే దీనికి చట్టబద్ధత కల్పించాం.

'రచ్చబండ' మొదటి, రెండవ దశల్లో 30 లక్షల రేషన్ కూపన్లు, 8 లక్షల పెన్షన్లు, 10 లక్షల ఇళ్ళ మంజూరు పత్రాలు పంపిణీ చేశాం. మూడవ దశ 'రచ్చబండ'ను త్వరలో నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించాం. దీని వల్ల 27 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. సంక్షేమ, అభివృద్ధి

కార్యక్రమాలు అర్హులైన పేద ప్రజలకు చేరుతున్న విధానాన్ని, అవి చేకూర్చుతున్న లబ్ధిని పర్యవేక్షించడానికి 'ఇందిరమ్మ బాట'ను ప్రారంభించి 12 జిల్లాల్లో పర్యటించడం జరిగింది.

రైతునేస్తం మన ప్రభుత్వం!!

భగవంతుని దయవల్ల రాష్ట్రంలో ముందుగానే మంచి వానలు పడ్డాయి. ఖరీఫ్ సీజన్‌లో మంచి పంటలు వస్తాయన్న ఆశతో వున్నాం. రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలన్నీ పూర్తిగా నిండాయి. విద్యుత్ పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. 2004లో వ్యవసాయ రుణాలు 10 వేల కోట్ల రూపాయలు మాత్రమే వుండగా, ఈ ఏడాది 72 వేల కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించాం. వీటిలో 59 వేల కోట్లు పంట రుణాలు. లక్ష రూపాయల వరకు రైతు తీసుకున్న పంట రుణాలను సంవత్సర కాలంలో తిరిగి చెల్లిస్తే, వారి తరఫున ప్రభుత్వమే వడ్డీ కడుతుంది. 2013-14 సంవత్సరంలో ప్రభుత్వం చెల్లించే వడ్డీగా 500 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం. ఇప్పటివరకు 275 కోట్ల రూపాయలను విడుదల చేశాం. రైతు పంట రుణాన్ని తిరిగి చెల్లించిన 24 గంటల లోపు ప్రభుత్వమే వడ్డీని ఆన్‌లైన్‌లో నేరుగా బ్యాంక్‌కు చెల్లిస్తుంది. ఇన్‌పుట్ సబ్సిడీని వరి, ప్రత్తి, చెరకు, వేరుశెనగ వంటి పంటలకు హెక్టారుకు 6 వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచాం.

రైతుకు లాభదాయకంగా వుండాలంటే, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలి. అందుకే మత్స్య, పౌల్ట్రీ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి బడ్జెట్ గణనీయంగా పెంచాం. ఆక్వా రంగాన్ని ప్రోత్సహించడానికి 'నాలా' ఛార్జీల బకాయిలు రద్దు చేశాం. మత్స్య పరిశ్రమ ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో వుంది. ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులకు వ్యాట్‌ను రద్దు చేశాం. గుడ్లు, మాంసం ఉత్పత్తులపై 'మార్కెట్‌సెస్'ను శాశ్వతంగా ఎత్తివేశాం.

సముద్రంలోకి ప్రతి యేటా వృధాగా పోతున్న వేలాది టి.ఎం.సి.ల నీటిని వాడుకోవడానికి వీలుగా 'జలయజ్ఞం' ప్రారంభించాం. 2004 నుంచి జలయజ్ఞంలో 86 ప్రాజెక్టులు చేపట్టి, ఇప్పటి వరకు 73,500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, 23 లక్షల ఎకరాలకు సాగునీరు, స్థిరీకరణ జరిపాం. 2014 నాటికి మరో 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వాలని గట్టిగా కృషి చేస్తున్నాం. పోలవరం, ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరాం. పులిచింతల, ఎల్లంపల్లి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ప్రాజెక్టులను త్వరలోనే అన్ని విధాలుగా పూర్తి చేసి రైతులకు అంకితమిస్తాం. కాంతానపల్లి బ్యారేజి పనులు త్వరలో ప్రారంభిస్తాం.

విద్యుత్ అధికోత్పత్తికి కృషి

రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యుత్తు వినియోగదారుల అవసరాలకు సరిపడేలా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. 32 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రోజూ 7 గంటల పాటు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. గత ఏడాది 3 వేల 190 కోట్ల రూపాయల ఖర్చుతో ఉచిత విద్యుత్ అందించాం. విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన బొగ్గు, గ్యాస్ సరఫరా కోసం కేంద్రప్రభుత్వంతో నిరంతర కృషి కొనసాగిస్తున్నాం. గత ఏడాది గ్యాస్, జలవిద్యుత్తు కొరత కారణంగా కొంత ఇబ్బంది ఎదుర్కొన్నాం. ఈ ఏడాది మంచి వర్షాలు కురిసినందున ఇబ్బంది లేకుండా విద్యుత్తు సరఫరా చేయగలం. జెన్‌కో ద్వారా భవిష్యత్తు అవసరాల కోసం అదనపు ఉత్పత్తికి ప్రణాళికాబద్ధంగా ప్లాంట్ల నిర్మాణం జరుగుతున్నది. పవన, సౌర విద్యుత్తు ఉత్పత్తికి కూడా అనుమతులు మంజూరు చేశాం.

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 23 వేల గ్రామాల్లో మహిళా బృందాలు భూమి అభివృద్ధిని చేపట్టాయి.

కుల, మత, వర్గ తేడా లేకుండా విద్యారంగానికి ప్రభుత్వం గత ఏడాది కె.జి. నుంచి పి.జి. వరకు 28 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సార్వత్రిక విద్య, ప్రాథమిక విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యాలుగా గత మూడేళ్ళుగా 'విద్యా పక్షోత్సవాలు' నిర్వహిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల మెస్ ఛార్జీల పెంపుదల, 27 లక్షల మందికి ఏటా 4 వేల 500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, హాస్టల్, పాఠశాలలకు భవనాలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు వంటి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

దేశంలో ఎక్కడాలేని విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఇప్పటివరకు 20 లక్షల మందికి 5 వేల 416 కోట్ల రూపాయల ఖర్చుతో శస్త్రచికిత్సలు, వైద్య సదుపాయం కల్పించాం. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మంచి వైద్య సేవలను అందించడానికి ప్రాథమిక, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నెట్‌వర్క్‌ను పటిష్టపరుస్తున్నాం. సెంట్రలైజ్డ్ మెడిసిన్ డిస్ట్రిబ్యూషన్ ఆన్‌లైన్ సిస్టం అభివృద్ధి పరుస్తున్నాం. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకాలు పెద్ద ఎత్తున చేపట్టాం. అదనపు సౌకర్యాలతో మరిన్ని కొత్త '108' వాహనాలను ప్రవేశపెట్టాం. '104' సర్వీసును డాక్టర్‌తో సహా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం.

'మీ సేవ' - ఒక నిశ్శబ్ద విప్లవం

సామాన్యుడికి ప్రభుత్వ సేవలు సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో

'మీ సేవ' ప్రారంభించాం. 2011 నవంబరు 4వ తేదీన చిత్తూరు జిల్లాలో కేవలం 10 సేవలతో ప్రారంభించిన 'మీ సేవ' నిశ్శబ్ద విప్లవం సాధించింది. ప్రస్తుతం 7 వేల కేంద్రాల్లో రోజుకు లక్షా 50 వేల లావాదేవీలకు చేరింది. 'మీ సేవ' ద్వారా సామాన్యుడికి దళారీల బెడద లేకుండా సమయం, డబ్బు ఆదా అవుతుంది.

పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా తీర్చిదిద్దినందువల్ల పారిశ్రామిక పెట్టుబడుల్లో దేశంలోనే రాష్ట్రం 2వ స్థానాన్ని చేరుకుంది. కేంద్రప్రభుత్వం చిత్తూరు, మెదక్ జిల్లాల్లో రెండు 'జాతీయ పెట్టుబడి, తయారీ మండలుల' ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రకాశం జిల్లాలో మరొక మండలి ఏర్పాటు చేసే అంశాన్ని సూత్రప్రాయంగా అంగీకరించింది.

2012-13 సంవత్సరంలో పరిశ్రమల స్థాపనకు తెలిపిన ఆమోదాల వల్ల 43 వేల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులు వచ్చాయి. వీటి ఫలితంగా లక్షా 65 వేల మందికి ఉపాధి లభిస్తున్నది. ఈ సంవత్సరం ప్రతిష్ఠాత్మకమైన ఇసుజు మోటార్స్ వారితో 1500 కోట్ల రూపాయల ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. అలాగే మహీంద్రా అండ్ మహీంద్రా మోటార్స్ వారి 300 కోట్ల రూపాయల ట్రాక్టర్ల తయారీ ప్లాంట్‌ను ప్రారంభించాం. జపాన్‌కు చెందిన సుమిటోమో వారితో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ యుటిలిటీ సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. ప్రోక్టర్ అండ్ గాంబుల్, జాన్సన్ అండ్ జాన్సన్, సీమెన్స్, క్యాడ్‌బరీ, పెప్సీకో, విట్టల్ ఇన్నోవేషన్ వంటి ఇతర ప్రముఖ పారిశ్రామిక సంస్థలు - దాదాపు 7 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపిస్తున్నాయి.

వ్యవసాయం తరువాత ప్రధాన రంగం చేనేత. ఈ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుంది. ఇప్పటికే 164 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది. ఆర్.ఆర్.ఆర్. పథకం కింద 342 సొసైటీలకు, 9,000 మంది చేనేత కార్మికులకు 153 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగింది. ఇటీవలే రాష్ట్రంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్‌కు శంకుస్థాపన చేసుకున్నాం.

హైదరాబాద్‌లో 202 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్, ఇతర నగరాల్లో ఐ.టి. ఇన్‌క్యుబేషన్ టవర్స్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. 2011-12 సంవత్సరంలో రాష్ట్రం నుంచి 53 వేల కోట్ల రూపాయల విలువైన ఐ.టి., ఐ.టి.ఇ.ఎస్. ఎగుమతులు జరిగాయి.

6వేల 800 కోట్ల రూపాయలతో చేపట్టిన 158 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగ్ రోడ్డు త్వరలో పూర్తవుతుంది. 14 వేల 132 కోట్ల రూపాయలతో 71 కిలోమీటర్ల పొడవు గల హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేస్తున్నాం. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. క్రింద 13 వేల 744 కోట్ల రూపాయలతో కీలక పథకాలను అమలు చేస్తున్నాం. జంట నగరాలకు సంబంధించి గోదావరి త్రాగునీటి పథకం మొదటి దశను ఈ ఏడాది చివరికి పూర్తి చేస్తాం. దీనికి 3 వేల 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. రోజుకు 172 మిలియన్ గ్యాలన్ల సరఫరా లక్ష్యం. అదే విధంగా 1,670 కోట్ల రూపాయలతో చేపట్టిన కృష్ణా త్రాగునీటి పథకం 3వ దశ పనులు పూర్తవుతున్నాయి.

అకాడమీల పునరుద్ధరణ

విజయవంతంగా ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ అనంతరం, సాహిత్య, సంగీత, నాటక, జానపద, లలితకళా అకాడమీలను తిరిగి ప్రారంభించాం. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు 'తెలుగు భాషను తప్పనిసరి పాఠ్యాంశం'గా చేర్చాం.

నిరుపేదల సంక్షేమమే కేంద్రంగా చేసుకొని ప్రభుత్వ పథకాలన్నింటినీ రూపొందించి అమలు చేయడం జరుగుతున్నది. గత ఏడాది రాష్ట్రంలో సంక్షేమం కోసం 26 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. ఎస్.సి, ఎస్.టి., బి.సి., మైనార్టీ, రైతు, మహిళ, యువత, తదితర వర్గాల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాం. జనాభాలో 90 శాతం మందికి ఆహార భద్రత కల్పిస్తున్నాం. 7.5 కోట్ల జనాభా, 2.25 కోట్ల కుటుంబాలకు ఒక్క రూపాయికే కిలో బియ్యాన్ని, 'అమ్మ హస్తం' పథకం క్రింద 9 నిత్యావసర సరకులను సబ్సిడీపై తక్కువ ధరకు అందిస్తున్నాం.

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా వెనుకబడిన తరగతుల సంక్షేమ బడ్జెట్‌ను 4 వేల 28 కోట్ల రూపాయలకు, మైనార్టీల సంక్షేమ బడ్జెట్‌ను 1,027 కోట్ల రూపాయలకు పెంచాం. ప్రతి నియోజక వర్గంలో ఒక మినీ స్పోర్ట్స్-కమ్-కల్చరల్ స్టేడియంను నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు నిర్మించే విధంగా ప్రణాళిక అమలు చేస్తున్నాం. 2004 నుంచి ఇప్పటి వరకు 64 లక్షల ఇళ్ళను 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో బలహీన వర్గాల కోసం నిర్మించి ఇచ్చాం.

రికార్డు స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలు

రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా 84 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కొత్తగా సృష్టించాం. గత రెండేళ్ళలో 2 లక్షల 12 వేలు నోటిఫై చేశాము. వీటిలో 1 లక్షా 34 వేలు భర్తీ చేశాం. ఈ ఉద్యోగాలన్నిటినీ పారదర్శకంగా ప్రతిభ, అర్హత వున్నవారికే ఇవ్వడం జరిగింది. ఇటు ప్రయివేటు పరిశ్రమల అవసరాలను, అటు నిరుద్యోగ యువతకు ఉపాధిని అనుసంధానం చేసి 'రాజీవ్ యువ కిరణాలు' పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాం. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యతా శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమం చేపట్టి ఇంతవరకు 3 లక్షల 25 వేల మందికి ఉద్యోగాలు కల్పించగా, ఈ ఏడాది మరో 3 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నది. 2 వేల కోట్ల రూపాయలతో 6 లక్షల మంది ఎస్.సి, ఎస్.టి., బి.సి., మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తున్నాం.

ప్రభుత్వం, ఉద్యోగులు ఒకే కుటుంబం అన్న ప్రధానసూత్రంగా ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాం. దాదాపు 10 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి.ని గడువుకంటే ముందుగానే నియమించాం. 14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు అందించే ప్రక్రియ చేపట్టాం.

శాంతి, భద్రతల పరిరక్షణలో, మత సామరస్యాన్ని కాపాడటంలో ఎటువంటి రాజీ లేకుండా ముందుకు వెళుతున్నాం. భాగస్వామ్య సదస్సు-2012, బయోడైవర్సిటీ సదస్సు, వరల్డ్ ఎలర్జీ కాన్ఫరెన్స్, 4వ ప్రపంచ తెలుగు మహాసభలు వంటి అంతర్జాతీయ సదస్సులను విజయవంతంగా నిర్వహించగలిగాం. ప్రపంచ వ్యవసాయ సదస్సుతో సహా మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సదస్సులను హైదరాబాద్‌లోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోను నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

తపన, పట్టుదల వున్నవారే విజయాలను సాధించగలరన్న నమ్మకం పూర్తిగా ఉంది. ఈ ప్రగతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి సహకారాన్ని మరొక్కమారు కోరుకుంటూ...

★

జైహింద్...

సమృద్ధిగా వర్షాలు...

నైరుతి రుతుపవనాలు.. తదుపరి అల్పపీడనాలు.. భారీ వర్షాలు.. ఆ కారణంగా అక్కడక్కడ వరదలు... మొత్తం మీద ఈ సారి వానాకాలంలో రాష్ట్రమంతటా సమృద్ధిగానే వర్షాలు పడ్డాయి. చిత్తూరు, విశాఖపట్నం, అనంతపురం జిల్లాలలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

జూన్ ఒకటో తేదీ నుంచి ఆగస్ట్ ఆరవ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 326.8 మి.మి. వర్షపాతం నమోదు కావలసి ఉంది. అయితే సాధారణం కంటే 17 శాతం ఎక్కువగా అంటే 381 మి.మి. వర్షపాతం నమోదైంది.

ఆదిలాబాద్, నిజమాబాద్, కరీంనగర్, ప్రకాశం, హైదరాబాద్, మెదక్, వరంగల్, కృష్ణ, గుంటూరు జిల్లాలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది.

నెల్లూరు, రంగారెడ్డి, ఖమ్మం, విజయనగరం, మహబూబ్ నగర్, శ్రీకాకుళం, కర్నూలు, నల్గొండ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కడప జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదైంది.

చిత్తూరు జిల్లాలో సాధారణం కంటే 25 శాతం తక్కువ, విశాఖపట్నం జిల్లాలో 32 శాతం తక్కువ, అనంతపురం జిల్లాలో 38 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. మొత్తం మీద తొలకరి ప్రారంభం నుంచే సమృద్ధిగా కురిసిన వర్షాల వల్ల వాగులు, వంకలు, చెరువులతో పాటు నదులు పొంగిపొర్లాయి.

శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్ట్‌లు నిండు కుండలలా తొణికిసలాడాయి. పల్లెవాసులంతా పొలం పనులలో నిమగ్నమయ్యారు. పుడమితల్లి పచ్చ తోరణం కట్టుకొంది.

అయితే జూలై పదవ తేదీ నుంచి ఆగస్ట్ ఆరవ తేదీ వరకు 18 జిల్లాలలో అంటే ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజమాబాద్, మెదక్. ఖమ్మం, ఉభయగోదావరి జిల్లాలు, హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, విశాఖపట్నం, ప్రకాశం, కృష్ణ, కర్నూలు, నల్గొండ, విజయనగరం, గుంటూరు జిల్లాలలో భారీ వర్షాలు కురిసాయి. వరదలు పోటెత్తాయి. సుమారు పది వందల అరవై మూడు గ్రామాలు ప్రభావితం అయ్యాయి. సుమారు 76,174 హెక్టార్ల ఉద్యాన, వ్యవసాయ పంటలు నీటి పాలయ్యాయి.

వరదల వల్ల 22,413 ఇళ్లు దెబ్బతిన్నాయి. అందులో 1,844 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. 8,337 ఇళ్లు తీవ్రంగా దెబ్బతినగా, 17,232 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది జిల్లాలలో 73,098 హెక్టార్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు నీట మునిగాయి. అందులో ఎక్కువగా 43,075 హెక్టార్ల పత్తి పంట నీట మునిగింది.

సోయాబీన్ 18,869 హెక్టార్లు, మొక్కజొన్న 1,940 హెక్టార్లు, వరి 5019 హెక్టార్లు, పప్పుధాన్యాల పంటలు 4,195 హెక్టార్లలో నీటి పాలయ్యాయి. 3075 హెక్టార్లలో ఉద్యాన పంటలు నీటి పాలయ్యాయి.

ఆగస్టు ఆరవ తేదీ నాటికి అందిన వివరాల ప్రకారం... ఆదిలాబాద్‌లో 18 మంది, ఖమ్మం జిల్లాలో తొమ్మిది మంది, కరీంనగర్ జిల్లాలో ఏడుగురు, రంగారెడ్డి జిల్లాలో ఆరుగురు, తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు, మహబూబ్‌నగర్ జిల్లాలో ముగ్గురు, విశాఖపట్నం, హైదరాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలో ఒక్కొక్కరి చొప్పున మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 51 మంది వరదల కారణంగా మృత్యువాత పడ్డారు.

సమారు 541 చిన్న నీటి వనరులు దెబ్బతిన్నాయి. 2,072 కిలో మీటర్ల మేర రహదారులు మరియు భవనాల శాఖ రహదారులు దెబ్బతిన్నాయి. 1,452 కిలో మీటర్ల పంచాయితీ రాజ్ రోడ్లు దెబ్బతిన్నాయి. 352 కిలో మీటర్ల మున్సిపల్ రోడ్లు దెబ్బతిన్నాయి.

ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి.కే. మహంతిలు ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

అధికారులు, జిల్లాల కలెక్టర్లతో నిరంతరం మాట్లాడుతూ అవసరమైన అన్ని సహాయ, పునరావాస చర్యలు అమలు జరిగేలా అధికారయంత్రాగాన్ని అప్రమత్తం చేశారు. రాష్ట్ర స్థాయిలోను, జిల్లాల స్థాయిలోను ప్రత్యేక కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు.

సుమారు 174 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. యాభైవేల మందికి పైగా ఆశ్రయం కల్పించారు.

229 పడవల ద్వారా బాధితులను తరలించారు. 105 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆహారం, మంచినీరు, పాల పొట్లాలు ఎప్పటికప్పుడు బాధితులకందేలా చూశారు. వ్యాధులు ప్రబలకుండా లక్షల కొద్దీ క్లోరిన్ మాత్రలు పంపిణీ చేశారు.

నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో కార్యాచరణలోకి దిగేలా ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకున్నారు. అవసరమైనచోట్ల హెలికాప్టర్ల సేవలు వినియోగించారు.

ఆరు జిల్లాలలో పరిస్థితిని పర్యవేక్షించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు.

వరదల కారణంగా మృత్యువాత పడిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణం లక్షా యాభైవేల రూపాయల సాయం అందించవలసిందిగా ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

మృత్యువాత పడిన కుటుంబాలు అల్పాదాయ వర్గాలకు చెందిన వారైతే మరో యాభైవేల రూపాయల సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్లు కోల్పోయిన వారికి, పంట నష్టపోయిన వారికి ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందవలసిన సాయం తక్షణం అందించేలా ఆదేశాలు జారీ చేశారు.

పంట నష్టపోయిన చోట్ల ప్రత్యామ్నాయ విత్తనాలు రాయితీ పై అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు.

- తాటిపర్తి మార్క్సుబాబు

మనిషికి కావలసిన ఆహార పదార్థాల ఉత్పత్తిలో మొక్కలదే ప్రధాన పాత్ర. అలాంటి మొక్కలు, పైర్ల పరపరాగ సంపర్కంలో తేనెటీగలు ప్రధానమైన పాత్రను పోషిస్తాయి. పైర్ల, పండ్లతోటల పూత, కాపు దశలో పరపరాగ సంపర్కం సరిగా జరగనట్లయితే పంట దిగుబడులు తగ్గుతాయి. తేనెటీగలు ఉత్పత్తి చేసే తేనె, ఇతర పదార్థాల కంటే పరపరాగ సంపర్కానికి అవి దోహదపడే ప్రయోజనమే సుమారు 10 రెట్లు అధికంగా ఉంటుంది.

తేనెటీగలతో పైర్లకు లాభం

నిమ్మ, బత్తాయి, కమలాలు, యాపిల్, చెర్రి మొదలైన తోటలు పరపరాగ సంపర్కం లేనిదే ఫలాలను ఇవ్వవు. అలాగే ప్రజల ఆహార అవసరాలను తీర్చే తృణధాన్య పైర్లలో కూడా పరపరాగ సంపర్కం లేనిదే సరైన పంట దిగుబడులు పొందలేము. తేనెటీగల వల్ల పరపరాగ సంపర్కంతో పాటు తేనె కూడా పొందవచ్చు. తేనెటీగల ద్వారా పరపరాగ సంపర్కం జరిగి పొద్దుతిరుగుడు, యాపిల్, కొన్ని ఆహారపంటల దిగుబడి సుమారు 50 శాతం వరకు పెంచవచ్చు.

అలాగే పుచ్చకాయలు, కర్బూజాలు, గుమ్మడి కాయల దిగుబడిని 2 రెట్లకు పైగా పెంచవచ్చు. కమలాలు, పెద్ద నిమ్మపంటల దిగుబడులను 4 రెట్లు పెంచవచ్చు. చెర్రీల దిగుబడిని 7 రెట్లు, కొన్ని ద్రాక్షపళ్ళ దిగుబడిని 10 రెట్లు దాకా పెంచవచ్చు. కొన్ని మొక్కల పువ్వులమీద వాలిన తేనెటీగలు మరో పువ్వుపై వాలినప్పుడు పరపరాగ సంపర్కం జరిగి పంట దిగుబడి పెరగడంతో పాటు, పువ్వులకు హాని కలిగించే కుమ్మరి పురుగులను భయపెట్టి పంటల పై నుంచి తరిమి వేస్తాయి. తేనెటీగల వలన కొన్ని రకాల పండ్లు తొందరగా పక్వం చెందుతాయి. నారింజ పండుకు మంచి రంగు వస్తుంది. పళ్ళలో 'సి' విటమిన్ శాతం కూడా పెరుగుతుంది.

అంతేగాక తేనెటీగలు పూతకు గాని, పండ్లకుగాని ఏటువంటి నష్టాన్ని కలిగించవు. తీసుకొనే ఆహారాన్ని బట్టి తేనెటీగ నోటిలోని భాగాలు మార్పు చెంది ఉంటాయి. తేనెటీగలు ఆహారం స్వీకరించే విధానంపై, వాటి ద్వారా పరపరాగ సంపర్కం జరిగి పంటలకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే అవగాహన లేని కొందరు రైతులు తేనెటీగల వలన పంట దిగుబడులు తగ్గుతాయనే అపోహలో ఉన్నారు. ఇది అపోహ మాత్రమే.

తేనెటీగల వలన పంటలకు ప్రయోజనమేగాని నష్టం ఉండదని శాస్త్ర నిర్ధారణలు జరిగాయి. వ్యవసాయంలో ఇన్ని రకాల ప్రయోజనాలు కలిగించే తేనెటీగలు మానవాళికి అతి అరుదైన మధురమైన, బలవర్ధకమైన, ఔషధ గుణాలున్న ఆహారమైన తేనెను అందిస్తున్నాయి. ప్రకృతి మనకిచ్చిన అమూల్యమైన బహుమానం తేనె.

అనేక రకాల ప్రయోజనాలు గల తేనెను ప్రకృతి సిద్ధంగా తేనెటీగలు పెట్టే తేనెతుట్టెల ద్వారా పొందుతున్నాం. అయితే తేనె పెట్టెల పద్ధతిలో తేనెటీగల పెంపకం చేపట్టి కూడా తేనెను పొందవచ్చు. రెండు దశాబ్దాల క్రితం

తేనె చేసే మేలు . ..

* ప్రతిదినం తేనె, నిమ్మరసం కలిపి సేవిస్తుంటే శరీరానికి మంచి శక్తి లభిస్తుంది. వడదెబ్బ నుంచి, కోరింత దగ్గు నుంచి రక్షణ కలుగుతుంది.
* రాత్రి పడుకొనే ముందు ఒక చెంచా తేనె తీసుకుంటే మూత్ర విసర్జనకు ఎక్కువ సార్లు లేచే అవసరముండదు.
* కొద్ది కాలం పాటు నిలువ ఉన్న తేనెను ప్రతి రోజూ కొంచెం తాగుతూంటే శరీర బరువు, నరాల బలహీనత, గుండెదగ వంటివి తగ్గుతాయి.
* క్రీడాకారులు ఆటలలో పాల్గొనబోయే ముందు తేనె, నిమ్మరసాలను కలిపి సేవిస్తే మంచి ఉత్సాహం కలుగుతుంది. అలసట దరిచేరదు. ఆట ముగిసిన తరువాత తీసుకుంటే మానసిక అలసట, కీళ్ళ - కాళ్ళ నొప్పులు తగ్గిపోతాయి.
* ద్రాక్ష రసంలో కొంచెం తేనెను కలిపి సేవిస్తే నరాల బలహీనత తగ్గుతుంది.
* తులం తేనెలో అరతులం వెల్లుల్లి రసాన్ని కలుపుకొని, అది ఒక మోతాదుగా రెండు పూటలా రెండు మోతాదులు తీసుకొంటే పైత్యం తగ్గిపోతుంది.
* ఒక గ్లాసు బార్లీ నీళ్ళలో రెండు చెంచాల తేనెను కలిపి, ప్రతి రోజూ త్రాగుతుంటే సుఖ విరోచనమవుతుంది.
* తేనె, పంచదార, ద్రాక్ష వీటిని సమభాగాలుగా కలిపి తీసుకొంటే అజీర్ణ వ్యాధి తగ్గుతుంది.
* అల్లం రసం, తేనెలను సమభాగాలుగా కలిపి పుచ్చుకొంటే ఆకలి పెరుగుతుంది.
* తేనె, నిమ్మరసాలను సమపాళ్ళుగా మిశ్రమం చేసి, దీనిని నీటిలో కలిపి సేవిస్తే ఎండ దెబ్బ తగ్గుతుంది.
* తేనెలో చెక్క చూర్ణాన్ని కలిపి సేవిస్తే కోరింత దగ్గు తగ్గుతుంది.
* టమోటా రసంలో తేనెను కలిపి త్రాగుతుంటే రక్త శుద్ధి జరిగి, రక్తం వృద్ధవుతుంది.
* నులి వెచ్చని నీటిలో కొంచెం తేనె, నిమ్మరసం, కస్తూరిలను కలిపిన నీటితో స్నానం చేస్తుంటే శరీరం తేలికగా వుంటుంది. నిద్రలేమితో వచ్చిన బద్ధకం పోతుంది. చర్మం అతి మృదువుగా మారుతుంది.

'శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలి'

ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని, సునిశిత పరిశీలనను అలవరచుకోవాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి శ్రీమతి డి.కె. అరుణ పిలుపునిచ్చారు.

గద్వాల పట్టణంలో ఆగస్టు 17న జరిగిన జిల్లాస్థాయి స్ఫూర్తి వైజ్ఞానిక ప్రదర్శనకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీమతి డి.కె. అరుణ మాట్లాడుతూ, సాంప్రదాయ విజ్ఞాన శాస్త్రాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో 'ఇన్ స్పైర్' కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ ప్రాజెక్టులో 6 నుంచి 10వ తరగతి వరకూ విద్యార్థులను ఎంపిక చేస్తారని చెప్పారు.

విద్యార్థులు సృజనాత్మక భావాలను, ఆలోచనలను పెంపొందించుకోవాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశోధనలు చేపట్టవలసిన ఆవశ్యకత ఉన్నదని మంత్రి చెప్పారు. మానవ వనరులను నిర్మించేందుకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టును ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు శ్రీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ శ్రీ ఎన్. గిరిజా శంకర్, డి.ఇ.ఓ డాక్టర్ చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి శ్రీమతి డి.కె. అరుణ చెప్పారు.

గద్వాలలోని ఎం.కె.ఎన్. ఫంక్షన్ హాలులో ఆగస్టు 16న ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీబీమా యోజన, జనశ్రీ యోజన, అభయ హస్తం క్రింద మంజూరైన ప్రోత్సాహకాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గద్వాల నియోజక వర్గంలో ప్రతి మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, గద్వాలలో మహిళలకు జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామన్నారు.

'విద్వత్ గద్వాల' గా పేరు గాంచిన గద్వాల నియోజక వర్గంలో విద్యార్థులు బాగా రాణించి, పేరు నిలపాలన్నారు. విద్యార్థులు చక్కటి ఆశయంతో కష్టపడి చదవాలని, అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో విజయాలు సాధించగలరని అన్నారు.

ఆమ్ ఆద్మీ బీమా యోజన, జనశ్రీ యోజన, 'అభయహస్తం' లో సభ్యులుగా ఉన్నవారి పిల్లలకు ప్రతీ సంవత్సరం ఒకొక్కరికి రూ. 1200 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విధంగా గద్వాల నియోజకవర్గంలో మొత్తం 2537 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 29 లక్షల 91 వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు మంజూరైనట్టు మంత్రి శ్రీమతి డి.కె. అరుణ తెలిపారు. ఈ సందర్భంగా కొంత మంది విద్యార్థులకు మంత్రి స్కాలర్‌షిప్‌లను కూడా పంపిణీ చేశారు.

- భూంపాగ్ జేకబ్ రాస్

వరకు తేనె తుట్టెలు అడవుల్లో, గ్రామల్లో చెట్లకు, కొన్నిచోట్ల భవనాలకు విరివిగా కనిపించేవి. కాని వ్యవసాయంలో ఉపయోగించే రసాయన పురుగు మందుల వలన తేనెటీగలు అంతరించిపోతున్నాయి. కనుక ప్రస్తుతం మనకు తేనెతుట్టెలు ఎక్కువగా కనిపించటం లేదు. ఈ ప్రభావం పంటల దిగుబడుల మీద పడింది.

కనుక రైతులు 2 ఎకరాలకు ఒకటి చొప్పున తేనె పెట్టెలను ఏర్పాటు చేసుకొన్నట్లయితే వీటి ద్వారా పంటలలో పరపరాగ సంపర్కం జరిగి దిగుబడులు పెరగటంతో పాటు రైతులకు తేనె అమ్మకం వలన అదనపు ఆదాయం లభిస్తుంది.

తేనె మంచి ఆహారమే కాదు. ఔషధం కూడా తేనె ఎక్కువ కేలరీలు ఉన్న ఆహార పదార్థం. కిలో తేనెలో (ఉన్న నీటి శాతాన్ని బట్టి) 3150-3350 కేలరీలు ఉన్నాయి. మనిషికి అవసరమయ్యే శక్తిలో సగానికి పైగా శరీరంలోకి తీసుకొనబడే ఆహార పదార్థాలలోని చక్కెర మూలంగానే సమకూరుతుంది. ఆహారపదార్థాలన్నింటిలోనూ తొందరగా జీర్ణమయ్యే చక్కెర, గ్లూకోజులను శరీరం వేరువేరుగా జీర్ణించుకొంటుంది. గ్లూకోజు ఏ మార్పులు చెందకుండా ప్రేగుల నుండి నేరుగా రక్తంలోకి ప్రవేశిస్తుంది. తేనెటీగలు తయారు చేసే తేనెలో గ్లూకోజు ఎక్కువ భాగం ఉంటుంది. తేనెలో బి1, బి2, బి3, బి5, బి6 విటమిన్లతో పాటు కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, క్లోరిన్, భాస్వరం, గంధకం, అయోడిన్, రాగి,



మాంగనీసు మొదలగు ఖనిజాలు, కొన్ని రకాల యాంటీ బయాటిక్‌లు కూడా ఉన్నాయి.

ఇక తేనెకు గల అనేక రకాల ఔషధ గుణాలలో కణాలకు, కణజాలాలకు, అవయవాలకు అద్భుత పోషక పదార్థమైన గ్లూకోజు ఒకటి. కణజాలపు వినిమయ ప్రక్రియలను మెరుగు పరిచేది గ్లూకోజే. రక్తంలో చక్కెర శాతం తగ్గిపోయినప్పుడు గుండె, రక్తనాళాల వ్యవస్థ చురుకుదనం పెంచడానికి గ్లూకోజు కాకుండా ఎన్నో ముఖ్యమైన పదార్థాలు ఉన్నాయి. తేనెలోని సుగుణాలు దేహంలో రోగ నిరోధక శక్తిని పెంచటానికి తోడ్పడతాయి. తేనె శరీరాన్ని బలపరుస్తుంది. గుండె కండరం మీద తేనె చక్కటి ప్రభావాన్ని చూపిస్తుంది. జీర్ణక్రియకు తేనె బాగా సహాయపడుతుంది. గోరు వెచ్చటి నీటిలో తేనె కరిగించి త్రాగితే మంచి ప్రయోజనం ఉంటుంది. ప్రతిదినం తేనె, నిమ్మరసం కలిపి సేవిస్తే శరీరానికి మంచి శక్తి లభిస్తుంది. కడుపులో మంట తగ్గిపోతుంది.

- పుట్టా సోమన్న చౌదరి

తెలుగు అందం

వందే శ్రీ గురుః

జన్మనిచ్చేది తల్లి అయినా
జ్ఞాన మిచ్చేది గురువు
జీవిత మిచ్చేది తండ్రి అయినా
జీవించటం నేర్పేది గురువు
పాఠశాలలో చేర్పేది తండ్రి అయినా
పాఠాలు నేర్పేది గురువు
చదివించేది తల్లితండ్రులయినా
చదువు నేర్పించేది గురువు
ఉన్నతి చూసి మురిసేది తల్లితండ్రులయినా
ఆ ఉన్నతికి చేయూతనిచ్చేది గురువు
అట్టి గురువు కోరేది తిరిగి ఏమిటి ?
కనిపిస్తే ఓ దండం
కాదంటే ఓ కృతజ్ఞతాభావం.
అదే కరువవుతున్న కలియుగంలో
ఈ ఆధునిక స్వార్థ సమాజంలో
గురువులను గేలిచేస్తూ

విద్యలను కొనుక్కుంటూ తిరిగే
(కొందరు) విద్యార్థులారా
మంచీ, చెడులను పాలూ, నీరులా
వేరు చేసే గురువు గొప్పదనం తెలుసికోండి
పెంచుకోండి, చూపించండి
కృతజ్ఞతలతో గురువు పై భక్తి
దొరుకుతుంది అన్నింటా విజయానికి శక్తి.

– ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం

ఆచార్య దేవోభవ !

స్మరించుదాం – స్మరించుదాం.
మన మానవీయుని – మదినిండుగ
స్మరించుదాం – స్మరించుదాం

బాల ప్రపంచపు – బంగరు కిరణం.
బంగరు భవితకు – ఆశాకిరణం
అజ్ఞానంబును ఛేదించే – సుజ్ఞాన కిరణం
స్మరించుదాం – స్మరించుదాం.

నేటి బాలలే – రేపటి పౌరులన్న
ఆర్యోక్తిని – పాటించుదాం.
అవుదాం – గురువుకి వారసులం !
మన సర్వేపల్లికి వారసులం !!

స్మరించుదాం – స్మరించుదాం.
మన మానవీయుని – జన్మదినమిది
స్మరించుదాం – మది నెన్నడు
విస్మరింపక సదా స్మరించుదాం.

– కె. అనూరాధ

"శీజులు, కోర్సులు సంగతి తరువాత మాట్లాడుకోవచ్చు గానీ ముందు టిఫిన్ చేద్దురు గాని రండి అన్నయ్యగారు" అంది శేఖర్ శ్రీమతి. అందరం డైనింగ్ టేబుల్ వైపు నడిచాం.

*****

"మామయ్యా నేను ఎయిర్ హోస్టెస్!!!" అంటూ అరిచింది దివ్య ఎగిరి గంతులేస్తూ.

"కంగ్రాట్స్ డియర్" అన్నాను ఆమె చేతిని ఆప్యాయంగా అందుకుంటూ.

"థాంక్యూ!! 'ఆ' అను మామయ్యా" అంటూ పెద్ద స్వీటుని నా నోట్లో కుక్కేసింది దివ్య.

"దివ్యా అసలే బిపి గాడిని. ఒక ప్రక్క నీ సక్సెస్ సంతోషంతో, మరోక ప్రక్క కొలెస్ట్రాలు పెరిగి గుండె ఆగిపోతుందేమో" అన్నాను నేను నవ్వుతూ.

"ఆ, మీ లాయర్లకి హృదయం అనేది లేనప్పుడు ఇంక అది ఎలా ఆగిపోతుంది మామయ్యా!?" అంది దివ్య కొంటెగా. ఒక విజయం జీవితాన్ని ఎంత ఆత్మవిశ్వాసంతో నింపుతుందో ఆ క్షణం ప్రత్యక్షంగా చూశాను.

"అమ్మ మేనకోడలా! ఎంత మాటన్నావు?" అంటూ దివ్య నెత్తి మీద సుతారంగా మొట్టాను.

"ఇంతకీ నీ సక్సెస్ స్టోరీ వెనుక రహస్యం ఏమిటమ్మా?" అని అమాయకంగా అడిగాను.

"నీకు తెలియనట్లు మాట్లాడతావేమిటి మామయ్యా!? నీ ప్లాన్, అత్తయ్య ఎగ్జిక్యూషన్. రోజూ సున్ని పిండి, నూనె రాసుకుని, నలుగు పెట్టుకోవడం, కుంకుడు కాయలతో తలంటు. ఇంకొక సారి పసుపు రాసుకుని గంటల తరబడి కూర్చోవడం... ఒక్కసారి నన్ను సరిగ్గా చూడు మామయ్యా. నేనేం చెప్పక్కర్లేదు" అంది దివ్య అందంగా వయ్యారాలు ఒలకపోస్తూ.

అప్పుడు దివ్యను పరిశీలనగా చూడసాగాను.

మొహం నునుపు తేలింది. కాంతివంతంగా మెరిసిపోతోంది.

పట్టు లంగా, చక్కటి వోణీ, కళ్ళకు తీర్చిదిద్దినట్టు ఉన్న కాటుక, జడనిండా మల్లెలు, నుదుట బంగారు పాపిట బిళ్ళ, అందంగా అలంకరించిన తిలకం. అచ్చం బంగారు బొమ్మలా ఉంది. స్వచ్ఛమైన వడహారణాల ఆడపడుచులా, బాపు గీసిన బొమ్మలా చాలా అందంగా కనిపించింది దివ్య

"ఇంతకీ ఇంటర్వ్యూలో ఏమడిగారు!!?"

"నువ్వు అత్తయ్య చెప్పినట్లు ఇంటర్వ్యూకి ఇలాగే వెళ్ళాను మామయ్యా. బోర్డు వాళ్ళు నన్ను ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ చూస్తూ ఉండి పోయారంటే నమ్ము నన్ను అసలు ఏమీ అడగ లేదు. 'యుఆర్ సెలెక్టెడ్' అని వెంటనే చెప్పేశారు మామయ్యా" అంటూ హుషారుగా చెప్పింది దివ్య

"కానీ ఒక కండీషన్ పెట్టారు మామయ్యా" అంది దివ్య నన్ను సందిగ్ధంలో పడేస్తూ.

"ఏమిటమ్మా అది?" అని ఆతృతగా అడిగాను.

"నేను డ్యూటీకి ఎప్పుడూ ఇలాగే వెళ్ళాలట. అంటే ఇదే గెటప్‌లో" అంది దివ్య కిలకిలా నవ్వుతూ.

"తల్లీ ఈ దుస్తులలో, అలంకారాలతో అప్సరలా ఉన్నావమ్మా! ఎవరన్నా తమ విమానంలో అప్సరస ఉండాలని కోరుకోవడంలో తప్పేముంది చెప్పు" అన్నాను ఆమె నవ్వుతో శృతి కలుపుతూ.

"నన్ను మరీ మునగ చెట్టు ఎక్కించేస్తున్నావు మామయ్యా!!" అంది దివ్య సిగ్గుపడుతూ

"నువ్వు అందానికే అందంలా ఉన్నావమ్మా. భాషలో, భావంలో, దుస్తులలో తెలుగుదనానికి ఉన్న ప్రత్యేకత, అందం నీలో ప్రతిబింబిస్తున్నాయి దివ్యా. నువ్వు తెలుగు అందానివి కదా!" అన్నాను సంతోషంగా.

☆

బామ్మ... పిల్లలు మరియు టీ.వీ.

"ఎవర్రా... టీవీ తీసుకువచ్చి హాల్‌లో పెట్టారు ? ఎవరు...." అంటూ అప్పుడే ఆఫీసు నుండి వచ్చిన బాబీ వాళ్ళ నాన్నగారు అరుస్తున్నారు.

హాలులో ఎవరూ లేరు.

వంట గదిలో వున్న అమ్మ హాలులోకి వచ్చింది.

"ఎందుకలా అరుస్తున్నారు ? పిల్లలు ట్యూషన్ నుంచి ఇంకా రాలేదు" అని చెప్పింది.

"అమ్మ ఎక్కడికి వెళ్ళింది ?" అని అడిగాడు నాన్న.

"అత్తయ్య గారు గుడికి వెళ్ళారు. అరగంటలో వచ్చేస్తా అన్నారు ! ఇంతకీ అంతగట్టిగా అరిచారు... ఎవరి మీద ?" అని అడిగింది అమ్మ.

"నీ మీదే."

"నా మీదనా ? నేనేం తప్పు చేశాను ? ఆఫీసులో మీ బాస్‌తో మళ్ళీ తగువు పెట్టుకున్నారా?" అని అడిగింది అమ్మ.

"తిక్కతిక్కగా వుందా ? నేను అందరితో తగువులు పెట్టుకొనే వాడిలా వున్నానా ?" అంటూ మళ్ళీ అరిచాడు నాన్న.

"సరే... మీరు కాస్సేపు కూర్చోండి . కాఫీ తీసుకొని వస్తా" అన్నది అమ్మ.

"నాకు కాఫీ... గీఫీ అక్కర్లేదు ! ముందు నేను అడిగిన ప్రశ్నకు సూటిగా జవాబు చెప్పు. నేను హాలులో వున్న టీవీ తీసుకు వెళ్ళి అమ్మ గదిలో పెట్టాను కదా. ఎందుకూ ? హాలులో పిల్లలు చదువుకుంటూ వుంటే... అమ్మ టీవీ చూడటానికి ఇబ్బందిగా వుంటోంది. అమ్మ టీవీ చూస్తూవుంటే పిల్లలు చదువుకోడానికి ఇబ్బందిగా వుంటోంది. అందుకని... టీవీ తీసుకుపోయి.... అమ్మగదిలో పెట్టాను. అమ్మ పెద్దది. తనకీ కాలక్షేపం వుండాలి కదా. అందుకే అలా చేశాను. నీకేమో... పిల్లల మీద ప్రేమ. అందుకే టీవీ తీసుకువచ్చి హాలులో పెట్టావు.అవునా?" అంటూ మళ్ళీ అరవటం ప్రారంభించాడు నాన్న.

"అరవకుండా నా మాట వినండి. టీవీని హాల్‌లోకి ఎవరు తీసుకువచ్చారో నాకు తెలీదు. కాస్సేపట్లో పిల్లలు వస్తారు వాళ్ళనే అడగండి" అని చెప్పింది అమ్మ.

ఇక్కడో నిజం చెప్పాలి. ప్రతి ఇంట్లో టీవీ గురించి ఇలాంటి గొడవలే జరుగుతున్నాయి.

పెద్దవాళ్ళు సిన్మాలు చూస్తారు. పిల్లలు క్రికెట్ ఆట చూస్తారు.

ముసలాళ్ళు భక్తి ప్రోగ్రాంలు చూస్తారు.

ఒకే సమయంలో ఇన్ని కార్యక్రమాలు ఎలా చూస్తారు ? అందుకే గొడవలు జరుగుతూనే వుంటాయి. అటువంటి గొడవే ఇప్పుడు జరుగుతోంది.

అంతలో గుడికి వెళ్ళిన బామ్మ తిరిగి వచ్చింది.

"ఏంటిరా గొడవ ? ఎవరి మీద కేకలు పెడుతున్నావ్ రా?" అని అడిగింది బామ్మ.

"నేను నీ కోసం టీవీని నీ గదిలో పెట్టాను. మళ్ళీ హాల్లోకి మార్చారు. ఎవరు చేశారు ఈ పని ?" అని అడిగాడు నాన్న.

"నేనే చేశానురా. నేను నా గదిలో టీవీ పెట్టుకుంటే... హాలులో కూర్చున్న పిల్లలు శ్రద్ధగా ఎలా చదువుకుంటారు ? వాళ్ళ మనసు టీవీ మీదనే వుంటుంది. అందువల్ల నేను ఒక నిర్ణయానికి వచ్చాను. టీవిని హాల్‌లోకి మార్చాను. నేనూ, పిల్లలూ కూడా పిల్లలకు సెలవు రోజునాడు ఓ గంట మాత్రం టీవీ చూస్తాం. మిగతా రోజుల్లో నో టీవీ" అని చెప్పింది బామ్మ.

"మరి నీకు కాలక్షేపం ఎలాగా? టీవీ సీరియల్స్ ఎలా చూస్తావ్ ?" అని అడిగాడు నాన్న.

"నో సీరియల్స్. పిల్లలు చదువుకున్నా, హోం వర్క్ చేసుకున్నా నేను కూడా వాళ్లలో పాటు చదువుకుంటాను. అందుకే గుడి దగ్గర పుస్తకాల షాపులో పుస్తకాలు కొనుక్కొచ్చాను. అవి చదువుకుంటాను. వాళ్ళ దగ్గర నాలుగు ఇంగ్లీషు, హిందీ ముక్కలు నేర్చుకుంటాను. సరేనా? ఇక ముందు టీవీ గురించి ఎవరూ పోట్లాడుకోవద్దు" అని చెప్పింది బామ్మ.

అంతలో పిల్లలు వచ్చేశారు.

బామ్మ దగ్గరకి వచ్చి, బామ్మని గట్టిగా కౌగిలించుకున్నారు.

"మా బామ్మ మంచిది. బామ్మ మాట బంగారు బాట" అన్నారు.

"హోరీ ! బామ్మ, మనవలు కలసి ఈ పని చేశారా ? ఇక తిరుగు లేదు. బామ్మ, మనవలూ ఇలా కలసి వుంటే... నేనేం చేస్తాను. గప్‌చిప్" అన్నాడు నాన్న.

"పెద్దలంతా మా బామ్మలా ఉంటే ఇంకా బాగుంటుంది" అన్నారు పిల్లలు.

– గీతా సుబ్బారావు

పూలతోట

అదిగదిగో పూల తోట
అందము పాడెను పాట
పలురంగుల పూలతోట
బాలల మురిపాల బాట
    పిల్లలము కలిసి వెళ్లి
    పిల్లి – ఎలుక ఆడుదాం
    పిల్ల తేనె టీగలమై
    పూలను ముద్దాడుదాం.
కొమ్మలు, రెమ్మల కింద
కోలాటా లాడుదాం.

సీతాకోక చిలుకలమై
ఆకుల ఎద వాలుదాం.
    సిరిమల్లెలు, సంపెంగలు
    పొన్న, జాజి పూలతోని
    సరిగమ రాగాలు పాడి
    తకదిమి నాట్యమాడుదాం.
సుమబాలలతో ఆడుతు
సిసింద్రీలమై పోదాం.
నేటి బాలలే రేపటి
నాయకులని చాటుదాం.

– ఐతా చంద్రయ్య



ఇల్లు గూడు

– తెలిదేవర భానుమూర్తి

బజార్ల కెల్లి నడుస్తున్న మనుకోండ్రి. గ పక్కసంది మోటర్ సైకిల్ లేకుంటే మోటర్ సర్రుమని పోయిందనుకోండ్రి. మీ పెయ్యి జెర సేపు కట్టి జర్కున పోయిందనుకోండ్రి. మీకు పానం పోయినట్లు గొట్టిందనుకోండ్రి. జెర్రైతె ఒక్కట్టైతుంది. మీ జేబీల బాగుండి టక్కర్ గాలేదనుకోండ్రి. గప్పుడేమంటరు ?. ఒక్కట్టైతుండె గని ఎంటిక మందంల బచాయించిన అంటరు.

ఎప్పటిని తక్వ జేసి సూసొర్రు. ఎంటికలను గూడ తక్వ జేసి సూసొర్రు. బట్టతలాయినోల్లకు, ఎంటికలు ఊసిపోతున్నోల్లకు గప్పుడి కిమ్మత్ ఏందో బాగ ఎర్కైతది. వైసు పోరలకు గీన ఎంటికలు ఊసిపోతుంటె గాల్లు పరేశానైతరు.

సెట్టికి దీరు దీరు పొంచుల బెట్టరు. కోడి గుడ్డు సొన బెట్టరు. సెట్టికి పెద్ద బిల్ల తాయం జేస్తరు. ఎన్ని దీర్ల కోసిస్ జేసినా జుట్టు రాలుడు ఆగకుంటె బజార్లకు పొయ్యి తెచ్చి వెట్టుకుంటరు. జుట్టు ఊసిపోయి బట్ట తలాయన గస్తైతె టోపి వెట్టుకోని తిరుగుతరు. పైసలున్నోల్లైతె పొలంల వరి నాట్లు నాటిన తీర్గ నెత్తి మీద ఎంటికలు నాటిచ్చుకుంటరు. గీ తిప్పలన్ని ఎందుకనుకునేటోల్లు మంచిగ విగ్గు వెట్టుకుంటరు.

పెండ్లి సూపులల్ల పొల్లగాని గుంగురు బాల్ జూసి పిల్ల నచ్చింది. పెండ్లి అయ్యింది. పిల్ల, పిల్లగాన్ని అర్రలకు తోలిండ్రు. అర్రల గోడనున్న బట్ట తలాయినోన్ని పిల్ల జూసింది. లేచ నిల్సుంది.

"పొల్లకు, నేనే నీ మొగన్ని" అని గాయిన్నడు.

"నువ్వు నా మొగనివి గాదు. నా మొగనికి బట్ట తలాయి లేదు. గాయినకు గుంగురు బాలున్నయి" అని పొల్ల అన్నది.

"జెర సేపు కండ్లు మూస్కోని తెర్సినా అంటె నీ మొగడు గండ్లవడ్తడు" అని గాయిన్నడు.

"మంత్రం గిన సదువుతవా" అని పిల్ల అడిగింది.

"కండ్లుమూసి మూసోర్వాదు" అని గాయిన్నడు.

పిల్ల కండ్లు మూస్కున్నది. గాడు పక్కసంటే ఉంచిన విగ్గు నెత్తి మీద వెట్టుకుండు.

"కండ్లు తెర్వు" అని గాయిన్నడు.

పిల్ల కండ్లు తెర్సింది. ఎదురుంగ మొగడు గండ్లవడ్డడు.

"ఎల్లాంటి యాదిక్కు పోయినవే ? ఎప్పటో బట్టతలాయినోన్ని నేనే నీ మొగన్ని అన్నడు. గాదెల్లంగనే నాకు వట్టేడు గాయుండె పొల్లేడ్సింది" అని గామె అన్నది.

"బట్ట తలాయినోన్ని నేనే. గుంగురు బాలోన్ని నేనే" అని కిస్సు పకపకా నవ్వు గాయిన్నడు.

"అబ్బిట్లుంటవా?" అని గామె అడిగింది.

"జెర్ గిట్ల" అనుకుంట గాడు నెత్తి మీది కెల్లి విగ్గు దీసిండు. మల్ల పిల్లకు ఎదురుంగ బట్టతలాయినోడు గండ్లవడ్డడు.

"గింత మోసమా ? నీకు గుంగురు బాల్ లేదా? నీది బట్టతలాయినా ? నీ బాలీను జూసే నిన్ను పెండ్లి జేస్కున్న. నా దోస్తులు గుడ్క నీ బాలీను ఒక్క తీర్గ తారీఫ్ జేసిండ్రు. గీ సంగతి ఎర్కైతె గాల్లు నన్ను ఒక్క తీర్గ ఎగతాళిస్తరు" అని గామె అన్నది.

"ఏం జేయమంటవు ? నా బట్ట తలాయి జూసి ఏ పొల్ల నన్ను పెండ్లి జేసుకునే తందుకు ముందుకు రాలేదు. గగ దాంతోని గీ విగ్గు వెట్టుకోని తిర్గుతున్న" అని గాడు అన్నడు.

"విగ్గు వెట్టుకోని నన్ను నిండ ముంచినవు" అనుకుంట గామె ఏడ్పుడు షురువు జేసింది.

"ఏడ్వకు. నీకు ఏం గావాలంటె గది గొనిస్త" అనుకుంట గాడు. ఆమెను బుజ్జగించిండు.

అదోక్కటన్న తక్వైందా ? గాల్లు సొరాలు పెట్టుకోని పూల జెడలు ఏస్కుంటరు. గామె జెడ నాగుంబాముల తీర్గ ఉన్నదనుకుంటె గింతే సంగతులు. ఏది అస్లి జెడో ఏది సొరం జెడో ఎర్క జేస్కునే తందుకు పైసలు అక్కడ.

అటోల్ల నెత్తి మూస్కుంటుంటె జుట్టు రాల్తది. గా దాన్ని గాల్లు పారేస్తరు. దాని పెడ్తరు. సొరాలు జేసెటోల్లు గసొంటి గాల్లకు అమ్ముతరు. లేకుంటె

[illegible]

ఊరట

[illegible]

ఆకలి కేకలకు ఇక చెల్లుచీటీ !

దేశ చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టం.

ఆకలిపై పోరాటంలో ఇదో ముందడుగు.

గత జూలై 5 న జాతీయ ఆహార భద్రత ఆర్డినెన్స్‌ను జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం దీనికి చట్టరూపం కల్పించేందుకు నడుం బిగించింది.

దేశంలో ఎక్కడా ఇకపై ఆకలి కేకలు వినిపించరాదనీ, అందరికీ ఆహారం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'ఆహార భద్రతా బిల్లు'కి ఆగష్టు 26 న లోక్ సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. దీని ద్వారా దేశంలో 81 కోట్ల మంది జనాభాకి ఆహార భద్రత లభిస్తుంది. వీరందరికీ సబ్సిడీ ధరలపై పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించ వలసి ఉంటుంది.

ఈ ఆహార భద్రతా చట్టం వల్ల లబ్ధిదారులకు సబ్సిడీ పై బియ్యం కిలో 3 రూపాయల చొప్పున, గోధుమలు 2 రూపాయలకు, జొన్నలు, సజ్జలు, రాగులు వంటి చిరుధాన్యాలు కిలో ఒక్కింటికి ఒకరూపాయి చొప్పున సరఫరా చేస్తారు.

భారత్ శక్తి చాటుదాం : సోనియా

ఈ బిల్లుపై లోక్ సభలో జరిగిన చర్చలో యు.పి.ఎ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ మాట్లాడుతూ, దేశంలో ఆకలిని, పౌష్టికాహార లోపాన్ని తుడిచి పెట్టడమే తమ ధ్యేయమన్నారు. అన్ని పార్టీలు విభేదాలను ప్రక్కన పెట్టి, ఏకాభిప్రాయంతో బిల్లును ఆమోదిస్తే భారత్ శక్తి సామర్థ్యాల గురించి ప్రపంచానికి గొప్ప సందేశం ఇచ్చినట్లవుతుందని అన్నారు.

"భారతీయులందరికీ ఆహార భద్రతను కల్పించే బాధ్యతను ఈ దేశం చేపట్టగలదనే గొప్ప సందేశాన్ని పంపించాల్సిన తరుణమిది. దేశంలో ఆకలి, పౌష్టికాహారలోపాన్ని తుడిచి పెట్టడం మన

రాజీవ్ కలలకు ప్రతిరూపం : శ్రీమతి సోనియా

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ఆహార భద్రతా పథకాన్ని యు.పి.ఏ. అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ ఆగస్టు 21వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు. తన భర్త, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ జయంతి రోజున ఢిల్లీలోని తల్కోటోరా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ఐదు కిలోల బియ్యం ప్యాకెట్లు, ఆహార భద్రత కార్డులు పంపిణీ చేశారు.

అలాగే హర్యానాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భూపిందర్ సింగ్, ఉత్తరాఖండ్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ విజయ్ బహుగుణలు కూడా జాతీయ ఆహారభద్రత పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

దీన్ని పురస్కరించుకుని శ్రీమతి సోనియా ప్రసంగిస్తూ "దేశ వ్యాప్తంగా ఆహార భద్రత పథకం అమలు చేయడం వల్ల ఎనభై కోట్ల మంది లబ్ధిపొందుతారు. ఇక నుంచి పేదలెవరూ ఆకలిబాధలు పడకుండా, ఆకలితో నిద్ర పోకుండా చూడాలనేది మా బాధ్యత. దారిద్ర్యరేఖకు దిగువన, ఎగువన ఉన్న వారితో పాటు అంత్యోదయ అన్న యోజన వంటి ఇతర కార్డుదారులకు సైతం ఈ పథకం వల్ల ప్రయోజనం కలుగుతుంది" అని వివరించారు.

"ఆహార భద్రత అనేది రాజీవ్ గాంధీ కలల పథకం. ఇప్పుడది ఒక స్వరూపాన్ని సంతరించుకుంది. రాజీవ్ ఎప్పుడూ పేదల గురించే ఆలోచించేవారు. ఆయన అడుగు జాడల్లో యు.పి.ఏ. ప్రభుత్వం నడుస్తోంది. ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నందుకు ప్రజలతోపాటు నేను కూడా గర్విస్తున్నాను. ప్రజా పంపిణీ వ్యవస్థలోని లోపాల ప్రభావం ఈ పథకంపై పడకుండా పగడ్బందీగా సంస్కరణలు తెచ్చాం. అర్హులకే ఆహార ధాన్యాలు అందుతాయి" అని శ్రీమతి సోనియా పునరుద్ఘాటించారు. *

లక్ష్యం. తగిన నిధులు ఉన్నాయా ? రైతులకు నష్టం కలుగుతుందేమో అనే సంశయాలకు తావులేదు. ఈ పథకానికి ఎట్టి పరిస్థితుల్లోనైనా నిధులు సమకూర్చాల్సిందే" అని శ్రీమతి సోనియా గాంధీ స్పష్టం చేశారు.

సమాచార హక్కు, విద్యా హక్కు, ఉపాధి హక్కు, అటవీ ఉత్పత్తుల మీద గిరిజనులకు హక్కులు కల్పిస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో అడుగు ముందుకేసి అద్భుతమైన 'ఆహార భద్రత' కల్పించింది.

కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ కె.వి. థామస్ ఆహార భద్రతా బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెడుతూ ఈ చట్టం వచ్చిన తరువాత కూడా ఆయా రాష్ట్రాలలో ఇప్పటికే అమలు చేస్తున్న ఆహార భద్రతా పథకాలు కొనసాగుతాయని చెప్పారు. కేంద్రం రాష్ట్రాలకి ఇస్తున్న ఆహార ధాన్యాల కోటాను తగ్గించబోమని అన్నారు. ఈ ఆహార బిల్లుతో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కొనసాగిస్తామని కూడా చెప్పారు.

ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ఆమోదం

దేశంలోని ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన ఆహార భద్రత ఆర్డినెన్స్ -2013 కు భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ జూలై 5 న ఆమోద ముద్ర వేశారు. దీనివల్ల అందుబాటులో ఉండే ధరలకు ప్రజలకు ఆహార ధాన్యాలు లభ్యమవుతాయి. ఆహార ధాన్యాల సరఫరా అందుబాటులోకి రాకపోతే ప్రజలకు ఆహార భద్రతా భృతిని ఈ బిల్లు కల్పిస్తుంది. ఆహార భద్రతా బిల్లు కింద ప్రజలకు ఆహార ధాన్యాలను సకాలంలో, సక్రమంగా సరఫరా చేయలేకపోతే అందుకు బాధ్యులైన, అధికార్లపైనా, యంత్రాగంపైనా జరిమానాలు విధిస్తారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కారానికి ఒక యంత్రాంగం పని చేస్తుంది.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికీ, ప్రతి నెలా సెక్షన్ 10 లోని ఉప సెక్షన్ (1) కింద గుర్తింపబడిన వారికి ఆహార ధాన్యాలను అయిదు కిలోల చొప్పున ప్రభుత్వం సరఫరా చేస్తుంది. సబ్సిడీ ధరలపై వీటిని సరఫరా చేస్తుంది.

ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్దేశించే ప్రమాణాల నిబంధనలకు లోబడి ధాన్యం, గోధుమలు, లేదా ఇతర ఆహార వస్తువులను సరఫరా చేస్తుంది. అంత్యోదయ అన్న యోజనా పథకం కింద ఆ పథకం అమలులో ఉన్న రాష్ట్రాలలో షెడ్యూల్‌లో ప్రకటించిన లేదా నిర్దేశించిన ధరలకు 35 కిలోల చొప్పున ఈ పథకం వర్తించే కుటుంబాలన్నింటికీ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందజేస్తుంది.

(2) గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన కుటుంబాలకు సబ్సిడీ ధరలకు 75 శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం మందికి ఈ పథకం ప్రయోజనం లభిస్తుంది.

(3) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు లేదా వ్యక్తులకు ధాన్యం లేదా గోధుమలను సరఫరా చేస్తుంది.

(4) ప్రతి గర్భిణీ స్త్రీకి, బాలింతలకు ఉచితంగా భోజనాన్ని సరఫరా చేస్తుంది. పౌష్టికాహార ప్రమాణాలకు అనుగుణంగా గర్భిణీ స్త్రీకి, శిశువును జన్మనిచ్చిన ఆరు నెలల వరకూ అంగన్ వాడీల ద్వారా ఉచిత భోజనం లభిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం వాయిదాల రూపంలో ప్రసూతి సాయాన్ని ఆరు వేల రూపాయలకు తగ్గకుండా అందిస్తుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే మహిళల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఈ పథకం కింద ప్రసూతి సాయం పొందేందుకు అర్హులు కాదు.

ప్రతి శిశువు 14 ఏళ్ళ వయస్సు వచ్చే వరకూ ఈ పథకం కింద లబ్ది పొందేందుకు వీలుంది. షెడ్యూల్ -2 లో పేర్కొన్న విధంగా స్థానిక అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఆరు నెలల వయస్సు నుంచి ఆరేళ్ళ వయస్సు వరకూ అవసరమైన భోజనం ఉచితంగా పొందగలుగుతారు.

ఎనిమిదో తరగతి చదువుతున్న బాలబాలికలు లేదా ఆరు నుంచి 14 సంవత్సరాల వరకూ ఉన్న బాలబాలికలు ప్రతి రోజూ, సెలవు దినములు మినహా మిగతా రోజుల్లో ఒకపూట మధ్యాహ్న భోజన పథకానికి అర్హులు.

షెడ్యూల్-2 లో పేర్కొన్న ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని స్థానిక సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వం సాయంతో నడిచే పాఠశాల విద్యార్థులు ఈ మధ్యాహ్న భోజన పథకానికి అర్హులు.

ప్రతి పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం మంచినీరు, పారిశుధ్యం, వంట తయారీ సామాగ్రి కలిగి ఉండాలి.

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకృత వంట శాలలను, అవసరమైన చోట మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి సిబ్బంది ఉండాలి.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలకు, విద్యార్థులకు భోజనం సరఫరా చేయాలి.

ఆహార భద్రతా భృతి

నిర్దేశిత పరిమాణంలో ఆహార ధాన్యాలను సరఫరా చేయలేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి వ్యక్తికీ ఆహార భద్రతా భృతిని చెల్లించాలి. లేదా ఉచిత భోజనాన్ని అందించాల్సి ఉంటుంది.

అర్హులైన కుటుంబాలు

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివశించే జనాభాలో జనాభా లెక్కలకు అనుగుణంగా ప్రభుత్వం మొత్తం అర్హత ఉన్న వ్యక్తులను ఎంపిక చేస్తుంది.

(౧) రాష్ట్ర ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వ్యక్తులను గుర్తిస్తుంది. 'అంత్యోదయ అన్న యోజనా పథకం' వర్తించే వారందరికీ ఆహార భద్రతా చట్టం వర్తిస్తుంది.

(౨) ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం పొందే కుటుంబాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కాలానుగుణ ఆదేశాలకు లోబడి ఇది వర్తిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ జారీ అయిన 180 రోజులలోగా లబ్ధిదారులను, అర్హులను గుర్తించాల్సి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించిన తర్వాత ఆ జాబితాను ప్రజల కోసం బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించాల్సి ఉంటుంది.

12 గంటల సాహితీ యజ్ఞం

చరిత్రలో ఇదో కొత్త రికార్డు

"నన్నయ రెండున్నర పర్వాలు రాసి అస్తమించటం, తర్వాత తిక్కన చేపట్టడం ఆంధ్రుల అదృష్టం"

"అందరూ కవులు కాలేరు. అందుకే జాషువా 'కవిని కన్న తల్లి గర్భంబు ధన్యంబు' అన్నారు."

"ఒకే వ్యక్తిపై, చెప్పింది చెప్పకుండా, మాండలిక పదాల సొగసుతో 32 వేల కీర్తనలు రాయటం -ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. అది మన అన్నమయ్యకే దక్కింది."

"చిన్నప్పుడు
పత్తులు సరిగా పలక లేదు
ఫరవాలేదు
బి.వి. యాంకరు కావచ్చు"

.... ఇటువంటి విశ్లేషణలు, విమర్శలు, చమత్కారాలు, వాస్తవాలు వెల్లడించే ఒక అపూర్వ కార్యక్రమం ఆగస్టు 25 ఆదివారం నాడు హైదరాబాద్ శ్రీ త్యాగరాజ గాన సభ లో జరిగింది.

వంశీ ఆర్ట్ థియేటర్స్, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, శ్రీ త్యాగరాజ గాన సభల సంయుక్త అధ్వర్యంలో జరిగిన ఒక సాహితీ యజ్ఞం ! ఈ యజ్ఞ కర్త - తెలుగు సాహితీ ప్రపంచంలో సుప్రసిద్ధులైన 'సాహిత్య సవ్యసాచి' డా॥ ద్వా నా. శాస్త్రి! ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్విరామంగా 12 అంశాల పై 12 గంటలు ప్రసంగించారు. అది మామూలు ప్రసంగం కాదు....

పుస్తకం లేకుండా...

కాగితాలు లేకుండా...

ఆశువుగా సాగిన ప్రసంగ ధార అది ! తెలుగు సాహిత్యంలోనే కాదు.... ఏ భాషా సాహిత్యంలోనైనా 12 గంటల పాటు నిర్విరామ ప్రసంగం చేసిన దాఖలాలు లేవు. ఆ గౌరవం మన తెలుగు భాషకి దక్కింది. అది దక్కించిన వారు ద్వా.నా. శాస్త్రి.

నిజమే.... యూనిక్ వరల్డ్ రికార్డ్స్, వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లను సొంతం చేసుకోవటం ఒక ఎత్తు.

అయితే ద్వానా వారు రికార్డ్‌ల కోసం ప్రసంగించి నట్టుగా లేదు. సాహిత్యంలో తన్మయత్వం చెంది మాట్లాడారు. ఈనాటి తరానికి సాహిత్యం ఎందుకు అవసరమో చెప్పినట్లయింది. వచ్చిన వారంతా చివరివరకు ఉండి కాగితలూ, పుస్తకాలూ పెట్టుకొని రాసుకోవటం గమనార్హం. హాలు నిండిపోతే, బయట కుర్చీలు వేసుకుని వినాల్సి వచ్చింది అనేకమంది సాహిత్యాభిమానులకి.

విషయ వివేచనతో పాటు విమర్శ కూడా ఉండటం వల్ల, సమకాలీనత ఉండటం వల్ల ఈ కార్యక్రమం అందర్నీ అలరించింది. సాహిత్యాన్ని తల బరువుగా కాకుండా తలపోతగా చెప్పవచ్చని ద్వానా వారు నిరూపించారు.

తెలుగు భాష పుట్టు పూర్వోత్తరాలతో ప్రారంభిస్తూ తొలి తెలుగు శాసనం వేయించిన ఎరికల్ ముత్తురాజుకి ముందుగా నమస్కరించా లన్నారు. తెలుగు మాతృభాష కానివారు తెలుగును ఎక్కువగా ఆదరించారని వెల్లడించారు. ముఖ్యంగా సి.పి.బ్రౌన్‌కి తెలుగు జాతి ఋణపడి ఉందన్నారు. జానపద సాహిత్యం నిరక్షరాస్యుల గుండె చప్పుళ్ళుగా వివరించారు.

తిక్కన భారతంలోని నాటకీయతను, శ్రీనాథుని పాండిత్య పటిమను, పోతన భక్తి పారవశ్యాన్ని తెలియజేస్తూ రాయలకాలంలో శృంగారం ఎక్కువవటానికి సమకాలీన రాజకీయ, సాంఘిక స్థితులే కారణమన్నారు.

అన్నమయ్య, త్యాగయ్యల సంఘ సంస్కరణ భావాలను వెల్లడిస్తూ, మన శతక సాహిత్యానికి మించిన 'వ్యక్తిత్వ వికాస సాహిత్యం' (పర్సనాలిటీ డెవలప్‌మెంట్ లిటరేచర్) ప్రపంచంలో లేదని బల్లగుద్ది చెప్పారు. జాషువా విశ్వనాథుడని సోదా హరణంగా వెల్లడించారు.

మొత్తం మీద తెలుగు సాహిత్యం సమాజహితం కోసం, మానవ జీవితాల వికాసం కోసమేనని చాటి చెప్పిన ద్వానా ప్రసంగం అనిర్వచనీయమైన అనుభూతి కలిగించింది. ఆచార్య మసన చెన్నప్ప, ఆచార్య వెలిదండ నిత్యానందరావు, బి.ఎస్.రాములు, డా॥ ఓలేటిపార్వతీశం, ఆచార్య చేరా, శ్రీ జి. వరదాచారి వంటి సాహితీవేత్తలు, పత్రికా రచయితలు ఇందులో పాల్గొన్నారు.

సాంస్కృతిక శాఖ సంచాలకులు డా॥ రాళ్ళబండి కవితా ప్రసాద్ జ్యోతి వెలిగించి ఉదయం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముగింపు సభలో జస్టిస్ గోవిందరాజులు, శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ బైస దేవదాసు, డా॥ టి. రమేష్, ఆకెళ్ళ రాఘవేంద్ర, వంశీ రామరాజు, శ్రీ కళా వెంకట దీక్షితులు పాల్గొని శ్రీ ద్వానా శాస్త్రిని సత్కరించారు.

- జీవి

అక్షరాలు

వర్ణమాల జలతారు కుచ్చుల కాగితపు పూదోటలో...
అక్షరాల చినుకులపై తేలియాడే భావాలను
దోసిళ్ళ కొద్దీ మది ఆస్వాదిస్తుంది!
అక్షర రసాస్వాదన అదొక తీరని దాహంలా
అనంతంలా అక్షరం స్వాతిముత్యమై
మెరిసింది వాగ్దేవి గళసీమలో
కాళిదాసు నాలుకపై నాట్యమయూరాలు ఆ బీజాక్షరాలు!
వాల్మీకి క్రౌంచ విలాపంలో
వా గ్రూపమై భాసిల్లాయి రామాయణాక్షరాలు!
కాగితపు వృక్షాలపై అక్షరాల చిగుళ్ళను
అరగించే వసంతకోకిలలా నా కలం అక్షరరవాలను
వీనుల విందుగా వినిపిస్తుంది!
ప్రపంచ నిఘంటువుల్లో అక్షరం ఒక దైవకణం!
అక్షరాలు మన నడతకు ఆనవాళ్ళు!
అక్షరాలు చరిత్ర పుటల్లో గీటురాళ్ళు!
అక్షరాలు క్షరమవని పంచభూతాలు!
అక్షరం నీ జీవిత సంతకం
అక్షరం నీ అస్తిత్వ ఊపిరి,
నీవున్నా లేకున్నా ఆచంద్రార్కం వెలిగేది ఆ అక్షరమేగా !!
విశ్వ కవుల భావ ఉద్దీపనలుగా,
అక్షరాలు కనిపించని అమ్మానాన్నలు !!!

- వి. కనగోపాల్

మారితేనే భవిష్యత్తు

ఆప్కాబ్ స్వర్ణోత్సవ సభలో సి.ఎం.

"అయిదు దశాబ్దాలుగా మన రాష్ట్ర రైతాంగానికి రుణాలు పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (ఆప్కాబ్) కీలక పాత్ర పోషిస్తోంది. రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతూ ఆప్కాబ్ ఇన్నేళ్లుగా తన వంతు పాత్రను నిర్వహిస్తోంది. రైతులకు మరింత చేరువయ్యేలా మారుతున్న కాలానికి తగ్గట్లుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని కార్యక్రమాలను తీర్చిదిద్దు కుంటే సహకార బ్యాంకింగ్ వ్యవస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సూచించారు.

హైదరాబాద్‌లో ఆగస్టు 4వ తేదీన జరిగిన ఆప్కాబ్ స్వర్ణ జయంత్యుత్సవాలను ముఖ్యమంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. దీన్ని పురస్కరించుకుని ప్రస్తావించిన అంశాలు ముఖ్యమంత్రి మాటల్లో.. "బాధ్యతగా వ్యవహరించక పోవడం వల్లే చాలా చోట్ల వ్యవసాయ సంఘాల పని తీరు దిగజారుతోంది. 'ఆదర్శ సొసైటీ'గా గుర్తింపు తెచ్చుకుని రూ. 200 కోట్ల మేర వ్యాపారం చేస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తున్న ముల్కనూరు సొసైటీని ఇతర సొసైటీలు ఆదర్శంగా తీసుకోవాలి. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఇచ్చేరేట్లను రైతులకు కూడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ దృష్టికి తీసుకు వెళ్లాను. నిజానికి సహకార ఉద్యమం అంటే వ్యాపారం కోసమో లాభం కోసమో చేసేది కాదు.

ఇతరులకు సహాయ పడాలన్న లక్ష్యం. అంకిత భావంతో పని చేస్తేనే సత్ఫలితాలు వస్తాయి. ఈ దృష్ట్యా రాష్ట్రంలోని రైతులకు ఈ ఏడాది రూ. 72 కోట్ల వ్యవసాయ రుణాలు అందించాల నే ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తోంది" అని ముఖ్యమంత్రి తెలిపారు.

"నిజానికి సహకార రంగంలో మా కుటుంబానికి మరువలేని మంచి అనుబంధం ఉంది. మా తండ్రి స్వర్గీయ అమరనాథ రెడ్డి సొసైటీ అధ్యక్షుడుగా, ఆప్కాబ్ ఛైర్మన్‌గా, సహకార శాఖ మంత్రిగా సుదీర్ఘకాలం పని చేసిన అనుభవముంది. వ్యవసాయ యాంత్రీకరణకు వచ్చే మూడేళ్లలో రూ. 2500 కోట్లు ఖర్చు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరి కరాలు అందిస్తాం" అని సి.ఎం. ప్రకటించారు.

వేదికపై ఆప్కాబ్ స్వర్ణోత్సవ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించి, విడుదల చేశారు. సంస్థ ఎం.డి.లుగా పని చేసిన పలువురు అధికారులను సి.ఎం. ఘనంగా సన్మానించారు.

ఉత్తరాఖండ్ వరద బాధితుల కోసం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు తరఫున రూ. 5 లక్షల చెక్కును సి.ఎం. సహాయనిధికి ఆప్కాబ్ ఛైర్మన్ శ్రీ పి. వీరారెడ్డి ముఖ్యమంత్రికి అందజేశారు.

ఆప్కాబ్ ఛైర్మన్ శ్రీ పి. వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన స్వర్ణోత్సవ సభలో సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీమతి డి.కె. అరుణ, మంత్రులు శ్రీ పితాని సత్యనారాయణ, నాబార్డ్ ఛైర్మన్ డాక్టర్ ప్రకాశ్ బక్షీ, ఆప్కాబ్ ఎం.డి. శ్రీ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

– రాజఫణి వి.

శ్రీగణేశ స్తుతి

తొలిపూజ నందుకో దేవ ! విఘ్నేశ్వరా !
విఘ్నాలు తొలగించి విజయమిమ్ము
కరిరాజ వదన ! శ్రీ గిరిజా తనందనా !
కావు మమ్మెప్పుడు కరుణతోడ
పిల్లలు, పెద్దలు ఎల్లరు చేతురు
భక్తి శ్రద్ధల తోడ ప్రార్థనమ్ము
కుడుములు, యుండ్రాళ్ళు గొప్పైన దినుసులు
కోరి నీ కోసమై కూర్చినాము

తల్లిదండ్రులకు ప్రదక్షిణమును చేసి
వరగణాధిపుడవై వరలినావు

నీదుకరుణ కలుగు వారు నిపుణమతులు
ఆదరించుము సర్వదా మోదమునను
విద్య వినయమ్ము విజయమ్ము విరివిగాను
వరముగా యిచ్చి బ్రోవుమా వరగణేశ !

– కె.ఎస్. ఆచార్యులు

సెప్టెంబర్ 1 నుంచి రేషన్ సరుకుల పంపిణీ

'అమ్మహస్తం', 'జాతీయ ఆహార భద్రత' పథకాలపై రాష్ట్ర సచివాలయంలో జులై 25న ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష జరిపి పలుకీలక నిర్ణయాలు గైకొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "జాతీయ ఆహార భద్రతా పథకాన్ని ప్రజలందరికీ ప్రయోజనం కలిగే రీతిలో అమలు చేస్తాం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకంలో మొత్తం 7 కోట్ల 64 లక్షల మంది లబ్ధిదారులకు సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ అందుతుంది. తెల్లరేషన్ కార్డులున్న ప్రతీ ఒక్కరికీ ఇక నుంచి 4 కిలోల బియ్యానికి బదులుగా 5 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్‌ను పెంచాలని నిర్ణయించాం" అని తెలిపారు.

"జాతీయ ఆహార భద్రత పథకానికి కావాల్సిన అదనపు బియ్యాన్ని రాష్ట్రంలోనే సేకరించేందుకు భారత ఆహార సంస్థ అధికారులతో చర్చించి నిర్ణయిస్తే రైతులకు లాభదాయకమైన ధర లభిస్తుంది" అని సి.ఎం అన్నారు.

పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.కె. మహంతి, పౌర సరఫరాల కమిషనర్ శ్రీ సునీల్ శర్మ, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ వి. భాస్కర్, ఇతర ఉన్నతాధికార్లు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

పరిశ్రమలు స్థాపించని భూములు వెనక్కి...

"పెట్టుబడులు పెట్టి కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతంగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలి. దేశంలో మన రాష్ట్రం పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడంలో ముందుండాలి. ఇటీవలికాలంలో అమలు చేస్తున్న సంస్కరణలతో ఎ.పి.ఐ.ఐ.సి.లో పారదర్శకంగా భూకేటాయింపులు జరుగుతున్నాయి" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రశంసించారు.

రాష్ట్ర సచివాలయంలో ఎ.పి.ఐ.ఐ.సి. ప్రాజెక్టుల, భాగస్వామ్య సదస్సులో ఎం.వో.యులు కుదిరిన పరిశ్రమల స్థితిగతులపై సమీక్షిస్తూ సి.ఎం.... "పరిశ్రమల స్థాపనలో జాప్యం చేస్తున్న సంస్థల నుంచి భూముల్ని వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలి" అని ఆదేశించారు.

వెంటనే అధికారులు స్పందించి మాట్లాడుతూ, భూముల వినియోగంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ఇంతవరకూ 75 సంస్థల నుంచి 3,500 ఎకరాల భూమిని సంవత్సరంలోగా స్వాధీనం చేసుకున్నామని సి.ఎం.కి చెప్పారు. దానితో సి.ఎం. జోక్యం చేసుకుని "అలాంటి చర్యలను కొనసాగించాలి" అని అధికారులకు ఆదేశించారు.

భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ జె. గీతారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.కె. మహంతి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ప్రదీప్ చంద్ర, ఎ.పి.ఐ.ఐ.సి.ఎం.డి. శ్రీ జయేష్ రంజన్, ఆర్థిక ఇంధన ఉన్నతవిద్యా శాఖల ముఖ్య కార్యదర్శులు తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

పుష్కలంగా జలం - పొలాల్లో కోలాహలం

రాష్ట్రంలో వరదల పరిస్థితి, రిజర్వాయర్లలో నీటి నిల్వల స్థితిపై హైదరాబాద్‌లోని సి.ఎం. క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ఆగస్టు 7న ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... "శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో నీటి నిల్వలు పూర్తి స్థాయికి చేరుకోవడం, వ్యవసాయ పనులు మరుగ్గా సాగుతుండడం సంతోషదాయకం. వివిధ రిజర్వాయర్లలో నీటి మట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి కాలువలకు నీటిని విడుదల చేయాలి. ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలి" అని అధికారులను ఆదేశించారు.

ఇంతవరకు భారీ వర్షాలకు రాష్ట్రంలో 22 వేల 413 ఇళ్లు దెబ్బ తినగా, 8 జిల్లాల్లో 73,098 హెక్టార్లలో పంట నష్టమైందనీ, 541 చిన్న నీటి చెరువులకు గండ్లు పడ్డాయనీ అధికారులు సి.ఎం. చెప్పారు. చాలా చోట్ల ఆర్.బి. రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు, మున్సిపల్ రోడ్లు పాడయ్యాయనీ, 7 జిల్లాల్లో ఇంత వరకూ 158 పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసి, 48,735 మందికి పునరావాసం కల్పించడమైందనీ అధికారులు సి.ఎం. కి తెలిపారు.

సి.ఎం. మాట్లాడుతూ, "ఆరు జిల్లాల్లో సహాయ పునరావాస చర్యలను పర్యవేక్షించేందుకు సీనియర్ ఐ.ఎ.ఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. ఈ జిల్లాల్లో అవసరమైన ప్రాంతాలకు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను తరలించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.డి.ఆర్.ఎఫ్ కు లేఖ రాశారు" అని పేర్కొన్నారు.

దెబ్బతిన్న రైతులకు విత్తనాలు ఇవ్వండి

"రుతుపవనాల ప్రభావంతో మన రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి. పంటలు దెబ్బతిన్నందున ప్రాంతాల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకొనేందుకు వీలుగా విత్తనాలు పంపిణీ చేయాలి. అవసరమైన చోట్ల పునరావాస కేంద్రాలను, సహాయక చర్యలను కొనసాగించాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్‌లో సి.ఎం. క్యాంపు కార్యాలయంలో భారీ వర్షాలు, రిజర్వాయర్లకు వచ్చి చేరుతున్న నీటి ప్రవాహం, సహాయక చర్యలపై ఆగస్టు రెండవ తేదీన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. బాధితులున్న పల్లె ప్రాంతాలకు వైద్యులను, ఔషధాలను పంపాలి" అని అధికారులకు సూచించారు.

అధికారులు మాట్లాడుతూ, ఏడు జిల్లాల్లో ప్రత్యేక సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, 58 వేల 779 మందికి ఆశ్రయం కల్పించినట్లు సి.ఎం.కి చెప్పారు. మొత్తం 19 వేల 764 గృహాలు దెబ్బతినగా, 60 వేల 466 హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సి.ఎం.కి. వివరించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె. మహంతి, సి.ఎం.వో. లోని ఇతర అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

అన్ని రకాల పౌర సేవలకూ ప్రత్యామ్నాయం

అత్యవసర సేవల నిర్వహణ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయంలో ఆగస్టు 13వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. అందులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఎ.పి.ఎన్జీవోలు సమ్మె చేస్తున్న దృష్ట్యా నీటి సరఫరా, విద్యుత్తు, వైద్య సేవలు, రవాణా, పౌరసరఫరాల శాఖలలో పనుల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. ముఖ్యంగా తిరుపతి వెళ్లే భక్తుల కోసం అన్ని సౌకర్యాలూ మామూలుగా లభించేలా చూడాలి" అని సంబంధిత అధికారులను ఆదేశించారు.

"పారిశుధ్యం, రహదారుల పరిశుభ్రత వంటి సేవలకు ఆటంకం

సైనికుల ఆరాంఘర్ ప్రారంభం

సుమారు రూ. 2 కోట్ల 67 లక్షల ఖర్చుతో హైదరాబాద్‌లోని సోమాజిగూడలో నిర్మించిన సైనిక విశ్రాంతి మందిరం (ఆరాంఘర్) భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ఆగస్టు 15వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న పలువురు మాజీ సైనికులను ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు. మరణించిన సైనికుల కుటుంబాలలోని మహిళలకు సి.ఎం. కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

దీన్ని పురస్కరించుకుని సి.ఎం. శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... "స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాజీ సైనికులను కలుసుకోవడం, సన్మానించడం సంతోషదాయకం. దేశ రక్షణ, భద్రత కోసం అహరహం కృషి చేస్తున్న సైనికులు, మాజీ సైనికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. మాజీ సైనికుల భావి జీవితానికి దోహద పడేలా వృత్తి శిక్షణా కార్యక్రమాలు ఇప్పిస్తాం. వారి అభివృద్ధికి ఎవరైనా సలహాలు, సూచనలు ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు శ్రీ దానం నాగేందర్, శ్రీ ఉత్తమ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె. మహంతి, సైనిక బోర్డు కార్యదర్శి శ్రీ రోహ్తాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

☆

కలగకూడదు. ఆర్టీసీ బస్సులను అన్ని రూట్లలో నడిచేలా చర్యలు తీసుకోవాలి. ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా చేయాలి. అన్ని కోణాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ సరైన నిర్ణయాలు గైకొనాలి" అని సి.ఎం. అధికారులను సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.కె. మహంతి, ఆర్టీసీ ఎం.డి. శ్రీ ఎ.కె. ఖాన్, వైద్య, ఇంధన శాఖల ముఖ్య కార్యదర్శులు, ఇతర కార్యదర్శులు ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఖరీఫ్ రుణాలు వేగంగా ఇవ్వాలి

"ఖరీఫ్ సీజన్ మొదలైంది. రైతులకు వేగంగా పంట రుణాలిచ్చి నిరుటి లక్ష్యాలను అధిగమించాలి. ఈ ఏడాది రూ. 67వేల 224 కోట్లు లక్ష్యం కాగా ఇంతవరకు రూ. 13వేల 51 కోట్లు వ్యవసాయ రుణాలు అందజేయడం జరిగింది" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బ్యాంకర్లకు సూచించారు.

రాష్ట్ర సచివాలయంలో జూలై 25న ఖరీఫ్ 2013కు సంబంధించి జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... వడ్డీలేని రుణాల పథకం కింద అప్పు తీసుకున్న రైతులు తిరిగి బకాయిలు చెల్లించేందుకు గడువును సీజన్ వారీగా కాక ఒక ఏడాది ఉండేలా విధించాలి" అని బ్యాంకర్లను ఆదేశించాలని కోరారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.కె. మహంతి, వ్యవసాయ ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

అన్ని మార్కెట్లపై సమీక్షించాలి

"సమ్మెలో పాల్గొంటున్న ఎ.పి.ఎన్జీవోల సంఘాలతో చర్చించి వారిలోని అపోహలను తొలగించాలి. తిరుమలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ సేవలు పునరుద్ధరించాలి. భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగుల సమ్మెపై ఆగస్టు 14వ తేదీన జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "జంట నగరాల పరిధిలో అన్ని రకాల మార్కెట్లకు వచ్చే సరుకుల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలను తీర్చేందుకు సిద్ధంగా ఉండాలి" అని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె. మహంతి, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కలలు' తీరేలా ఊరూరూ పర్యటిస్తా

"ఎస్సీ,ఎస్టీల కలలు నెరవేరేందుకు 'ఇందిరమ్మ కలలు' కార్యక్రమం చక్కగా దోహదపడుతుంది. వారు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి. ఈ దృష్ట్యా ఎస్సీ, ఎస్టీల కోసం గృహనిర్మాణానికి రూ. 1390 కోట్లు, విద్యార్థుల హాస్టళ్లకు రూ. 1785 కోట్లు, తాగునీటికి రూ. 200 కోట్లు ఖర్చు చేయనున్నాం. అంతేకాక, వీటి పనులలో నాణ్యత కోసం, ప్రజలు కోరిన మేరకు నేను రాష్ట్ర పర్యటన చేయ సంకల్పించాను" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు.

రాష్ట్ర సచివాలయంలో ఆగస్టు 17న 'ఇందిరమ్మ కలలు'. ఎస్సీ, ఎస్టీల ఉపప్రణాళికపై విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఇళ్లు, హాస్టళ్లు, తాగునీటి వసతి ఏర్పాట్లు వేగంగా జరగాలి. ఈ పనులపై ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి, రోజు వారీ నివేదికను ఫొటోలతో సహా వెబ్‌సైట్‌లో ఉంచాలి. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోనే గృహ నిర్మాణానికయ్యే విద్యుత్తులో యాభై యూనిట్ల వరకు ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది" అని సూచించారు.

"ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కాంక్రీటు స్లాబ్ వాడాలి. జి.ఐ. షీట్లు ఉపయోగించవద్దు. గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్మిత కేంద్రాల సంఖ్య పెంచాలి. గ్రామీణ ఉపాధి పథకం కింద రూ. 878 కోట్లతో జరుగుతున్న సి.సి.రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలి" అని ముఖ్యమంత్రి మంత్రులను ఆదేశించారు.

గిరిజన ప్రాంతాల్లో కోటీ 15 లక్షల గృహాలు, ఎస్సీ, ప్రాంతాల్లో 2 కోట్ల 35 లక్షల గృహాల నిర్మాణాన్ని వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలి. అందులో భూమి కొనుగోలు ఖర్చును రూ. 5 లక్షలకు పెంచి, రూ. 2 లక్షలు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించాం. మిగిలిన మొత్తాన్ని స్త్రీ నిధి లేదా ఇతర బ్యాంకుల నుంచి రుణంగా మంజూరు చేయిస్తాం. దీనితో పాటు ఇందిర జలప్రభ పథకం కింద ఎస్సీ ఎస్టీల కోసం పదివేల బోర్లకు వెంటనే కరెంట్ కనెక్షన్ ఇవ్వాలి" అని సి.ఎం. అధికారులను ఆదేశించారు.

సి.ఎం.తో పాటు మంత్రులు శ్రీయుతులు పితాని సత్యనారాయణ, బాలరాజు, మాణిక్యవరప్రసాద్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె. మహంతి, ఇతర కార్యదర్శులు, కమీషనర్లు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

☆

దేనికెంత ప్రాధాన్యం?!

వృత్తికి బాగా అంకితమైపోయి పనిచేసే వాళ్ళకి అకారణంగా తాము ఏదో వేదనకి, నైరాశ్యానికి గురవుతున్న భావాలు కలుగుతుంటాయి. కారణం తెలీదు. కాని, మానసిక వ్యాకులత మాత్రం పెరిగిపోతూ వుంటుంది.

సోమరితనం ఎంత ప్రమాదమో, మితిమీరిన పని కూడా అంతే బాధాకరం. జీవితం ఒక అద్భుత అవకాశం. ప్రపంచం ఎన్నో సాధనావకాశాల మయం. ఈ జీవితాన్ని సద్వినియోగం చేసుకోవడం ఒక కళ, ఒక సార్థక్యం.

మన సమస్యలు - మహా పరిష్కారాలు

సామవేదం షణ్ముఖ శర్మ

అయితే దేనికెంత ప్రాధాన్యమివ్వాలన్న అంశంపైననే జీవిత చరితార్థత ఆధారపడి ఉంది. కొందరు తమ వృత్తిలోనో, సంపాదనలోనో తల మునకలై మిగిలిన అన్ని అంశాలనీ వెనక్కి నెడతారు. ఆర్థికంగానో, వృత్తిపరంగానో విజయవంతమైన వ్యక్తిగా సమాజంలో గుర్తింపును పొందుతారు.

కానీ ఏదో ఒక దశలో తీవ్రమైన నిరాశ, వేదన వారికి తారసపడక తప్పదు. దానికి కారణం - ఇతర ప్రాధాన్యాన్ని తృణీకరించడమే. అనేక కోణాలలో జీవితానికి న్యాయం చేయగలిగినప్పుడు విజయవంతమైన, సంపూర్ణమైన జీవితం సాధ్యమౌతుంది.

వృత్తిని వ్యసనంగా (Workholic) భావించే వారు తమ కుటుంబ సంబంధాలకి న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. కేవలం డబ్బులు అందిస్తున్నాను కనుక వారి దారిన వారే బతుకుతారు అనుకుంటూ - భార్యాబిడ్డల్ని పట్టించుకోకపోవడం వల్ల - వారి ప్రేమకి దూరం కావడం, సానుభూతి కొరవడడం ప్రధాన సమస్యలుగా మిగులుతాయి. అంతేకాదు- వారికి కూడా మానసిక సమస్యలు కలగడం, పిల్లల ఆలోచనా ధోరణిలో, వ్యక్తిత్వ నిర్మాణంలో అవకతవకలు ఏర్పడడం సంభవిస్తాయి.

మానవ జీవలక్షణంలో ఎన్నో అవసరాలు ఉంటాయి. అవన్నీ కూడా 'ఒకేవైపు ఒరిగిపోవడం' అనే ధోరణి వలన, దెబ్బతిని ఉనికికి ప్రమాదం కలిగిస్తాయి.

కొందరు శక్తిమంతమైన యవ్వనకాలాన్ని దినారాత్రులు తీరిక లేకుండా కేవలం వృత్తిలో, ఆర్థిక సముపార్జనలో లీనమై- శరీరారోగ్య స్థితి కూడా పట్టించుకోరు. అది ఆయువును కూడా దెబ్బతీసే అధివ్యాధులకు లోను చేస్తుంది. జీవితాన్ని కోల్పోవడం కంటే తీవ్ర నష్టం ఏముంటుంది?

లోకం తీరు చాలా చిత్రం. ఏ గుర్తింపు కోసం, ఏ హోదా కోసం మనం అన్నిటినీ పణం పెడుతున్నామో- అవి నిలుస్తాయని కూడా చెప్పలేము. హఠాత్తుగా మనని మించిన వారు రంగంలోకి రావడమో, మనపై ప్రజలకి విసుగు జనించడమో జరగవచ్చు. అప్పుడు మన శ్రమంతా వ్యర్థమయ్యిందా అనిపిస్తుంది. ఒకప్పుడు చుట్టూ తిరిగి భజన చేసినవారే, తెగనాడి నవ్వులపాలు చేయగలరు. అలాంటి లోకంలో మెప్పుకోసం మనదైన జీవశక్తిని వ్యర్థం చేయడం అవివేకం.

మనలో మానసిక నిబ్బరాన్ని, నిర్మల భావాలను పెంచే ధార్మిక సాధనాలకు కొంతకాలం వినియోగించి, కొంతకాలాన్ని వృత్తికీ, అర్జనకీ కేటాయించి, మనపై ఆధారపడ్డ మనవారిపై శ్రద్ధకి కొంతసమయాన్ని నిర్దేశించి, మన వ్యాయామ, వినోదాలకు, విజ్ఞానతత్త్వ జ్ఞాన సముపార్జనకు మరికొంత కాలాన్ని వెచ్చించడం జీవితాన్ని తీర్చి దిద్దుకోవలసిన ప్రణాళిక.

అర్థకామ సంపాదనతో పాటు ధర్మ, మోక్షాలను కూడా పురుషార్థాలుగా పెట్టిన మన ఋషులు ఏర్పరచిన జీవిత పద్ధతి దీర్ఘాయుష్మంతమైన బ్రతుకును పండిస్తుంది.

అంతేకాదు - ఒకే విషయంపై తన శక్తియుక్తులను కేటాయించేవాడు తాత్కాలికంగా విజయం సాధించినా కొంతకాలానికి వాటిని కోల్పోయే ప్రమాదం ఉంది.

అలాకాక మిగిలిన ప్రాధాన్యాలను కూడా గుర్తించి తగిన విధంగా అన్నిటికీ న్యాయం చేయగలిగిన వాడు ప్రతి రంగంలోను ఎక్కువ కాలం స్థిరంగా నిలబడగలడు.

మహాపురుషుల జీవితాలను పరిశీలించినా ఈ విషయం స్పష్టమౌతుంది. దేనికెంత ప్రాధాన్యమివ్వాలో తెలిసి జీవితమనే సంపదను వినియోగించుకున్న పూర్ణ వ్యక్తిత్వాలు గృహస్థ జీవితంలోని ఋషులలోను, చక్రవర్తులలోను ప్రత్యక్షం చేస్తూ మన ధార్మిక గ్రంథాలు ప్రబోధించారు.

అతి మానంతో దుర్యోధనుడు, అతిదానంతో బలి, అతి సంపదాన్నతో రాక్షసులు 'ధర్మ'మనే మితిని 'అతి' క్రమించి దెబ్బతిన్నారు. దేనికెంత ప్రాధాన్యమివ్వాలన్న దానికే మన శాస్త్రం 'ధర్మం' అని పేరుపెట్టింది. ఇదో చక్కని 'రెగ్యులేటర్'. దేనినీ నిరసించి నిర్మూలించనక్కర్లేదు, నీకున్న స్థితిగతులు, బాధ్యతలు విస్మరించకుండా జీవితాన్ని తీర్చిదిద్దుకునే పద్ధతి 'ధర్మం'. ఇదే నియంత్రణా సరళి. దీనితో మిగిలిన మూడు పురుషార్థాలు సులభంగా సాధించగలవు.

తల్లిదండ్రులపైన, భార్యా బిడ్డలపైన, సమాజం పట్ల, వృత్తి వ్యాపారాల విషయంలో... ఎంత మేరకు అంకితం కావాలో శాస్త్రాలే చక్కగా నిర్దేశించాయి. ధన వినియోగమే కాదు, శక్తి వినియోగంలోనూ ప్రణాళిక, ఆదాయ వ్యయసరళి అవసరం. సోమరిగా సమయాన్ని వ్యర్థం చేయక, కాలాన్ని నిర్ణయించి జీవించే విధానాలకు స్వాగతం.

☆

అక్కడ ఇప్పటికీ వివేకానందుడి ప్రభావం...

1893 సెప్టెంబరు నుంచి అమెరికాలో తాను చేస్తూ వచ్చిన అనేక ప్రసంగాల ద్వారా స్వామి వివేకానంద అమెరికా సమాజం మీద కలిగించిన ప్రభావం ఎంత?

ఎంత అంటే, 'ఇంత' అని కొలవలేనంత- అని పెన్సిల్వేనియా ప్రొఫెసర్ జెఫ్రీ డి.లాంగ్ వ్యాఖ్యానిస్తున్నారు.

1893 సెప్టెంబర్ 11 నుంచి చికాగోలోని సర్వమత మహాసభలో వివేకానందుడు చేసిన ప్రసంగాలలో అమెరికా మహిళల్ని బాగా ఆకట్టుకున్న అంశాలలో ఒకటి : "పురుషులు, మహిళలూ సమానులే. ఒకరికన్నా ఇంకొకరు తక్కువా కాదు, ఎక్కువా కాదు, ఎందుకంటే భగవంతుడు ఇద్దరిలోను సమానంగానే వుంటాడు."

ఇలా పాశ్చాత్య సమాజాన్ని ప్రభావితం చేసిన (వివేకానందుడి ప్రసంగాల్లోని) అనేక అంశాలు అప్పటికీ, ఇప్పటికీ వివేకానందుణ్ణి అంతర్జాతీయ వేదాంత ప్రముఖులలో ఒకడిగా నిలబెట్టాయి అంటారు జెఫ్రీ.

1893లో షికాగోలో జరిగిన 'ప్రపంచ సర్వమత మహాసభ' దృశ్యం (వృత్తంలోపల వివేకానందుడి చిత్రం)

సెప్టెంబర్ 11, 1893 ...

ఆ రోజు షికాగో విశ్వమత సభావేదిక మీద నిలబడిన వివేకానందుడు కేవలం యతికాడు. కాషాయాంబర ధారియైన మామూలు సన్యాసి కాదు. వెయ్యేళ్ళ భారతీయ సామాజిక సంఘర్షణలను, పరమతాలతో భారతీయులు ఎదుర్కొన్న సంక్షోభాలను అర్థం చేసుకున్నవాడు. ఆ చరిత్రలోని సారాన్ని, దాని తాత్త్వికతను ఆకళింపు చేసుకున్న జ్ఞాన సంపన్నుడు.

తన మతంలోని చీకటికోణాల మీద వెలుగు బావుటాలతో దాడి చేసిన విప్లవకారుడు. వలస పాలనలో భారతీయుల దుస్థితిని చారిత్రక దృష్టితో అంచనా వేసినా, వాస్తవికతతో అర్థం చేసుకున్న ద్రష్ట.

ఒక దీక్షతో, అనమాన త్యాగాలతో, శతాబ్దాలుగా కాపాడుకుంటూ వచ్చిన సనాతన ధర్మం... శుష్క వాదం, మూఢత్వం కాదని... ఆ ధర్మం సశాస్త్రీయమని రుజువులతో తీర్మానించుకున్న చింతనాపరుడు.

పరపీడన భారత ఉపఖండంలోని ప్రజల శరీరాన్నే కాదు, మనస్సునీ శిథిలం చేసింది. వారిలోని సృజననీ, నిర్మాణాత్మక ఆలోచనా శక్తినీ పరాయిపాలన ధ్వంసించింది. ఈ దుస్థితి నుంచి భారతీయ ఆత్మను తట్టి లేపడానికి కాలం పంపించిన మహనీయుడే వివేకానందుడు.

షికాగో విశ్వమత మహాసభలు 17 రోజులు జరిగాయి. అందులో వివేకానందుడు సెప్టెంబర్ 11,15,19,20,26,27 తేదీలలో ప్రసంగించారు. తొలి సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ఆయన చేసిన సంబోధన- "సోదర సోదరీమణులారా!" ఆ ప్రాంగణాన్ని పులకింప చేసింది. కానీ భారతీయుడికి అది నిత్యజీవితంలో వినిపించే పిలుపే. ఆరు ప్రసంగాలలో వివేకానందుడు ఆవిష్కరించిన అంశాలు పాశ్చాత్య సమాజాన్ని కదిలించి కళ్ళు తెరిచేటట్లు చేశాయి.

భారతీయ చింతన, విజ్ఞాన శాస్త్రం, సమాజంలో అంతరాలు-వాటి దుష్ఫలితాలు, విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యం, అదే సమయంలో హైందవ ధర్మానికి సంబంధించిన కొన్ని అనుభూతులను తర్కించడంలో దానికి ఉన్న పరిధులూ, ప్రపంచ ప్రఖ్యాత మతాలూ, విశ్వాసాలూ, హైందవ ధర్మం విషయంలో పెంచుకున్న అహేతుక ధోరణులను స్వామి స్థిత ప్రజ్ఞతతో వివరించిన తీరు చారిత్రాత్మకమైనది. అందుకే భారతీయ సమాజానికి అప్పటికీ, ఇప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి ఉంది.

భారతీయత మన జీవన విధానంలో కనిపించడం, భారతీయ భాషలు మన నాలుకల మీద వినిపించడం అవమానంగా భావిస్తున్న రోజులలో వివేకానందుడు "సహనాన్ని, సర్వమత సత్యత్వాన్ని లోకానికి బోధించిన సనాతన ధర్మం నా ధర్మమని గర్విస్తున్నాను. సర్వమత సహనాన్నే కాక, సర్వమతాలూ సత్యాలనే మేం విశ్వసిస్తాం" అనగలిగారు.

ఈ వ్యాఖ్యలు ఆయన తొలిరోజు ప్రసంగంలోనివే.

అసలు ఒక మతం సర్వోన్నతమైనది, ఒక ధర్మం ఉత్కృష్టమైనది, మరొక జీవన విధానం మౌఢ్యానికి ఆలవాలమైనది- అని మనిషి ఎందుకు భావిస్తాడు?

అందుకు కారణం ఆత్మన్యూనత, సంకుచితత్వం. సెప్టెంబర్ 15న ఇచ్చిన ఉపన్యాసంలో బావిలోని కప్పకూ, సముద్రంలో నుంచి వచ్చిన కప్పకూ మధ్య జరిగిన సంభాషణల ద్వారా వివేకానందుడు ఈ అంశాన్ని వివరిస్తారు. భారతదేశాన్ని, హిందూ ధర్మాన్ని చాలామంది పాశ్చాత్యులు చిన్న చూపు చూస్తూ, దాని హృదయ వైశాల్యాన్ని గమనించలేక పోయారని స్వామి వివరించారు.

ప్రధాన స్రవంతి ఆలోచనా ధోరణులను ప్రశ్నించి, ఆగ్రహానికి గురైన సమూహాలను భారతదేశం అక్కున చేర్చుకున్న సంగతిని చాలా మంది విస్మరిస్తున్నారన్నారు. క్రైస్తవం నుంచి, ఇస్లాం నుంచి కూడా విభేదించి భారతదేశం చేరుకున్న వారిని ఆదరించడం ఒక చారిత్రక వాస్తవం.

మూఢ విశ్వాసాలు మానవుడికి ప్రబల శత్రువులని వివేకానందుడి నిశ్చితాభిప్రాయం. మనిషి దుస్థితికీ, దరిద్ర నారాయణుల పరిస్థితికి కారణం పూర్వజన్మల్లో వారు చేసుకున్న పాప ఫలితాలని తీర్మానించడాన్ని ఆ మహామనిషి తీవ్రంగా ఖండించారు.

"క్రైస్తవులు పాపులు అని భావించడానికి కూడా మా మతం అంగీకరించదు" అని చెప్పగలిగారు. ఆర్ష ధర్మం మీద తొలి తిరుగుబాటు బౌద్ధం. ఈ చారిత్రక వాస్తవాన్ని గుర్తిస్తూనే బౌద్ధం కారణంగా హిందూమతం చైతన్యవంతం అయిందని చెప్పగలగడం ఆయన ఔదార్యానికి నిదర్శనం.

మతం మారితే సద్గతులు లభిస్తాయన్న నమ్మకం ఎంత నిర్హేతుకమో కూడా స్వామి సుస్పష్టంగా ప్రకటించారు.

నానా దిశలకూ ప్రసరించే ఈ విభిన్న మార్గాలన్నీ కలిసే కేంద్రస్థానం ఏదనేదే ఇప్పుడు తలెత్తే ప్రశ్న. అద్యంతమూ పరస్పర విరుద్ధాలుగా తోచే వీటన్నింటికీ సమానాధారభూతమైన స్థానం ఏది? "ఇదే నేను జవాబు చెప్పడానికి ప్రయత్నించే ప్రశ్న" అని వివేకానందుడు తన జీవిత ధ్యేయాన్ని ఆవిష్కరించారు. ఆ ఆశయం కోసమే అన్వేషించారు.

భారతీయ సమాజం ఒక సంఘర్షణల వేదిక ఆ సంఘర్షణల మధ్య సమన్వయం సాధించే కృషిలో ఎవరినీ నొప్పించకుండా, తగ్గించకుండా సమాజాన్ని పునరుజ్జీవనం చేసిన మహనీయుడు వివేకానందుడు. సమాజానికీ, సన్యాసికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని ఆవిష్కరిస్తూ వచ్చిన శంకర భగవత్పాదులు, విద్యారణ్యులు, సమర్థ రామదాసు వంటి వారి ఆలోచనా ధోరణికి కొనసాగింపే వివేకానందుడి జీవితం. ఆశయం.

– ఆరెపాటి వెంకట నారాయణ రావు

95055 55413

స్వామి వివేకానంద 150వ జయంత్యుత్సవాల సందర్భంగా 120 ఏళ్ళ క్రితం నాటి ఆయన ప్రసంగం గురించి . . .

బి.ఆర్.జి.ఎఫ్. పథకానికి సోషల్ ఆడిట్ వర్తింపు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్‌ఫండ్ (బి.ఆర్.జి.ఎఫ్.) పథకానికి 'సామాజిక తనిఖీ' (సోషల్ ఆడిట్) ని వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా జులై 30వ తేదీన ఉత్తర్వులు (జీ.వో.ఎం.ఎస్. నం 368) జారీ చేస్తూ ప్రతీ ఆరు నెలలకు ఒకసారి సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది.

మన రాష్ట్రంలో గుర్తించిన 13 జిల్లాలు, 70 పురపాలక సంఘాల్లో ఈ.బి.ఆర్.జి.ఎఫ్. పథకం అమలవుతోందని జీవోలో వివరించింది. బి.ఆర్.జి.ఎఫ్. పథకం కోసం మంజూరయ్యే నిధులతో ఆయా జిల్లాలు, పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయని జీవోలో తెలిపింది. ఈ సామాజిక తనిఖీల నిర్వహణకు ఆడిటర్లను గుర్తించి, తగిన శిక్షణ ఇవ్వనున్నట్లు జీవోలో పేర్కొంది. జిల్లా బి.ఆర్.బి.ఎఫ్. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని జీవోలో పేర్కొంది. ☆

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (PTS.III) DEPARTMENT

G.O.Ms.No. 368 **Dated: 30th July 2013**

O R D E R :

The following Notification shall be published in an extra ordinary issue of the A.P. Gazette.

NOTIFICATION

The Backward Regions Grant Fund Programme Guidelines issued by the Government of India have included "Social Audit" as an integral part of implementing the Backward Regions Grant Fund Scheme. In Para 4.15 of the "BRGF Programme Guidelines", the Government of India stipulated that clear guidelines on Social Audit by Gram or Ward Sabhas in rural areas and Area Sabhas and Ward Committees in urban areas have to be issued by the State. The BRGF Scheme in AP is currently being implemented in 13 identified districts and 70 Urban Local Bodies.

Accordingly, the following "Guidelines on Social Audit" are hereby issued enabling the Panchayat Raj Institutions to implement the Backward Regions Grant Fund Scheme to assess performance of the Scheme; identify and resolve gaps in implementation; ensuring accountability and participation of all the stakeholders in implementation of the Backward Regions Grant Fund Scheme.

ఈ పోస్టులు మహిళలకే రిజర్వ్‌డ్

స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని కొన్ని పోస్టుల్లో కేవలం మహిళలనే నేరుగా నియమించేలా సర్వీసు నిబంధనలను మార్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆగస్టు ఒకటో తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.18) జారీ చేసింది.

స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు చెందిన సర్వీసు నిబంధనలు 4లో కొన్ని మార్పులు చేసి 2014 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు జీవోలో వివరించింది. స్త్రీ, శిశు సంక్షేమ అధికారి ఐ.సి.డి.ఎస్.లోని చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ అడిషనల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, గోడౌన్ల విభాగం మేనేజర్ పోస్టుల్లో నేరుగా మహిళలనే నియమించేలా రిజర్వేషన్ కల్పించినట్లు జీవోలో స్పష్టం చేసింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

GOVERNMENT OF ANDHRA PRADESH

DEPT. FOR WOMEN, CHILDREN, DISABLED & SENIOR CITIZENS (ESTT.-A1)

G.O.Ms.No.18 **Dated: 1st August 2013**

O R D E R :

In the G.O. 1st read above, the Andhra Pradesh Women Development and Child Welfare Service Rules were issued. As per rule - 4 of these rules, " the rule of special representation as enumerated in rule 22 read with Sub - rule (3) of Rule 22 - A of the Andhra Pradesh State and Subordinate Service Rules shall apply to appointments to be made for the posts for which there is provision for Direct Recruitment. The post meant for Direct Recruitment one reserved exclusively being filled by women in terms of Sub - Rule (3) of Rule - 22 A of the A.P. State and Subordinate Service Rules " and thus it is provided for filling up of the posts in the Women Development & Child Welfare Department, under direct recruitment by women only. The Andhra Pradesh Administrative Tribunal in O.A.No.750 of 2013 and batch cases passed orders dated 14-03-2013, for interim suspension of the Notification No 25/2012, dated 29-12-2012 issued by the APPSC for recruitment of

పది జిల్లాల్లో 97 'వాటర్‌షెడ్' పథకాలు

రాష్ట్రంలోని పది జిల్లాలకు 97 మెగా వాటర్‌షెడ్ ప్రాజెక్టులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు వెలువరించింది. ఇందుకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి అగస్టు ఒకటో తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం. 371) జారీ చేస్తూ ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనెజ్‌మెంట్ పథకం కింద ఈ పనులు నిర్వహించనున్నట్లు పేర్కొంది.

ఖమ్మం, అదిలాబాద్, వరంగల్, తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, మహబూబ్ నగర్, గుంటూరు జిల్లాల్లో 4 లక్షల 7 వేల 77 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ వాటర్‌షెడ్ కార్యక్రమాలు అమలవుతాయని జీవోలో వివరించింది. ఈ వాటర్‌షెడ్ ప్రాజెక్టుల కోసం మొత్తం రూ.597 కోట్ల 4 లక్షలు ఖర్చు చేయనున్నట్లు జీవోలో తెలిపింది. 2014 మార్చిలోగా ఈ ప్రాజెక్టుల పని సజావుగా పూర్తి కావాలని జీవోలో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఆదేశించింది.

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD.III) DEPARTMENT

G.O.Ms.No. 371 **Dated: 1st August 2013**

ORDER:

In the reference read above, the Department of Land Resources, Government of India has communicated the minutes of the thirty third meeting of the Steering Committee on Integrated Watershed Management Programme(IWMP), held on 18-6-2013, wherein, the GoI, have informed that the proposals submitted by Spl. Commissioner, (Watersheds), Rural Development for sanction of watersheds for the year 2013-2014 to the Committee were cleared by the Steering Committee, for taking up 97 projects covering 4,07,077 ha.

2. Government after careful consideration hereby sanction the 97 Projects (Mega Watersheds) covering an area of 4,07,077 ha., in ten districts of A.P for the year 2013-2014 to the PIAs as shown in the Annexure to this order.

3. For smooth implementation of the programme, the Commissioner,

(సమగ్ర పాఠానికై http://goir.ap.gov.in లో చూడండి) ☆

'చెట్టూ - పట్టా' హక్కుల్లో సవరణలివి....

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 'ఇందిరమ్మ పచ్చతోరణం' కార్యక్రమంతో ప్రభుత్వ మిగులు భూముల్లో ఎస్సీ, ఎస్టీల కోసం 'చెట్టు - పట్టా' లిచ్చే విషయమై మార్గదర్శకాల్లో కొన్ని సవరణలు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది.

ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అగస్టు 2వ తేదీన ఉత్తర్వులు (జీ.వో.ఎం.ఎస్. నం. 373) జారీ చేసింది. మార్చిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో భూమిలేని ఎస్సీ, ఎస్టీలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జీవోలో పేర్కొంది. ఎస్సీ, ఎస్టీల్లో ఎవరికయినా కొంత భూమి ఉండి బోర్ బావులు లేని వారికి 'చెట్టు - పట్టా' ప్రయోజనాలు వర్తిస్తాయని జీవోలో వివరించింది. లబ్ధిదారులు మాత్రం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉండాలని జీవోలో సూచించింది. మార్గదర్శకాల్లో కొత్తగా సవరించిన అంశాలను అందరికీ తెలియజేయాలని జీవోలో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఆదేశించింది.

GOVERNMENT OF ANDHRA PRADESH

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD-II) DEPARTMENT

G.O.Ms. No.373 **Dated: 2nd August 2013**

ORDER:

Vide the G.O. first read above, Government allowed plantation on public lands under the Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme (MGNREGS) and resolved to give heritable but inalienable usufruct rights on such trees to the job card holders and named the programme as "Indiramma Pachcha Thoranam".

2. Government, based on certain representations, issue the following amendments to the eligibility guidelines in partial modification of Para 3 (b) (ii) of the G.O. first read above and replace the para 3 (b) (ii) & (iii) with the following:

3 (b) (ii) The landless SC/ST house-holds, and after exhausting all such households, SC/ST households who are marginal land-holders without any bore-wells, and widow-headed SC/ST households can be beneficiaries under the Programme.

(సమగ్ర పాఠానికై http://goir.ap.gov.in లో చూడండి) ☆

సెల్‌టవర్ల ఏర్పాటులో నూతన మార్గదర్శకాలు

GOVERNMENT OF ANDHRA PRADESH

MUNICIPAL ADMINISTRATION & URBAN DEPARTMENT

G.O.Ms.No. 380 **Dated: 1st August 2013**

ORDER:

In the reference 1st read above Government have issued orders for installation of Ground Based, Rooftop tower shelters and antennas etc.

రాష్ట్రంలో కొత్తగా టెలీకాం (సెల్) టవర్ల ఏర్పాటులో నూతన మార్గదర్శకాలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జీవో రూపంలో విడుదల చేసింది. ఇందుకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ద్వారా ఆగస్టు ఒకటో తేదీన ఉత్తర్వులు (జీవో. ఎం.ఎస్.నం. 380) జారీ చేస్తూ అనుమతి లేని భవనాలపై సెల్ టవర్లు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేసింది..

సెల్‌టవర్ల ఏర్పాటుకు దరఖాస్తు చేయాల్సి ఉంటుందనీ, దరఖాస్తు రుసుంల వివరాలను ఈ విధంగా చెల్లించాల్సి వుంటుందనీ జీవోలో తెలిపింది. అన్ని మున్సిపాలిటీలు, సెలక్షన్, స్పెషల్ గ్రేడుల్లో సెల్‌టవర్ల ఏర్పాటుకు రూ. లక్ష దరఖాస్తు ఫీజు చెల్లించాలి. ఫస్ట్ గ్రేడ్ మున్సిపాల్టీల్లో సెల్ టవర్ ఏర్పాటుకు రూ. 75 వేలు, సెకండ్, థర్డ్ గ్రేడ్ మున్సిపాల్టీల్లో రూ. యాభై వేలు, నగర పంచాయతీలలో సెల్‌టవర్ ఏర్పాటుకు రూ. 30 వేలు దరఖాస్తు ఫీజు చెల్లించాలని జీవోలో వివరించింది.

సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తుతోపాటు సంబంధిత భవన నిర్మాణ ప్లాను, అనుమతి పత్రం, నిర్మాణ పటిష్టత ధ్రువీకరణ పత్రం సమర్పించాలని జీవోలో సూచించింది. భూమి పైన లేదా భవనంపైన ఏర్పాటు చేస్తున్న టవర్ ఎత్తు యాంటెన్నా సామర్థ్యం ఇతర సాంకేతిక వివరాలు దరఖాస్తులో పొందుపరచాలని జీవోలో వివరించింది.

ఐ.ఐ.టీ, ఎన్.ఐ.టీ, సిబీ ఆర్.ఐ. రూర్కీ ఇంజనీరింగ్ కాలేజీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఇంజనీర్లు ధ్రువీకరించిన భవన నిర్మాణ పటిష్ట పత్రాన్ని అందజేయాలనీ అగ్నిమాపక శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుతో జత చేయాలని జీవోలో పేర్కొంది.

అనమతి లభించిన తేదీ నుంచి సంవత్సరంలోగా టవర్ నిర్మించాలనీ, నిర్ణీత గడువులోగా 25 శాతం అదనంగా ఫీజు చెల్లిస్తే మరో ఏడాది పాటు గడువు పొడిగించే అవకాశముంటుందని జీవోలో సూచించింది.

సెల్‌టవర్లకు ఆరెంజి, తెలుపు రంగులు వేయాలనీ, టవర్ చివరి నుంచి అయిదు మీటర్ల వరకూ ఆరెంజ్ రంగు వేయాలనీ, జీవోలో తెలిపింది. చారిత్రక భవనాలు, స్కూళ్లు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ఆస్పత్రులకు నూరు మీటర్ల దూరం లోపల టవర్లు ఏర్పాటు చేయరాదనీ, 15 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించే చిన్న గదిలో పెట్టే జనరేటర్ శబ్ద రహితంగా ఉండాలనీ జీవోలో వివరించింది. భవన నిర్మాణ పటిష్టత సెల్ టవర్, భద్రత, రక్షణ విషయాల్లో యాజమాని / దరఖాస్తుదారుదే పూర్తి బాధ్యత అని జీవోలో హెచ్చరించింది. భారత ఎయిర్ పోర్ట్ అథారిటీ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ నుంచి కూడా నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలని జీవోలో పేర్కొంది. ☆

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

మైనార్టీ దంత, వైద్య కాలేజీల్లో 15శాతం ఎన్.ఆర్.ఐ. కోటా

GOVERNMENT OF ANDHRA PRADESH

HEALTH, MEDICAL & FAMILY WELFARE(E1) DEPARTMENT

G.O.Ms.No.109 **Dated: 23rd July 2013**

ORDER:

In the GO 12th read above, orders have been issued amending the Andhra Pradesh Un-aided Non-Minority Professional Institutions (Regulations of Admissions into Under Graduate Medical and Dental Professional Courses) Rules, 2007 issued in G.O.Ms.No. 136, HM&FW.(E1) Dept., dated 30th April, 2007, and as amended subsequently., providing for 15% quota to the children / wards of bonafide NRIs in MBBS / BDS admissions, dividing the existing 40% Management

రాష్ట్రంలోని అన్ ఎయిడెడ్ మైనారిటీ వృత్తి విద్యా సంస్థలైన మెడికల్, డెంటల్ కాలేజీల్లో సీట్ల కేటాయింపులో ఉన్న నిబంధనలను సవరించి, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో జారీ చేసింది. ఇందుకు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా జూలై 23వ తేదీన ఉత్తర్వులు (జీవో.ఎం.ఎస్. నం. 109) జారీ చేస్తూ అయా కాలేజీల్లో 15 శాతం ఎన్.ఆర్.ఐ. కోటా సీట్లు కేటాయించాలని నిర్ణయించినట్లు పేర్కొంది.

ఎం.బి.బి.ఎస్., బి.డి.ఎస్.కోర్సుల అడ్మిషన్ల కోసం ప్రస్తుతం ఉన్న 40 శాతం మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఉండగా... అందులో 25 శాతం మేనేజ్‌మెంట్ కోటా (బి.1) సీట్లుగాను, మిగిలిన 15 శాతం ఎన్.ఆర్.ఐ. కోటా (బి.2) సీట్లుగాను విభజించినట్లు జీవోలో వివరించింది.

దీనికి సంబంధించిన గజిట్ నోటిఫికేషన్‌ను జూలై 26న ప్రచురించడం జరిగిందనీ, ఎన్.ఆర్.ఐ. అభ్యర్థులు తమ తమ బోనఫయిడ్ ఇతర ధ్రువీకరణ పత్రాలతో కూడిన అఫిడవిట్‌ను సంబంధిత అధికారి కి సమర్పించాలని జీవోలో సూచించింది. ఎన్.ఆర్.ఐ కోటా కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయించడం జరుగుతుందని జీవోలో స్పష్టం చేసింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

మున్సిపాలిటీల్లో 'విప్లవం'

10 నిమిషాలలో ప్రభుత్వం నుంచి ఏదైనా ధ్రువపత్రం (సర్టిఫికెట్) వస్తుందా!

"వస్తుంది."

అని పురపాలక శాఖ కమీషనర్ డాక్టర్ బి.జనార్ధన రెడ్డి ఇప్పుడు ధీమాగా చెప్తున్నారు.

"124 మున్సిపాలిటీల్లో / కార్పొరేషన్‌లలో మీకు అవసరమైన పుట్టినతేదీ ధృవపత్రం గానీ, మరణదిన ధృవపత్రంగానీ కావాలంటే, ఆయా పట్టణ/నగర 'మీసేవ'లో దరఖాస్తు చేసి చూడండి. 10 నిమిషాలలోపుగా మీరు కోరిన సర్టిఫికెట్ వచ్చి తీరుతుంది" అచంచలమైన విశ్వాసంతో చెబుతారు ఇదే మాటని డాక్టర్ జనార్ధనరెడ్డి.

ఈ రెండు రకాల ధృవపత్రాలే కాదు. నిర్దిష్ట కాలవ్యవధిలో పౌరులు తీసుకోగలవి చాలా వున్నాయి. డాక్టర్ జనార్ధనరెడ్డి చెప్పేదాన్ని బట్టి, రాష్ట్రంలోని మొత్తం 124 మున్సిపల్ సంస్థలలో 23 సేవలు పౌరులకి ఇలా లభిస్తాయి. అలా లభించకపోతే - పౌరుడికి ఆ మున్సిపల్ సంస్థ నుంచి పరిహారం చెల్లించబడుతోంది!

రాష్ట్రపాలనా చరిత్రలో ఇదొక విప్లవాత్మక పరిణామం.

ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి చొరవవల్ల ప్రవేశపెట్టబడుతున్న అనేక అవినీతిరహిత పాలనా విధానాల్లోఒకటైన 'సిటిజన్స్ ఛార్టర్' (పౌర సేవల వాగ్దాన పత్రం) రాష్ట్రంలోని 124 మున్సిపల్ సంస్థలలో గత మే 15 నుంచి అమల్లోకి వచ్చింది.

'సిటిజన్స్ ఛార్టర్' కొత్తది కాదనీ, ఎప్పట్నుంచో దీని గురించి వింటూనే వున్నామనీ చెప్పే వాళ్ళకి తెలియని కొత్త విషయాలు ఇప్పుడు చాలా వున్నాయి.

పుట్టినతేదీ ధృవపత్రం దగ్గర్నుంచి, ఆస్తి పన్నుదారుగా నమోదు, ఆస్తి యాజమాన్యం మార్పు, త్రాగునీటి కుళాయి (నాలా) మంజూరు, వ్యాపారస్థుల లైసెన్సు కొనసాగింపు మంజూరు, చెత్త తొలగింపు, డ్రెయినైజీ క్లీనింగ్ వగైరాలతో పాటు భవన నిర్మాణానికి అనుమతి దాకా మొత్తం 23 సేవల్ని 'సిటిజన్స్ ఛార్టర్' క్రిందకి తీసుకువచ్చారు.

వీటిల్లో అన్ని సేవలూ 10 నిమిషాల్లో లభించేవి కావు. ఉదాహరణకి రికార్డుల్లో ఇది వరకే నమోదయివున్న పుట్టినతేదీ/ మరణదిన ధృవపత్రం కావాలంటే ఆయా మున్సిపల్ కార్యాలయం కౌంటర్‌లో గానీ, 'మీసేవ'లో గాని 10 నిమిషాలలో లభిస్తుంది.

'పుట్టిన శిశువుకి ఒకపేరు పెట్టుకున్నాం. ఆ పేరుతో ధృవపత్రం ఇవ్వండి' అని దరఖాస్తు చేస్తే మాత్రం ఆ పేరుని సదరు ధృవపత్రంలో చేర్చి, ధృవపత్రం జారీ చేయటానికి, లేదా వున్న పేరులో మార్పు చేసి కొత్త ధృవపత్రం జారీ చేయటానికి 'సిటిజన్స్ ఛార్టర్' క్రింద అనుమతించబడిన కాలవ్యవధి 'ఏడు రోజులు'. అదే భవన నిర్మాణం అనుమతి మంజూరుకి పట్టే సమయం 30 రోజులు.

ఇలా ఆయా మున్సిపల్ సంస్థలు అందించగల 23 పౌరసేవల్ని ఆయా కార్యాలయాల దగ్గర ప్రస్ఫుటంగా పౌరులకి కనిపించేలా బోర్డు మీద రాసి పెట్టారు. ఏ సేవకి ఎంత రుసుం చెల్లించాలో, ఏయే పత్రాలను సమర్పించాలో రాశారు. (ఈ వివరాలన్నీ'www.cdma.gov.in' వెబ్ సైట్‌లో కూడా పెట్టారు.) ఉదాహరణకి, వీధిలో త్రాగునీటి సరఫరా గొట్టాలకు చిల్లుపడి, నీరు అకారణంగా రోడ్డుమీద ప్రవహిస్తోందనుకోండి. దీనికి ఒక దరఖాస్తు రాసి 'మీసేవ'లో ఇస్తే చాలు. 24 గంటల్లోగా అది మరమ్మత్తు చేయబడుతుంది.

"వీధిలో చెత్తకుండీ నిండిపోయి పొర్లిపోతోంది, పట్టించుకోండి మహాప్రభో" అని ఒక్క దరఖాస్తుని 'మీ సేవ'లో ఇచ్చామనుకోండి. రెండు రోజుల్లో జరిగిపోతుంది.

...ఇలాంటి వివరాలన్నీ ఆయా మున్సిపల్ కార్యాలయాల గోడల మీద రాసిపెట్టారు.

'సిటిజన్స్ ఛార్టర్' ఎలా అమలు జరుగుతుంది అన్న అంశంపై వివిధ ప్రశ్నలకు డాక్టర్ జనార్ధన్‌రెడ్డి జవాబులు ఎలా వున్నాయంటే...

మున్సిపల్ కార్యాలయంలో గోడమీద ప్రకటించిన విధంగా నిర్దిష్ట కాల వ్యవధిలో పని జరగకపోతే పౌరులు ఏం చేయాలి?

సిటిజన్స్ ఛార్టర్

"ఆ నోటీసు బోర్డులో ఉదహరించిన అధికారి / కమీషనర్ దృష్టికి లేదా రీజినల్ డైరక్టర్ దృష్టికి తీసుకువెళ్ళాలి. ఏ సేవ విషయంలోనయినా నిర్దిష్టకాల పరిమితికి మించి ఎన్ని రోజులు జాప్యం జరుగుతుందో, అన్ని రోజులకీ ఆ పౌరుడికి పరిహారం చెల్లించటం జరుగుతుంది."

ఎంతెంత పరిహారం?

"రెవెన్యూ, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగాలకు చెందిన సేవల విషయంలో రోజుకి రూ. 50, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సేవల విషయంలో రోజుకి రూ. 100 వంతున ఈ పరిహారం చెల్లిస్తారు."

ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇస్తారా?

"కాదు, ఆయా సేవలు అందించటానికి ఎవరు బాధ్యులో ఆ సిబ్బంది/ అధికారి నుంచి వసూలు చేసి పౌరుడికి చెల్లిస్తారు.... ఇలా గత మూడు మాసాల్లో దాదాపు రూ. 72,000 అపరాధ రుసుంగా సిబ్బంది నుంచి వసూలు చేసి దరఖాస్తుదారులకి చెల్లించటం జరిగింది."

భవన నిర్మాణ ప్రణాళికకి సంబంధించి సిబ్బంది ఏవన్నా ఇతర ప్రలోభాల వల్ల ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేశారనుకోండి. వాళ్ళు చెల్లించాల్సిన అపరాధ రుసుం (పౌరుడికి చెల్లించే పరిహారం) కన్నా ఎక్కువ మొత్తంలో చెల్లిస్తామని ఎవరన్నా ప్రలోభపెడితే, సిబ్బంది ఆ ప్లాన్ ఆమోదాన్ని తొక్కిపెట్టవచ్చుగదా?

"జరగచ్చు.. అందుకే ఇప్పుడు సవరించిన 'సిటిజన్స్ ఛార్టర్'లో ఒక పెనుమార్పు తీసుకువచ్చాం. ఏ ఉద్యోగి అయినా ఒక ఏడాదికాలంలో

- ☆ **10 నిమిషాలల్లో ధృవపత్రాలు జారీ**
- ☆ **సకాలంలో పనికాకపోతే పరిహారం**
- ☆ **23 సేవలకు 'సిటిజన్స్ ఛార్టర్'**



మూడు సార్లు అపరాధ రుసుం చెల్లించాల్సి వచ్చిందంటే, అతని మీద శాఖాపరమైన క్రమశిక్షణ చర్య తీసుకుని తీరతాం – అని 'సిటిజన్స్ ఛార్టర్' పేర్కొంటుంది. అంతేకాదు, అపరాధ రుసుం చెల్లించకుండా ఎగవేయాలని చూసే ఉద్యోగి మీద కూడా క్రమశిక్షణ చర్య తీసుకోవాలని 'సిటిజన్స్ ఛార్టర్' స్పష్టం చేస్తోంది. ఇందువల్ల సిబ్బందిలో జవాబుదారీతనం పెరుగుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది."

అన్ని సర్వీసుల విషయంలోనూ 'మీ-సేవ' కౌంటర్‌లకే వెళ్ళితే సరిపోతుందా?

"రాష్ట్రంలోని 124 మున్సిపల్ సంస్థలలో ఇప్పటి వరకూ 47 లక్షల పైగా జననాలు, మరణాలను డిజిటైజ్ చేయటం జరిగింది. ఇందువల్ల మీ వివరాలన్నీ 'మీ సేవ' సెంటర్లకి ఆన్‌లైన్‌లో లభిస్తాయి.

మరో 40 లక్షలు ఇంకా డిజిటైజ్ కావల్సివుంది. అలాంటి రికార్డుల మీద ఎవరన్నా ధృవపత్రాన్ని కోరినప్పుడు ఒక వారం దాకా వ్యవధి తీసుకొంటున్నాం."

- డాక్టర్ జనార్దన రెడ్డి, *పురపాలక శాఖ కమీషనర్ & డైరెక్టర్,*
email: cdma@cdma.gov.in ఫోన్: 040-23302150

"మీ-సేవ కౌంటర్‌లకీ వెళ్ళచ్చు, మున్సిపల్ కార్యాలయాల్లో 'సిటిన్స్ ఛార్టర్' కోసం ఇప్పుడు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లకీ వెళ్ళచ్చు. 2011 ఏప్రిల్ 1 తరువాత ఏర్పడిన మున్సిపాలిటీలు/ కార్పొరేషన్‌లలోనూ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోనూ తప్ప, మిగతా 124 మున్సిపల్ సంస్థల్లోనూ కొత్త 'సిటిజన్స్ ఛార్టర్' ఇప్పుడు అమల్లోకి వచ్చింది."

'సిటిజన్స్ ఛార్టర్' సక్రమంగా అమలు జరుగుతోందో లేదో ఎవరు సమీక్షిస్తారు? ఎప్పుడెప్పుడు సమీక్షిస్తారు?...

సిటిజన్స్ ఛార్టర్‌ని శక్తివంతమైన ప్రక్రియగా రూపొందించి అమలు చేయటంలో సుదీర్ఘమైన కసరత్తు చేసిన డాక్టర్ జనార్దన్‌రెడ్డి ఇలాంటి ప్రశ్నలకి జవాబుగా ఈ సిటిజన్స్ ఛార్టర్‌కి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుని ప్రస్తావించారు.

ఈ ఉత్తర్వు ప్రకారం:

ఆయా మున్సిపాలిటీల/కార్పొరేషన్‌లలో వారానికొకసారి 'సిటిజన్స్ ఛార్టర్' అమలు తీరుని కమీషనర్‌లు సమీక్షించాలి.

మున్సిపల్ రీజనల్ డైరెక్టర్లు నెలకోసారి, తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో 'సిటిజన్స్ ఛార్టర్' అమలు తీరుని సమీక్షించాలి. ఆ నివేదికని పురపాలక శాఖ కమీషనర్‌కి పంపాలి.

పురపాలక శాఖ కమీషనర్ మూడు మాసాలకొకసారి రాష్ట్రస్థాయిలో సమీక్ష జరిపి, ప్రభుత్వానికి నివేదిక పంపాలి.

"సిటిజన్స్ ఛార్టర్ లక్ష్యం పౌర సేవలో నాణ్యత పెంచటం. సిబ్బందిలో జవాబుదారీతనం పెంచటం. ప్రజల స్పందన, సహకారాన్ని బట్టి ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ, వెళ్ళాలన్నది మా ఆలోచన" అంటారు డాక్టర్ జనార్దన రెడ్డి.

-జీవి

నర్సింగ్ స్కూళ్ల ఫీజులు పెరగలేదు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ నర్సింగ్ పాఠశాలల్లో వార్షిక ఫీజులను గతంలో వలె 2013-14 విద్యా సంవత్సరంలో కూడా యధాతథంగా వసూలు చేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నుంచి ఆగస్టు ఒకటో తేదీన ఉత్తర్వులు (జీవో. ఎం.ఎస్.నం. 121) జారీ చేస్తూ అడ్మిషన్, ఫీజుల నియంత్రణ మండలి పంపిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

జి.ఎన్.ఎం.సి, ఎం.పి.హెచ్.డబ్ల్యు (ఎఫ్), డి.ఎం.ఎల్.టి. తదితర పారా మెడికల్ కోర్సులకు, బి.ఎస్సీ (నర్సింగ్), పి.బి.బి.ఎస్సీ (నర్సింగ్), బి.ఎస్సీ (ఎం.ఎల్.టి), బి.పి.టి, ఎం.పి.టి. కోర్సులకు పాత ఫీజుల మొత్తాలు వసూలు చేయాలని జీవోలో సూచించింది.

GOVERNMENT OF ANDHRA PRADESH

HEALTH MEDICAL AND FAMILY WELFARE (K1) DEPARTMENT

G.O.Ms.No. 121 **Dated: 1st August 2013**

ORDER:

In the G.O's 1st & 2nd read above, Government have fixed tuition fee for GNMC, MPHW(F), DMLT and other Paramedical Courses and B.Sc (Nursing), P.B.B.Sc (Nursing), B.Sc (MLT), BPT, MPT courses for the block period of 2010-11, 2011-12 and 2012-13.

2. In the letter 3rd read above, the Administrative Officer, Admission & Fee Regulatory Committee, has informed that the AFRC relating to fee fixation in its meeting held on 19/7/2013 has resolved to postpone the fixation of tuition fee for Private Un-Aided B.Sc. (Nursing), Post Basic B.Sc., M.Sc. (Nursing) B.Sc. (MLT), BPT & MPT, GNMC, DMLT and MPHW (F) Courses in Private Un-Aided Nursing & Para Medical Institutions till the next academic year i.e., 2014-15 and the existing tuition fee structure for the B.Sc. (Nursing), Post Basic B.Sc., M.Sc. (Nursing), B.Sc. (MLT), BPT & MPT, GNMC, DMLT and MPHW (F) Private Un-Aided Nursing & Para Medical Institutions be retained for this academic year i.e., 2013-14".

3. After careful examination of the proposals of the Admission and Fee Regulatory Committee relating to the fee structure for GNMC, MPHW(F), DMLT and other Paramedical Courses and B.Sc (Nursing), P.B.B.Sc (Nursing), B.Sc (MLT), BPT, MPT courses, Government hereby order that the existing Fee structure as ordered in G.O's 1st & 2nd read above, for GNMC, MPHW(F), DMLT and other Paramedical Courses and B.Sc (Nursing)

వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎ.పి. పారామెడికల్ బోర్డు సెక్రటరీనీ, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ రిజిస్ట్రార్‌నీ వైద్య విద్యాశాఖ డైరెక్టర్‌ను జీవోలో ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

☆

ఆప్కోలో 162 పోస్టుల భర్తీకి ఉత్తర్వులు

ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం లిమిటెడ్ (ఆప్కో)లో ఖాళీగా ఉన్న 162 పోస్టులను భర్తీ చేసేందుకు ఎంపిక కమిటీని నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆగస్టు 5వ తేదీన ఉత్తర్వులు (జీవో.ఆర్.టి.నం.484) జారీ చేస్తూ సర్వీసు నిబంధనల ప్రకారం పారదర్శకంగా నియామకాలు జరపాలని వివరించింది.

సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా చేనేత, జౌళిశాఖ డైరెక్టర్ వ్యవహరిస్తారు. సభ్య సమన్వయకర్తగా ఆప్కో వైస్ ఛైర్మన్, ఎం.డి. ఉంటారనీ, సభ్యుడుగా పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రెటరీ వ్యవహరిస్తారనీ జీవోలో వివరించింది. సెలక్షన్ కమిటీ రెండు

GOVERNMENT OF ANDHRA PRADESH

INDUSTRIES & COMMERCE (TEX) DEPARTMENT

G.O.Rt. No.484 **Dated: 5th August 2013**

ORDER:

In the G.O.2nd read above, the Government have accorded permission to the Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (APCO), Hyderabad for filling up of one hundred and sixty two (162) vacant posts in APCO by Direct Recruitment through Selection Committee, duly following a transparent recruitment procedure, Rule of Reservation and following the provisions of the Service Rules to the relevant posts, in the circumstances reported by the Vice Chairman & Managing Director, APCO, in the reference 1st read above.

2. Accordingly, the Government hereby constitute the selection committee for recruitment of 162 vacancies in the APCO, with the following members:-

1. Director of Handlooms & Textiles and Apparel Export Parks/Functional Registrar of the Weavers Co-operative Societies. - Chairman.
2. Vice Chairman & Managing Director, APCO - Member-Convener

నెలల్లోగా ఈ నియామకాలు భర్తీ చేస్తుందనీ జీవోలో తెలిపింది. ఆప్కో వైస్ ఛైర్మన్ ఎం.డి. తగిన చర్యలు తీసుకోవాలని జీవోలో ఆదేశించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి)

☆

గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ పరిధి విస్తరణ

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్, అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా జూలై 30న ఉత్తర్వులు (జీవో. ఎం.ఎస్.నం. 373) జారీ చేస్తూ పురపాలక చట్టం -1965 ప్రకారం అభివృద్ధి విస్తరణలో భాగంగా సహజవనరులను సద్వినియోగం చేసుకొనేందుకు ఈ నిర్ణయం గైకొన్నట్లు స్పష్టం చేసింది.

అనకాపల్లి, భీమునిపట్నం మున్సిపాల్టీలతో పాటు మరో పది గ్రామ పంచాయతీలను గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసినట్లు జీవోలో పేర్కొంది. కె. నగరపాలెం, కాపులుప్పాడ, చేపలుప్పాడ, నిడిగట్టు, జె.వి. అగ్రహారం, తడి, సొంటెపు వాని పాలెం, రాజుపాలెం, వల్లూరు, కొప్పాక పంచాయతీలు గ్రేటర్ విశాఖలో విలీనం అయ్యాయి.

GOVERNMENT OF ANDHRA PRADESH

MUNICIAL ADMINISTRATION URBAN DEVELOPMENT (ELEC.II) DEPARTMENT

G.O.Ms.No. 373 **Dated: 30th July 2013**

ORDER:

Vishakhapatnam is the second largest city in Andhra Pradesh, a sprawling industrial city and one of the fast emerging metropolises. The large-scale expansion of Vishakapatnam and its suburbs began since 1970 with the setting up of the Vishakhapatnam Steel Plant at Gajuwaka and the townships development undertaken by Vishakhapatnam Urban Development Authority. The trend of population expansion and growth is more pronounced along the National Highway-5. With the establishment of various industries, Gangavaram Port and SEZ towards the west of Vishakhapatnam the urban spread of Visakhapatnam is increasing in a linear pattern.

2. The rapid pace of development and growth in and around Greater Visakhapatnam Municipal Corporation and Anakapalle Municipality is posing severe strain on the physical infrastructure facilities and services and creating problem of effective management and administration in view of Municipality of

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

పథకాల పర్యవేక్షణకు పి.ఎం.యు. ఏర్పాటు

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో అమలవుతున్న కేంద్ర రాష్ట్ర పథకాలను సమర్థంగా ప్రజలకు అందేలా పర్యవేక్షించేందుకు 'ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్' (పి.ఎం.యు)ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు (జీవో.ఆర్.టి.నం.1233)ను రాష్ట్ర పురపాలక శాఖ అగస్టు 5వ తేదీన విడుదల చేస్తూ... పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు స్పష్టం చేసింది.

జె.ఎన్.ఎన్.యు. అర్.ఎం. ప్రాజెక్టు పనులు, ప్రజారోగ్య పథకాలు, మెప్మా అధ్వర్యంలోని పథకాలు, ప్రపంచ బ్యాంకు రుణంతో జరుగుతున్న అభివృద్ధి పనులు, నీటి సరఫరా వంటి ఇతర కేంద్ర రాష్ట్ర పథకాలు పి.ఎం.యు. పరిధిలోకి వస్తాయని జీవోలో వివరించింది. ఈ పథకాల నిధులు ఇతర పనుల వివరాలపై ఒకే చోట సమీక్షించేలా, అన్ని శాఖల అధిపతులూ పాల్గొనేలా ఏర్పాటు చేసినట్లు జీవోలో తెలిపింది. ప్రతీ సోమవారం సెక్రటేరియట్‌లో పురపాలక శాఖమంత్రి నేతృత్వంలో సమీక్ష జరుగుతుందని జీవోలో పేర్కొంది.

రాష్ట్ర స్థాయిలో పనిచేసే పి.ఎం.యు. నిబంధనలను పి.ఎం.యు నిర్వహణకు కావాల్సిన అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టు 2 ప్రోగ్రామర్ల పోస్టులు, 2 డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ పోస్టులు, అయా పోస్టులకు కావాల్సిన విద్యార్హతల వివరాలు, వారికి చెల్లించే నెలసరి వేతనం పేస్కేల్ వివరాలను జీవోలో పట్టిక రూపంలో క్షుణ్ణంగా తెలియజేసింది..

GOVERNMENT OF ANDHRA PRADESH

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (UBS) DEPARTMENT

G.O.Rt.No.1233 **Dated: 5th August 2013**

ORDER:

The Municipal Administration and Urban Development Department is implementing several Schemes of Central Government and State Government. APUFIDC is the State level nodal agency for implementation of the projects under JnNURM, which are executed by the Engineer-in-Chief (Public Health) and other Implementing Agencies at Mission Cities. MEPMA is implementing schemes like SJSRY, RAY., Project Director APMDP under the control of Commissioner and Director of Municipal Administration is implementing a World Bank assisted project in 13 selected Urban Local Bodies to improve High Priority Urban Services such as Water Supply and build internal capacities. The recently constituted National Institute of Urban Management (NIUM) is actively involved in Government of India. Ministry of Urban development sponsored Comprehensive Capacity Building Programme for various

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

ప్రయివేట్ కాలేజీల్లో ఎం.టెక్, ఎం.ఫార్మసీ ఫీజుల నిర్ధారణ

ఎం.టెక్ / ఎం.ఇ, ఎం. ఫార్మసీ, (ఫార్మ్ - డి (పి.బి), ఎం. అర్కిటెక్చర్ వంటి పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో విద్యార్థుల నుంచి ప్రయివేట్ అన్-ఎయిడెడ్ వృత్తి విద్యా సంస్థలు వసూలు చేయాల్సిన ఫీజుల మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఖరారు చేస్తూ జీవో జారీ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ద్వారా జూలై 30న ఉత్తర్వులు (జీవో.ఎం.ఎస్.నం.66) వెలువరిస్తూ 2013-14 నుంచి 2015-16 విద్యా సంవత్సరం వరకు సవరించిన ఫీజుల మొత్తాలు వసూలు చేయాలని వివరించింది.

రాష్ట్రంలోని అనేక ప్రయివేట్ కాలేజీలు తమ పూర్తి సమాచారం ఇవ్వనందున అడ్ హాక్ ఫీజును వసూలు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇలాంటి కాలేజీల అడ్‌హాక్ ఫీజు (ఎం.టెక్) ఎం.ఆర్కిటెక్ కోర్సులకు రూ. 48 వేల 500గా ఖరారు చేసినట్లు జీవోలో తెలిపింది. అలాగే ఎం.ఫార్మసీ కోర్సులకు రూ. 98 వేల 500

GOVERNMENT OF ANDHRA PRADESH

HIGHER EDUCATION (EC/A2) DEPARTMENT

G.O.Ms.No. 66 **Dated: 30th July 2013**

O R D E R :

The Member Secretary, Admission and Fee Regulatory Committee (AFRC) has informed that as per the opinions expressed by the majority members of the Admission & Fee Regulatory Committee for matters relating to Fixation of Fee Structures for Private Un-aided

అడ్‌హాక్ ఫీజుగా 2013-14 విద్యా సంవత్సరానికి వసూలు చేయాలని జీవోలో పేర్కొంది. వీటిలో అదనపు ప్రాసెసింగ్ రూ. 10వేలు వసూలు చేయాలని జీవోలో పేర్కొంది.

అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (ఎ.ఎఫ్.ఆర్.సి)కి పూర్తి వివరాలు సమర్పించిన ప్రయివేట్ కాలేజీలు మాత్రం ఆ కమిటీ సూచనల ప్రకారం ఎం.టెక్ / ఎం.ఇ, కోర్సుల్లో విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజు కింద రూ. 57 వేల నుంచి రూ. లక్షా 10 వేలు చొప్పున వసూలు చేయాలని నిర్ధారించింది. అలాగే ఫార్మా - డి (పి.బి) కోర్సులో ఫీజును రూ. 68 వేల నుంచి రూ. లక్షా 4 వేల 200గా నిర్ణయించినట్లు జీవోలో వివరించింది.

ఎన్.ఆర్.ఐ. కోటా కింద ఎం.ఇ./ఎం.టెక్, ఎం.ఆర్కిటెక్చర్ కోర్సుల్లో చేరేవారి నుంచి వార్షిక ఫీజు మొత్తాన్ని 6 వేల యు.ఎస్. డాలర్లు చొప్పున వసూలు చేయాలని జీవోలో పేర్కొంది అదే కోటా కింద ఎం.ఫార్మసీ కోర్సు ఫీజును 7వేల యు.ఎస్. డాలర్ల చొప్పున ఒక్కొక్కరి నుంచి వసూలు చేయాలనీ, ఫార్మా-డి (పి.బి) కోర్సులో 6 వేల యు.ఎస్.డాలర్లు చొప్పున వార్షిక ఫీజు వసూలు చేయాలని ఖరారు చేసినట్లు జీవోలో వివరించింది.

ఇవేకాక అన్ని జిల్లాల్లోని ప్రయివేట్ కాలేజీల పేర్లు, ఫీజుల వివరాలతో ఉన్న సమగ్ర పట్టికను జీవోలో పొందుపరచింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

టి.పి.వో పోస్టులకై కొత్త సర్వీసు నిబంధనలు

టౌన్ ప్లానింగ్ అఫీసర్ (టి.పి.వో) పోస్టుల నియమకాల్లో కొత్త నియమ నిబంధనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ద్వారా జూలై 20న ఉత్తర్వులు (జీవో.ఎం.ఎస్.నం. 348) జారీ చేస్తూ ఎ.పి. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సర్వీసు నిబంధనలు - 2013లో మార్పులు చేసినట్లు స్పష్టం చేసింది.

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో టి.పి.వోలను నియమించే అధికారం డైరెక్టర్ అఫ్ టౌన్, కంట్రీ ప్లానింగ్ అఫీసర్‌కు ఉందని జీవోలో తెలిపింది. మూడేళ్లకు మించి టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా

GOVERNMENT OF ANDHRA PRADESH

MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (B2) DEPARTMENT

G.O.Ms. No.348 **Dated: 20th July 2013**

O R D E R :

The following notification will be published in the Extra-ordinary issue of the Andhra Pradesh Gazette dated:22.07.2013.

NOTIFICATON

In exercise of the powers conferred by sub-section (2) of Section 80 of the Andhra Pradesh Municipalities Act, 1965 (A.P. Act 6 of 1965), and by subsection (1) of Section 18 read with subsection (1) of Section 14 and subsection (2) of Section 14-B of A.P. Municipal

అనుభవమున్న వారు టి.పి.వో పోస్టులకు అర్హులు. ప్రమోషన్ ద్వారా గానీ, నేరుగా గానీ టి.పి.వో. పోస్టులను భర్తీ చేయాలంటే కనీస విద్యార్హత బి. అర్కిటెక్చర్ లేదా బి.ఇ/బి.టెక్ (సివిల్) లేదా బి.టెక్ (ప్లానింగ్) డిగ్రీలను గుర్తింపు పొందిన యూనివర్సిటీల నుంచి పొంది ఉండాలని జీవోలో సూచించింది. అంతేకాక అంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యామండలి నుంచి డిప్లొమా డి.సి.ఇ/ ఎల్.సి.ఇ/ ఎల్.ఎ.ఎ. విద్యార్హతలు కలిగి ఉండాలని జీవోలో వివరించింది.

టి.పి.వోలుగా నియమించిన వారికి రెండేళ్లపాటు ప్రొబేషన్ పీరియడ్ ఉంటుందనీ ఇతర సర్వీసు నిబంధనలను కూడా జీవోలో క్షుణ్ణంగా విపులీకరించింది.

(సమగ్ర పాఠానికై **http://goir.ap.gov.in** లో చూడండి) ☆

భారతీయ ధర్మంలో అనాదిగా ప్రకృతిని ఆరాధించడం ఉంది. ప్రకృతిలో జరిగే మార్పులే మనకు పండుగల రూపంలో కనిపిస్తున్నాయి. భద్రమైన పదం భాద్రపదం. భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్థిని గణపతి చతుర్థి అని విశేషమైన ఉత్సవాన్ని భారతీయులు దేశం మొత్తం జరుపుకుంటారు. దేవతా స్వరూపాలలో తొలిపూజలు అందుకునే దైవం గణపతి. సకల శుభకార్యాలు గణపతి ప్రార్థనతో ప్రారంభమవుతాయి.

ఇంకా విశేషం ఏమిటంటే సంగీతం, శాస్త్రం, నాట్యం, వ్యాపారం, విద్య మొదలైనవి మొదలుపెట్టినా విఘ్నేశ ప్రార్థనతోనే ప్రారంభం కావటం సంప్రదాయం. సకల విఘ్న నివారణార్థం మహాగణపతిని పూజించి ఆయన అనుగ్రహంతో కార్యాలు సిద్ధింప చేసుకుంటారు. ఆదిశంకరులు హిందూ ధర్మంలో ప్రతీ వారు 'పంచాయతన పూజ'ను విధిగా ఆచరించాలని ఆదేశించారు. ఈ పంచాయతనంలో ఆదిత్యం, గణేశం, మహేశం, శక్తిం, విష్ణుం అని గణపతిని కూడా ఒక భాగం చేశారు. ఎందుకంటే, పంచ భూతాలలో ఒక్కొక్క తత్వానికి ఒక్కొక్క దేవతా స్వరూప ఆరాధనగా శ్రీ మహాగణపతిని పృథివితత్త్వమునకు ప్రతీకగా భావిస్తారు. సర్వజీవకోటి పృథివీ తత్త్వం నుండి ఆవిర్భవించింది.

'యే ప్రకృత్యాదయో జనా శివాద్యగణ్యస్తే
సంఖ్యాయన్తే తేషామీశః స్వామీ పాలకో గణేశః'

షిర్డీలోని పంచముఖ విఘ్నగణపతి

గణేశ్ చెప్పే పత్రి రహస్యం

ప్రకృతిలోని చరాచరాత్మక సృష్టి యావత్తు ఉన్నట్లు గణింపబడి, ఎవరిచేత పాలింపబడుతుందో ఆయన్ని 'గణపతి' అంటారు. భాద్రపదమాసంలో శుక్ల పక్ష చతుర్థి రోజున గణపతి అవతరించినట్లు శివ పురాణంలో వుంది. ప్రకృతిలో ఆ రోజు ఖగోళాన్ని గమనిస్తే మనకు ఈ విషయం బోధపడుతుంది. భాద్రపద మాసంలో శుద్ధ చవితి రోజు సూర్యోదయానికి పూర్వం తూర్పు దిక్కులో మూషిక రూపంలోను, దానిపై ఏనుగు ఆకారంలోను నక్షత్రాలు ఉదయిస్తాయి. చంద్రుడు ఆ రోజు 'హస్తా' నక్షత్రంలో ఉంటాడు. 'హస్త' నక్షత్రాధిపతి సూర్యుడు. సూర్యకాంతి కారణంగా ఆకాశంలో ఏనుగు ఆకారం ఏర్పడి గణపతిగా ఆరాధించడం ప్రారంభమైందని, కాబట్టి ఆ చవితికి 'వినాయక చవితి' అనే పేరు వచ్చినట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు అంటారు.

మంత్ర శాస్త్రంలో నర, జంతు రూపాలు కలిసిన మూర్తి ఉపాసనం తొందరగా ఫలించును అని ఉంది. నర, గజ స్వరూపముల సమ్మేళనమే గణపతి స్వరూపం. సమాధి స్థితిలో యోగీశ్వరులు ఏ పరమాత్మను పొందుతారో దానిని 'గ' అంటారు. బింబానికి ప్రతిబింబంలాగ కార్యకారణ స్వరూప ప్రణవాత్మక ప్రపంచం దేనిలో ఉత్పన్నమవుతుందో దానిని 'జ' అంటారు. అనగా పరబ్రహ్మ-శబ్దవాచ్యుడిగా, గజముఖుడిగా శాస్త్రం గణపతిని వర్ణించింది. 'గ' అనే అక్షరానికి ఆలోచన, వాక్కు అనే అర్థాలున్నాయి. 'న' లేక 'ణ' అనే అక్షరాలకు సంకల్ప క్రియాశక్తి అనే అర్థం ఉండటం వల్ల మనలోని మనోవాక్కు, కాయకర్మలకు అధిపతి అయినాడు కాబట్టి 'గణాధిపతి' అని ఆయనకు కీర్తిస్తారు.

సెప్టెంబర్ ౯ వినాయకచతుర్థి

వినాయకుడు అంటే 'తనకంటే మరొక్క విశిష్ట నాయకుడు లేనివాడు' అని అర్థం. వినాయకుని మించిన నాయకుడు ఈ భూమండలంలో మరొక్కడు లేడు. మరొక్క నిఘంటువులో 'గ' అంటే బుద్ధి అని, 'ణ' అంటే విజ్ఞానం. బుద్ధి, జ్ఞానాల ప్రదాత, అధిపతి కాబట్టి ఆయనను 'గణపతి' అన్నారు. పాండిత్యం, జ్ఞానం రావాలంటే గణపతిని తప్పనిసరిగా ఉపాసించాలి. గణేశ ఉపనిషత్తులో ఒక విశేషం చెప్పారు. పరమాత్మ నుండి 'ఓం' అనే ధ్వని పుట్టింది. అది గజాకారమైంది. అందువల్లనే ముత్తుస్వామి దీక్షితులు 'వాతాపి గణపతిం భజే... ప్రణవస్వరూప వక్రతుండం' అని ఓంకార రూప గణపతిని కీర్తించారు. ఓంకారమును బాగా పరిశీలిస్తే గణపతి దర్శనం అవుతుంది.

అంతర్జాలంలో శోధన చేస్తే చిత్ర విచిత్ర గణపతి చిత్రాలు మనకు లభిస్తాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దైవం గణపతి అంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో చాలా దేశాలలో గణపతి అరాధన కనిపిస్తుంది. జావా, కాంబోడియా, ఆగ్నేయ ఆసియా దేశాలలో మనదేశంలోలాగే గణపతి ఆరాధన ఉండటం విశేషం.

నిరేశ్వర వాదులైన బౌద్ధులు కూడా గణపతిని తమ దేవతగా చేసుకున్నారు. 'విఘ్నాల రాజు' అని బౌద్ధులు ఒకప్పుడు భావించారు. గ్రీకు పురాణాలను పరిశీలించగా 'దర్మినస్' అనే పేరుతో, రోమనులు 'జేనస్' అనే పేరుతో విఘ్న నివారణ దేవతాస్వరూపంగా పూజించారు. వీరు భారతీయ గణపతికి దగ్గరగా ఉండటం విశేషం. ఈజిప్ట్ దేశంలో 'గునీస్' అనే పేరుతో ఒక దేవతారాధన ఉంది. ఈ 'గునీస్' 'గణేష్' అనే పేరుకు దగ్గరగా ఉండటం విశేషం. అమెరికాలోని మెక్సికో ఆదివాసులలో గణపతి పూజ కూడా ఉన్నట్లు చరిత్రకారులు చెబుతారు.

మంగోలియన్ చక్రవర్తి కుబ్లయిఖాన్‌కు సంతానం లేకపోతే ఆయన తండ్రి

అజ్ఞమేరకు గణపతి ఉపాసన చేసి సంతానం పొందినట్లు ఒక ఐతిహ్యం. జావా దేశంలో అత్యంత పురాతనమైన గణపతి విగ్రహం 'దియంగ్ ప్లే బ్యూ' లో ఉంది. దీనిని బట్టి చూస్తే అత్యంత ప్రాచీన సంప్రదాయంలో ప్రపంచంలో చాలా ప్రదేశాలలో గణపతి పూజ విస్తరించి ఉండటం చాలా విశేషం.

గణపతి రూపం విలక్షణమైనది. గజవక్త్రమును నిశితంగా గమనిస్తే ప్రతి వ్యక్తికి సాధనలో వివేకంతో కూడిన నిశ్చయ సామర్థ్యం కావాలి. సోమరితనం లేని ధృఢదీక్ష కావాలి. వీటన్నింటినీ సూచించటానికే ఆ పరమాత్మ 'గజవక్త్రము' తో కనిపించాడు.

శూర్పకర్ణ: గణపతి చెవులు చేటలవంటివి. ఎందుకనగా ప్రతివాడికి వినటం కంటే చెప్పటం ఎక్కువ ఇష్టం ఉంటుంది. కాని వినటం బాగా అభ్యసిస్తే వాడు గొప్ప పండితుడవుతాడని శాస్త్రం చెబుతున్నది. విచక్షణతో శిక్షణను పొందటానికే ఈ చెవులు. 'శ్రవణ భక్తిని' సూచించే స్వరూపం ఈ విశేషం.

తొండం : దేనినయినా తొందరగా గ్రహించే నేర్పును ఈ తొండం సూచిస్తుంది. ఐశ్వర్యాన్ని కల్గించే శక్తినీ, నేర్పరితనం, వివేకమును అలవర్చుకోవటం మంచిదని సూచించడమే అంతరార్థం.

లంబోదరం: ప్రపంచమంతా తన ఉదరమునందే ఉంది. ఆయన కుక్షి నుండే సమస్త బ్రహ్మాండాలు ఉత్పన్నమయినాయని అర్థం. మంచి చెడులు రెండింటినీ భరించే సామర్థ్యమును సూచిస్తుంది.

మూషిక వాహనం : కోరికయే మూషికం. కోరికను అదుపులో పెట్టుకుంటే ఏ పనిలోనయినా విజయం సాధించవచ్చు.

ఈ విధంగా సంపూర్ణమైన జగత్తుకు సంకేతం మహాగణపతి. నిశిత పరిశీలనకు, మేధా సంపత్తికి చిహ్నం గజాననుడు. ఆత్మతత్వానికి ప్రతీక వినాయకుడు. కుండలినీ శక్తి సంపన్నతకు గుర్తు నాగాభరణుడైన బుద్ధిపతి. యోగ శాస్త్రం మరియు గణేశ అథర్వ శీర్షం ప్రకారం గణపతి మూలాధార చక్రంలో ఉంటాడు. మూలాధారం పృథివీ తత్వానికి సంబంధించినది. కాబట్టే వినాయక చతుర్థి రోజున చెరువు నుండి తెచ్చిన మట్టితో వినాయకుని ప్రతిమను చేసి తిరిగి అక్కడే నిమజ్జనం చేస్తారు.

21 సంఖ్య గణపతికి ఇష్టమైన సంఖ్య. ఏక వింశతి పత్రములతో అనగా 21 పత్రముల పూజ ఈ రోజు చాలా ప్రసిద్ధంగా చేస్తారు. ఈ పత్రములన్నీ ఆయుర్వేద ఔషధగుణాలు కల్గి ఉండటం విశేషం.

1. తులసీ పత్రం – సర్వ రోగ హారిణి; 2. విష్ణు క్రాంత పత్రం–కఫ, వాతములను తగ్గించును; 3. దేవదారు పత్రం – చర్మ రోగ నాది; 4. బిల్వ పత్రం–ఉదర వ్యాధులను తగ్గించును; 5. దుర్వారయుగ్మం–నాసికా రోగాలకు ఔషధం; 6. శమీపత్రం – వీర్య వృద్ధి కరం; 7. అశ్వత్థ పత్రం– జ్ఞానవృద్ధి; 8. అర్జున (మద్ది) పత్రం –వ్రణనాశని; 9. అర్కపత్రం–శిరో రోగ ఔషధం; 10. సింధు వార పత్రం(వావిలాకు) – చర్మ వ్యాధి నాశిని; 11. మరువక పత్రం –సువాసన; 12. బృహతీ పత్రం–జ్వరనాశని; 13. అపామార్గ పత్రం– ఉత్తరేణి – శుభ్రత; 14. కరవీర పత్రం–చల్లదనం; 15. చూతపత్రం– కాళ్లపగుళ్లు; 16. బదరీ పత్రం– బాలల రోగాలను తగ్గించును; 17. దాడిమి–దంతములకు ఔషధం; 18. జాజి పత్రం– దగ్గును తగ్గిస్తుంది; 19. గండకీ పత్రం– ఉదర వ్యాధులు; 20. సూచీ–నేత్రములకు; 21. దుత్తుర (ఉమ్మెత్త) – కేశ సౌందర్యం.

ఈ విధంగా పృథివి నుండి వచ్చిన అనేక ఔషధాలతో అరాధించడం సకల రోగాలను నయం చేసుకోవడానికే.

కాబట్టి ఎన్నో ఆధునిక సాంప్రదాయ విశేషాలు కల్గిన ఈ భాద్రపద శుద్ధ చతుర్థి రోజున ఆ మహాగణపతిని ప్రతీవారు తమ యొక్క అహంకార మమకారాల్ని విడచిపెట్టి బుద్ధికుశలతను, శ్రద్ధా భక్తులను, విద్యా–వివేకాలను ప్రసాదించాల్సిందిగా వినాయకుడిని, విఘ్ననాయకుడిని, విశ్వకారణుడిని వేడుకుంటే అన్నీ శుభాలే ప్రసాదిస్తాడు.

– డా॥ బాచంపల్లి సంతోషకుమార శాస్త్రి
శృంగేరీ శారదా పీఠ అస్థాన పౌరాణికులు
sastry.puranam@gmail.com

ఎలుక చెవిలో చెబితే చాలు . . .

షిర్డి అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీ సాయిబాబా మందిరం. ఆ షిర్డి సాయినాథుడే యజమానిగా, శ్రీ జ్ఞానసాయి కేంద్రం ట్రస్టు (హైదరాబాద్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పంచముఖ విష్ణు గణపతి ఆలయం కూడా ఇప్పుడు భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

షిర్డిలో శ్రీ సాయిబాబా మందిరానికి రెండు కిలోమీటర్ల దూరంలో పాత నాసిక్ రోడ్డులోని కంకూరి గ్రామానికి వెళ్ళే దారిలో శ్రీ పంచముఖ విష్ణు గణపతి ఆలయం 2002లో వెలసింది.

ఈ ఆలయంలో–కుండలినీ శక్తికి ప్రతీక అయిన ఆదిశేషునిపై పంచముఖాలతో గణనాథుడు ఆశీనుడైవుంటాడు. శ్రీ మహావిష్ణువు శయనం కూడా ఆదిశేషుడే. సిద్ధి, బుద్ధి సంయుక్త శక్తిగా శ్రీలక్ష్మి, స్వామివారి ఎడమ తొడపై ఆశీనురాలై వుంటుంది. ఈ విశిష్ట గణపతి హేరంబ గణపతి, లక్ష్మీ గణపతుల సంయుక్త రూపంలో విష్ణు గణపతి పేరుతో పిలవబడుతున్నాడు.

ప్రముఖ స్థపతి శ్రీ ఎస్.టి. నంబి అధ్వర్యంలో తమిళనాడులోని మహాబలిపురంలో తయారైన ఈ నల్లరాతి ఏక శిలా విగ్రహం ఏడున్నర అడుగుల ఎత్తు, మూడున్నర టన్నుల బరువుతో అత్యంత సుందరమై షిరిడీ వచ్చే సాయి భక్తుల్ని అలరిస్తోంది. కోయంబత్తూరులోని నాడీశాస్త్రకోవిదులు శ్రీ సుబ్రహ్మణ్యన్ గారి నాడీ శాస్త్ర అధ్యయనం ప్రకారం ఈ పంచముఖ విష్ణు గణపతి 400 సంవత్సరాల పాటు షిరిడీకి క్షేత్రపాలకుడిగా భక్తుల్ని అనుగ్రహిస్తాడు.

ఇక్కడి కొచ్చే భక్తులు తమ (కోరదగిన) కోర్కెలను అడుగున్నర ఎత్తుండే రాజ మూషికం చెవిలో చెబితే, మండలం రోజుల్లోగా ఆ కోర్కెలు నెరవేరతాయని అనేక మంది భక్తుల అనుభవాలు వెల్లడిస్తున్నాయి. మహిళలు మూషికానికి ఎడమ చెవిలోనూ, పురుషులు కుడిచెవిలోనూ చెప్పటం ఇక్కడి సంప్రదాయం.

జూలై 22 : 'ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ'పై సచివాలయంలో ఉన్నతాధికారులతో సంక్షేమ సమావేశం నిర్వహించారు. ఎంబీబీఎస్ యాజమాన్య కోటా సీట్లను మెరిట్ జాబితా ప్రకారం ఎన్టీఆర్ వైద్య విద్య విశ్వవిద్యాలయం ద్వారానే భర్తీ చేయాలని ఎంబీబీఎస్ అభ్యర్థుల తల్లితండ్రుల సంఘం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు.

జూలై 23 : హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి మాదాపూర్‌లో ఈ - ఇండియా 2013 సదస్సును ప్రారంభించారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సహాయ పునరావాస చర్యల పై సచివాలయంలో అధికారులతో సమీక్షించారు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జూలై 24 : సచివాలయంలో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ)పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పారిశ్రామిక భూముల వినియోగాన్ని సమీక్షించారు. తర్వాత రాష్ట్రంలో స్థాపించనున్న 18 కొత్త ప్రాజెక్టుల అమలును సమీక్షించారు.

జూలై 25 : సచివాలయంలో 'అమ్మహస్తం పథకం' జాతీయ ఆహార భద్రత పథకాలపై ఉన్నతస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని వ్యవసాయం, ఋతుపవనాల పరిస్థితుల పై మంత్రి, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు పంట రుణాలు సకాలంలో అందించాలని బ్యాంకర్లను కోరారు. అనంతరం హైదరాబాద్‌లో నవంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ వ్యవసాయ సదస్సుని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జూలై 26 : ఢిల్లీ పర్యటన నిమిత్తం బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో వార్‌రూమ్‌లో భేటీ అయ్యారు. శ్రీమతి సోనియాగాంధీతో సమావేశం అయ్యారు. సాయంత్రం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

జూలై 27 : రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట గ్రామంలో 'నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం 11వ వార్షిక స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ సదాశివంతో కలిసి విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. రాష్ట్రంలో వరద సహాయక చర్యలపై సచివాలయం నుంచి టెలిఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల్లో ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.

జూలై 28 : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. క్యాంపు కార్యాలయంలో శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, అధికారులు తదితరులు కలుసుకున్నారు.

జూలై 29 : ఉత్తరాఖండ్ వరద బాధితులు, ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాలు, వరదలలో నష్టపోయిన వారిని ఆదుకోవడానికి, హైదరాబాద్ రేస్ క్లబ్ ఛైర్మన్

పార్లమెంట్ మాజీ సభ్యుడు శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి రూ. 20 లక్షల చెక్కును అందజేశారు. సచివాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు, ప్రజాప్రతినిధులు వేరు వేరుగా సమావేశం అయ్యారు. సచివాలయంలో తెలంగాణ ప్రాంత మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు సమావేశం అయ్యారు.

జూలై 29 : క్యాంపు కార్యాలయంలో మంత్రులు శ్రీ బాలరాజు, శ్రీ అహ్మదుల్లా సమావేశం అయ్యారు. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో ఏపీ భవన్‌లో తెలంగాణ ప్రాంతానికి చెందిన నేతలు సమావేశం అయ్యారు. ఢిల్లీలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు శ్రీ దిగ్విజయ్‌సింగ్‌తో సమావేశం అయ్యారు. అనంతరం ప్రధాని మన్మోహన్ సింగ్, శ్రీమతి సోనియాగాంధీలతో వేరు వేరుగా సమావేశం అయ్యారు. ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

జూలై 31 : క్యాంపు కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నారాయణతో సమావేశం అయ్యారు. అనంతరం సీమాంధ్ర ప్రాంత మంత్రులతో వేరు వేరుగా సమావేశం అయ్యారు.

ఆగస్టు 1 : హైదరాబాద్‌లో మాజీమంత్రి పీవీ రంగారావు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులతో సమావేశం అయ్యారు. క్యాంపు కార్యాలయంలో సీమాంధ్రలో కొనసాగుతున్న ఆందోళనలపై, శాంతి భద్రతల పై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆగస్టు 2 : సమైక్యాంధ్రకు మద్దతుగా సీమాంధ్రలో కొనసాగుతున్న ఆందోళనలపై క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ మహంతి, డీజీపీ శ్రీ దినేష్‌రెడ్డిలతో సమీక్షించారు. హైదరాబాద్ నిజాం కళాశాల మైదానంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

ఆగస్టు 3 : క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రాంత మంత్రులు, శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు సమావేశం అయ్యారు. రాష్ట్ర విభజనకు సహకరించాలని కోరారు. మాజీ మంత్రి శ్రీ ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఏఐసీసీ పరిశీలకులు శ్రీ కుంతియా తిరునావక్కరుసులు క్యాంపు కార్యాలయంలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల పై సహాయక చర్యల గురించి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆగస్టు 4 : హైదరాబాద్ జూబ్లీహాల్‌లో ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార బ్యాంక్ స్వర్ణోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించి అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు. రాజీవ్‌గాంధీ విమానాశ్రయం నుంచి బెంగుళూరు విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో అనంతపురం జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం చేరుకొని ఇటీవల తల్లిని కోల్పోయిన మంత్రి రఘువీరారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఉత్తరాఖండ్ బాధితుల కోసం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు తరుపున ఇచ్చిన రూ. 5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి బ్యాంకు అధ్యక్షుల నుంచి అందుకున్నారు.

ఆగస్టు 5 : క్యాంపు కార్యాలయంలో మంత్రులు శ్రీ గంటా శ్రీనివాసరావు, శ్రీ శైలజానాథ్‌లతో సమావేశం అయ్యారు. అనంతరం మాజీమంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డితో సమావేశం అయ్యారు. క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి, తిరునావక్కరసుతో భేటీ అయ్యారు. క్యాంపు కార్యాలయంలో సచివాలయ సీమాంధ్ర ప్రాంత ఉద్యోగులు కలిసి రాష్ట్రాన్ని

సమైక్యంగా ఉంచాలని వినతిపత్రం ఇచ్చారు.

ఆగస్టు 6 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు సమావేశం అయ్యారు. క్యాంపు కార్యాలయంలో సీపీఐ ప్రతినిధుల బృందం సమావేశమైంది. హంద్రీ - నీవా నుంచి అనంతపురం కర్నూలు జిల్లాలకు నీరు విడుదల చేయాలని వినతి పత్రం ఇచ్చారు.

ఆగస్టు 7 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు వేరు వేరుగా సమావేశం అయ్యారు. రాష్ట్రంలో వరదల పరిస్థితి, వివిధ రిజర్వాయర్లలో నీటి నిల్వల స్థితిపై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ పునరావాస చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఆగస్టు 8 : క్యాంపు కార్యాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులు సమావేశం అయ్యారు. క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, సౌభ్రాతృత్వాన్ని శాంతి సుమాలను వికసింప చేయాలని ఆకాంక్షించారు.

ఆగస్టు 9 : రంజాన్ పర్వదినం సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు, మైనార్టీ మంత్రులు, తదితరులు క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆగస్టు 10 : క్యాంపు కార్యాలయంలో పీసీసీ అధ్యక్షుడు శ్రీ బొత్స సత్యనారాయణ, సీమాంధ్ర ప్రాంత మంత్రులు, శాసనసభ సభ్యులు శాసనమండలి సభ్యులు తదితరులు సమావేశం అయ్యారు.

ఆగస్టు 11 : హైదరాబాద్ పర్యటనలో ఉన్న లోక్‌సభ స్పీకర్ శ్రీమతి మీరాకుమార్‌తో రాజ్‌భవన్ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. కేంద్ర మంత్రి శ్రీమతి రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయంలో సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లోని మంత్రి శ్రీ రఘువీరారెడ్డి నివాసానికి వెళ్ళి సమావేశం అయ్యారు.

ఆగస్టు 12 : 2011లో ఏపీపీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షరాసిన పలువురు అభ్యర్థులు సచివాలయంలో కలిశారు. ఉద్యోగాల్లో చేరిన పదిరోజుల తర్వాత తమను అర్హులు కాదంటూ తొలగించారని తమకు న్యాయం చేయాలని కోరారు. సచివాలయంలో పలువురు సీమాంధ్ర ప్రాంత మంత్రులు కలుసుకున్నారు. క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఆగస్టు 13 : సీమాంధ్రలో జరుగుతున్న సమ్మె పరిస్థితిపై శాంతి భద్రతలపై క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఆగస్టు 14 : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై, సమ్మెపై సచివాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు, దేశ, విదేశాలల్లో వున్న భారతీయులందరికీ, తెలుగు వారికి 67వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్రతకు, సమైక్యతకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.

ఆగస్టు 15 : గాంధీభవన్‌లో స్వాతంత్ర్య దినవేడుకలలో పాల్గొన్నారు. అనంతరం సికింద్రాబాద్ చేరుకొని అమరజవాన్ల స్మారక స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి సందర్శకుల పుస్తకంలో సంతకం చేసి పెరేడ్ గ్రౌండ్స్‌కు బయలు దేరి 67వ స్వాతంత్ర్య దిన వేడుకలలో పాల్గొన్నారు. హైదరాబాద్ సోమాజిగూడలో నూతనంగా నిర్మించిన సైనికుల విశ్రాంతి భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం మాజీ సైనికులను సత్కరించారు. మరణించిన, సైనికుల కుటుంబ సభ్యులకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్‌భవన్‌లో గవర్నర్ శ్రీ నరసింహన్ ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు.

ఆగస్టు 16 : సచివాలయంలో సీమాంధ్ర ప్రాంత మంత్రులతో వేరు వేరుగా సమావేశం అయ్యారు. సచివాలయంలో 'బంగారుతల్లి' పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బంగారుతల్లి పథకం లబ్ధిదారులకు సత్వరమే చెల్లింపులు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.

ఆగస్టు 17 : క్యాంపు కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీ జైరాం రమేష్‌తో సమావేశం అయ్యారు.

ఆగస్టు 18 : క్యాంపు కార్యాలయంలో గడిపారు.

ఆగస్టు 19 : రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం కండ్లకోయిలలో ఏర్పాటు చేసిన 64వ వన మహోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులందరితో కలసి మొక్కలు నాటారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు.

ఆగస్టు 20 : రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ సోమాజీగూడ చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పీపుల్స్ ప్లాజా రోడ్డులో రాజ్యసభ సభ్యుడు శ్రీ హనుమంతరావు చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావన రన్‌లో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

ఢిల్లీ పర్యటన నిమిత్తం బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జీ శ్రీ దిగ్విజయ్‌సింగ్‌తో సమావేశం అయ్యారు. అనంతరం ఏపీ భవన్‌లో సీమాంధ్ర ప్రాంత మంత్రులు సమావేశం అయ్యారు. ఢిల్లీలో రాష్ట్ర సీమాంధ్ర ప్రాంత కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో కలిసి ఆంటోని కమిటీతో సమావేశమయ్యారు. రాష్ట్ర విభజనపై తమ అభిప్రాయాలను తెలిపారు. రాత్రి ఢిల్లీ ఏపీభవన్‌లో బసచేశారు.

ఆగస్టు 21 : ఢిల్లీలో కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీతో సమావేశం అయ్యారు. రాష్ట్ర విభజనపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సమావేశం అయ్యారు. సాయంత్రం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

- ఎ.మధుసూదనరెడ్డి

ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు అవార్డుల ప్రదానం

ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 19వ తేదీన హైదరాబాద్‌లోని జూబ్లీహాల్‌లో ఉత్తమ ఫొటో గ్రాఫర్లకు సన్మానోత్సవం వైభవంగా జరిగింది.

ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మూడు కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన 39 మంది ఫొటోగ్రాఫర్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. వీరిలో తొమ్మిది మంది ఫొటోగ్రాఫర్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకోగా... మిగిలిన 30 మంది ఫొటోగ్రాఫర్లు కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ శ్రీ ఎం. దానకిషోర్ ఈ బహుమతులు అందజేశారు.

విజేతల వివరాలు....

మొదటి కేటగిరీలో... బంగారు తల్లి, అమ్మ హస్తం, ఇందిరమ్మ కలలు (ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్) అంశాలపై పోటీకి వచ్చిన ఛాయా చిత్రాల్లో శ్రీ ఎ.సంపత్ కుమార్ (బంగారు తల్లి - ఈనాడు, వరంగల్ జిల్లా) కు ప్రథమ బహుమతిగా రూ.15 వేల నగదు పురస్కారం పొందారు.

శ్రీ సి.హెచ్.వి.ఎస్. విజయ భాస్కరరావు (అమ్మ హస్తం - ది హిందూ, విజయవాడ) కు ద్వితీయ బహుమతిగా రూ. 10 వేల నగదు పురస్కారం పొందారు.

శ్రీ ఆర్. సీతారామయ్య (బంగారు తల్లి-ప్రకాశం జిల్లా) కు తృతీయ బహుమతిగా రూ.6 వేల నగదు అవార్డు అందుకున్నారు.

అదే కేటగిరీలో మరో పదిమంది ఫొటోగ్రాఫర్లు కన్సోలేషన్ అవార్డు కింద రూ. 3 వేల చొప్పున నగదు బహుమతి అందుకున్నారు.

ఉత్తమ వార్తా ఛాయా చిత్రాల అంశంలో ప్రథమ బహుమతి (రూ. 15 వేలు) పొందిన చిత్రం. ఫొటో: శ్రీ డి. సుమన్ రెడ్డి, హైదరాబాద్.

రెండవ కేటగిరీలో... బడిబాట, రాజీవ్ యువ కిరణాలు, మహిళాలోకం వంటి అంశాల్లో వచ్చిన ఛాయా చిత్రాల్లో శ్రీ ఎస్.రవీందర్ (బడిబాట - ఈనాడు, మెదక్ జిల్లా) కు ప్రథమ స్థానం లభించింది. ఈయనకు రూ.15 వేల నగదు అవార్డు ఇచ్చి సత్కరించారు.

శ్రీ ఎం. కృపాకరరావు (బడిబాట - అనంత పూర్) కు ద్వితీయ స్థానం లభించగా రూ. 10 వేల నగదు అవార్డు అందుకున్నారు.

శ్రీ ఆర్. ఆకాశ్ (మహిళా లోకం - నమస్తే తెలంగాణా నల్గొండ జిల్లా) కు తృతీయ స్థానం పొందారు. ఆయనకు రూ. 6 వేల నగదు అవార్డు ఇచ్చి సత్కరించారు.

అదే కేటగిరీలో మరో పది మంది ఫొటోగ్రాఫర్లను కన్సోలేషన్ అవార్డు కింద రూ.3 వేలు చొప్పున నగదు బహుమతులిచ్చి సత్కరించారు.

ఇక మూడవ కేటగిరీలో... ఉత్తమ వార్తా ఛాయా చిత్రాల అంశంలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ డి. సుమన్ రెడ్డి (మెట్రో ఇండియా, హైదరాబాద్) రూ. 15 వేల నగదు పురస్కారం అందుకున్నారు.

ద్వితీయ బహుమతి పొందిన శ్రీ ఆదుల శ్రీనివాస్ (ఈనాడు, హైదరాబాద్) రూ.10 వేల నగదు అవార్డు, తృతీయ బహుమతి పొందిన శ్రీ కంది శివ ప్రసాద్ (ఈనాడు, హైదరాబాద్) రూ. 6 వేల నగదు పురస్కారం అందుకున్నారు.

అదే అంశంలో మరో పది మంది ఫొటో గ్రాఫర్లకు కన్సోలేషన్ ప్రయిజు కింద రూ.3 వేల చొప్పున నగదు సత్కారం పొందారు.

విజేతలందరినీ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ దాన కిశోర్ నగదు బహుమతులిచ్చి, శాలువాలు కప్పి సన్మానించారు.

ఫొటో గ్రాఫర్లు నిబద్ధతతో పని చేయాలి : శ్రీ దాన కిశోర్

అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో సమాచార శాఖ కమిషనర్ శ్రీ దాన కిశోర్ మాట్లాడుతూ, "సామాజిక మీడియాను ఛాయా చిత్రాలు శాసిస్తున్నాయి. ఫొటో గ్రాఫర్లు నిబద్ధతతో పని చేస్తూ సామాజిక స్పృహకు దగ్గరగా ఉండేలా ఛాయా చిత్రాలు తీస్తూ అందర్నీ మేల్కొల్పుతుండాలి" అని సూచించారు.

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ తిరుమల గిరి సురేందర్ మాట్లాడుతూ "ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఛాయ చిత్రాల ప్రదర్శన నిర్వహించాలి. ప్రెస్ అకాడమి ప్రతీ 3 నెలలకు ఒకసారి ఫొటోగ్రాఫర్లకు శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది" అని అన్నారు.

ఈ వేడుకలో 146 మంది ఫొటో గ్రాఫర్లు పంపిన 1661 ఛాయా చిత్రాలను ప్రదర్శించారు.

- రాజఫణి వల్లమూడి

"మన జీవితాలన్నీ చెట్లతోనే ముడిపడి ఉన్నాయి. అందుకే విధిగా మనం చెట్లను నరకకుండా సంరక్షించాలి. అంతేకాదు, పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా మొక్కలు నాటి అవి పెద్ద వృక్షాలయ్యేలా పెంచాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ప్రస్తుతం 19 శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచాలి. ముఖ్యంగా పిల్లలకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కలిగేలా చేయాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సూచించారు.

చెట్లు నరికే వారికి జీవిత ఖైదే సరైన శిక్ష : సి.ఎం.

అటవీశాఖ ఆధ్వర్యంలో 64వ వనమహోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం కండ్లకోయిల గ్రామంలో ఆగస్టు 19వ తేదీన జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చెప్పిన విషయాలు ముఖ్యమంత్రి మాటల్లో... "అటవీ సంపదను పరిరక్షించేందుకు చట్టాలను సవరించాల్సి ఉంది. విలువైన అటవీ సంపదను అక్రమ రవాణా చేసే స్మగ్లర్లను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటాం. పోలీసు రెవెన్యూ, అటవీ శాఖాధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశాం. అంతేకాదు చెట్లను నరికితే దోషులను పట్టుకుని యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి" అని అభిప్రాయపడ్డారు.

"చెట్లను ప్రేమిద్దాం... చెట్లను రక్షిద్దాం" అనే నినాదంతో అందరూ కృషి చేయాలి. భవిష్యత్తరాలను నిలుపుకోవాలంటే అటవీ సంపద ఎంతో ముఖ్యం. దీన్ని అందరూ గుర్తించాలి. ఈ దిశగా స్కూళ్ళు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు పెంచాలనే విధాన నిర్ణయాన్ని అమలు చేయనున్నాం. విద్యార్థులు తమ పుట్టిన రోజున ఒక మొక్కను నాటాలి. పెద్దల జ్ఞాపకార్థం తమ తల్లిదండ్రులతో మొక్కలు నాటించాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.



రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ... "మెట్రో నగరాలన్నింటిలో హైదరాబాద్ 74 శాతం వృక్షసంపదతో అగ్రస్థానంలో ఉంది" అని పేర్కొన్నారు.

వన మహోత్సవం సందర్భంగా అటవీశాఖ సి.ఎం.కు ఒక మొక్కను బహూకరించింది. పర్యావరణ పరిరక్షణపై స్కూళ్లపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ముఖ్యమంత్రి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

అంతకుముందు వేదిక సమీపంలో మేడ్చల్ సమీపంలో పాలిటెక్నిక్ కాలేజీ, విద్యుత్తు సబ్‌స్టేషన్లకు సంబంధించిన ప్రారంభోత్సవ శిలాఫలకాలను సి.ఎం. ఆవిష్కరించారు.

మాజీమంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, అటవీ శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి శ్రీ శామ్యూల్, జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీధర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు వనమహోత్సవంలో పాల్గొన్నారు.

– రాజఫణి వల్లమూడి

నడుస్తున్న చరిత్ర

అవార్డులు - రివార్డులు

* గీతం విశ్వవిద్యాలయం ఏటా అందించే 'గీతం ఫౌండేషన్' పురస్కారానికి 2013 సంవత్సరానికి గాను ప్రముఖ ఆర్థిక నిపుణుడు డా॥వి.ఆర్. పంచముఖి ఎంపికయ్యారు.
* ప్రముఖ సరోద్ విద్వాంసుడు అమ్జాద్ అలీఖాన్ 21వ రాజీవ్‌గాంధీ జాతీయ సద్భావన పురస్కారానికి ఎంపికయ్యారు.

నియామకాలు

- ✔ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ ఛైర్మన్‌గా ఎస్.గోపాల్‌ను ప్రభుత్వం నియమించింది.
- ✔ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న చిత్రా రామచంద్రన్ ముంబాయిలోని అణుశక్తి సంయుక్త కార్యదర్శిగా బదిలీ అయ్యారు.
- ✔ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) కొత్త చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి శరద్‌కుమార్ నియమితులయ్యారు.
- ✔ రిజర్వ్‌బ్యాంక్ 23వ గవర్నర్‌గా ప్రముఖ ఆర్థిక నిపుణుడు రఘురామ్ రాజన్ నియమితుల య్యారు. ప్రస్తుత గవర్నర్ దువ్వూరి సుబ్బారావు స్థానంలో సెప్టెంబర్ 4న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.

రాష్ట్రీయం

- రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలలో కాఫీ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించి గిరిజనులకు ఉపాధి కల్పించాలని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ నిర్ణయించింది.
- ప్రజా పంపిణీ వ్యవస్థలోని అక్రమాలను అడ్డుకునేందుకు రంగం సిద్ధమౌతోంది. సరుకుల పంపిణీకి రేషన్‌కార్డుదారుల వేలిముద్రను అనివార్యం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే ఆధార్‌కార్డుల జారీ క్రమంలో సమీకరించిన వేలిముద్రలను ప్రజా పంపిణీ వ్యవస్థతో అనుసంధానించనున్నారు. 'ఈ-పీడీఎస్' పేరుతో తొలిదశలో రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో దీనిని అమలు చేయనున్నారు.
- సీపీఐ (మావోయిస్టు) పార్టీతో పాటు దాని అనుబంధ సంఘాలపై విధించిన నిషేధాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- 2013-14 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో పదో తరగతి వరకూ చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు ఆధార్‌కార్డు తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- రాష్ట్ర స్థాయిలో నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్‌ఈ) నవంబర్ 17న జరుగుతుంది.

జాతీయం

- స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన అణుజలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లోని అణురియాక్టర్‌ను ఆగస్టు 9 రాత్రి క్రియాశీలం చేశారు. సంప్రదాయ డీజిల్ - ఎలక్ట్రిక్ జలాంతర్గామి తరచూ నీటిపైకి వచ్చి బ్యాటరీలను ఛార్జీ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలోని నౌకాదళ డాక్‌యార్డ్‌లో 15 వేల కోట్ల రూపాయలతో అణుజలాంతర్గామి నిర్మాణ ప్రాజెక్టును భారత్ చేపట్టింది. 2009 జూలై ప్రధాని మన్మోహన్ సింగ్ అరిహంత్‌ను ప్రారంభించారు. తాజాగా దానిలోని అణురియాక్టర్‌ను ఆన్‌చేయడంతో సముద్ర పరీక్షలకు సిద్ధమైనట్లయింది. అణుజలాంతర్గామిని సిద్ధం చేయడంతో ఆ సత్తా కలిగిన అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ల సరసన భారత్ చేరినట్లయింది.
- సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) పరిధి నుంచి రాజకీయ పార్టీలను మినహాయించేందుకు సమావేశమైన కేంద్ర కేబినేట్ (ఆగస్టు 1న) ఆమోదం తెలిపింది.

సెప్టెంబర్ నెలలో ముఖ్యమైన రోజులు	
1	జాతీయ పోషకాహార దినోత్సవం
5	ఉపాధ్యాయుల దినోత్సవం
	సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
8	ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం
14	హిందీ దినోత్సవం
16	ప్రపంచ ఓజోన్ దినోత్సవం
21	గురజాడ అప్పారావు జయంతి
26	బధిరుల దినోత్సవం
27	ప్రపంచ పర్యాటక దినోత్సవం

- పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ, యూపీఏ సమన్వయ కమిటీ (జూలై 30న) ఆమోదం తెలిపాయి.
- సుప్రీంకోర్టు 40వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ పి. సదాశివం (జూలై 19న) పదవి బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ అల్తమస్ కబీర్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. 2014 ఏప్రిల్ 26 వరకు జస్టిస్ సదాశివం ఆ పదవిలో ఉంటారు. తమిళనాడు నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన మొట్టమొదటి జస్టిస్ సదాశివం కావడం విశేషం.
- యాసిడ్ దాడులను నాన్ బెయిలబుల్ కేసులుగా పరిగణిస్తూ చట్టంలో మార్పులు తేవాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.
- దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నకు నాటి ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ పేరును కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

అంతర్జాతీయం

- పాకిస్థాన్ క్వెట్టాలో ఆత్మాహుతి దళ ఉగ్రవాది జరిపిన మానవబాంబు ఘాతుకంలో 38 మంది పౌరులు మరణించారు.
- ఇరాన్ ఏడవ అధ్యక్షుడిగా హసన్ రౌహానీ (64) (ఆగస్టు 4న) ప్రమాణ స్వీకారం చేశారు. రౌహానీని నాలుగేళ్ళపాటు అధ్యక్షుడిగా ఆమోదిస్తూ అగ్రనేత అయతుల్లా అలీ ఖొమైనీ ప్రకటన చేశారు. జూన్‌లో జరిగిన ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో రౌహానీ విజయం సాధించారు.
- జింబాబ్వే అధ్యక్షుడిగా ప్రస్తుత అధ్యక్షుడు రాబర్ట్‌ముగాబే (89) తిరిగి ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవిని చేపట్టడం ఇది ఏడవసారి. ఆయన మరో ఐదేళ్ళపాటు అధికారంలో ఉంటారు.
- పాకిస్థాన్ 12వ అధ్యక్షుడిగా మమ్నూన్‌హుస్సేన్ ఎన్నికయ్యారు. హుస్సేన్ మనదేశంలోని ఆగ్రాలో జన్మించారు.
- మొట్టమొదటి సారిగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మాట్లాడే రోబో కిరోబోను

జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (ఆగస్టు 4న) పంపింది. ఈ రోబో జపాన్ వ్యోమగామి కోయిచి వాకాటాకు తోడుగా పనిచేస్తుంది.

- అమెరికాకు చెందిన ప్రముఖ పాత్రికేయురు హెలెన్ థామస్ (92) వాషింగ్టన్‌లో (జూలై 20న) మరణించారు.
- నైరుతి చైనా ప్రావిన్స్‌లో సంభవించిన భూకంపంలో 90 మంది మృత్యువాత పడ్డారు. భూకంప తీవ్రత 6.6, 5.6గా నమోదైంది. భూకంపతాకిడికి 20 వేళ్ళ ఇళ్ళు దెబ్బతిన్నాయి.
- భారత సంతతికి చెందిన నిషాదేశాయ్ బిస్వాల్‌ను దక్షిణాసియా వ్యవహారాల విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా నామినేట్ చేశారు.

వార్తలు – విశేషాలు

- ప్రపంచం మెచ్చిన సంగీత మాంత్రికుడు ఎ.ఆర్. రెహ్మాన్ చెన్నై నగరంలో 'కేఎం కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ టెక్నాలజీ' సంస్థకు శ్రీకారం చుట్టాడు. భారతీయ సినీ సంగీతానికి సరి కొత్త శైలిని అద్దిన రెహ్మాన్ సంగీత శిక్షణకు కొత్త ఒరవడి దిద్దేందుకు ఈ సంగీత కళాశాల ఏర్పాటు చేశారు.
- ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన సమాచార హక్కు (సహ) ఉద్యమకారిణి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అభ్యర్థిని సంతోష్ కోలి (28) ఆగస్టు 7న తుదిశ్వాస విడిచారు.
- సుప్రసిద్ధ సంగీత దర్శకుడు వి. దక్షిణా మూర్తి (94) (ఆగస్టు 2న) చెన్నైలో కన్నుమూశారు. స్వయంగా కర్నాటక సంగీత గాయకుడైన ఆయన మలయాళ సినీ సంగీతంపై తనదైన సొంత ముద్ర వేశారు. తన కెరీర్‌లో వందలాది చిత్రాలకు సంగీత దర్శకత్వం నిర్వహించారు.
- ప్రముఖ రచయిత గిడుగు రాజేశ్వరరావు (80) (జూలై 21న) కన్నుమూశారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి మనవడైన రాజేశ్వరరావు కాల్పనిక సాహిత్యంలో విశేషంగా కృషి చేశారు.
- నాబార్డ్ వ్యవస్థాపక ఛైర్మన్ రామకృష్ణయ్య కన్నుమూశారు. ఆయన ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్‌గా కూడా సేవలందించారు.
- ప్రముఖ తమిళ సినీ గేయ రచయిత వాలి (82) చెన్నైలో (జూలై 18న) మరణించారు. ఆయన తమిళంలో పదివేలకు పైగా పాటలు రాశారు. 2007 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.
- ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సమర్ ముఖర్జీ (100) కోల్‌కతా (జూలై 18న)లో కన్నుమూశారు. 1940లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా చేరిన ఆయన 1964లో సీపీఐ (ఎం)లో చేరారు. పశ్చిమబెంగాల్ శాసనసభ్యుడిగా మూడుసార్లతో పాటు లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా కూడా ఆయన వ్యవహరించారు.

క్రీడలు

- ఆంధ్రప్రదేశ్ నయా సంచలనం పి.వి. సింధు ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సాధించింది. దీంతో భరత బ్యాడ్మింటన్ చరిత్రలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్‌లో పతకం సాధించిన ఏకైక క్రీడాకారిణిగా సింధు రికార్డు సృష్టించింది.
- అంతర్జాతీయ బాక్సింగ్ ర్యాంకింగ్స్‌లో దేవేంద్రో సింగ్ (47 కిలోలు) రెండోస్థానానికి ఎగబాకాడు. గత నెల ఆసియా ఛాంపియన్‌షిప్‌లో రజతం గెలిచిన అయన తాజా ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు మెరుగుపరచుకున్నాడు.
- శ్రీలంకలో యూత్ వన్డే సిరీస్‌ను భారత్ 2–0తో కైవసం చేసుకుంది.
- జర్మనీలో జరిగిన హాకీ ప్రపంచ కప్ పోటీల్లో భారత మహిళల జట్టు కాంస్య పతకం సాధించింది.
- దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య అండర్ – 16 చాంపియన్‌షిప్‌ను భారత్ గెలుచుకుంది.
- నేషనల్ డిఫెన్స్ ఛాలెంజర్స్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను భారత్ గెలుచుకుంది.
- ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ ఆల్ రౌండర్ రవీంద్రజడేజా మొదటి స్థానాన్ని కైవశం చేసుకున్నాడు.
- మన రాష్ట్రానికి చెందిన గ్రాండ్ మాస్టర్ పెంటేల హరికృష్ణ 46వ బెయిల్ ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్‌లో మాస్టర్స్, ర్యాపిడ్ కేటగిరీ టైటిల్స్ గెలుచుకున్నాడు.
- ప్రపంచ క్రీడల్లో మనదేశ స్కేటర్ ఆటగాడు అదిత్య మెహతా స్వర్ణపతకం సాధించాడు.
- స్పెయిన్‌లో జరిగిన ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో అమెరికా మహిళా స్విమ్మర్ మిస్సీ ఫ్రాంక్లిన్ ఆరు స్వర్ణాలు సాధించి రికార్డు సాధించింది.
- జింబాబ్వేతో జరిగిన ఐదు వన్డే క్రికెట్ సిరీస్‌ను భారత్ గెలుచుకుంది. సెల్‌కాన్ కప్‌ను సాధించింది.
- ఆసియా గ్రాండ్ ప్రి ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో మనరాష్ట్రానికి చెర్చిన ఆర్చర్ వై.చరణ్‌రెడ్డి మూడు పతకాలు సాధించాడు.
- అమెరికా టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ కెరీర్‌లో 53వ సింగిల్స్ టైటిల్ సాధించింది. జూలై 21న జరిగిన స్వీడిష్ ఓపెన్ ఫైనల్లో ఆమె స్వీడన్‌కు చెందిన జోనా లార్సెన్‌పై విజయం సాధించింది.
- ఆర్చరీ ప్రపంచకప్ టోర్నమెంట్లో దీపికకుమారి, రిమిల్ బురులి, బొంబేలాదేవిలతో కూడిన భారత జట్టు రికర్వ్ టీమ్ విభాగంలో స్వర్ణం సాధించింది.
- దక్షిణాసియా జూనియర్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మన రాష్ట్రానికి చెందిన ఆకుల శ్రీ జ ప్రాతినిధ్యం వహించిన భారత క్యాడెట్ బాలికల జట్టు టోర్నీలో ఛాంపియన్‌షిప్‌ను సాధించింది.

– దాసరి దుర్గాప్రసాద్

బస్సుల్లో తిరిగిన మంత్రి

ఓ మంత్రిగారు ఇళ్ళస్థలాల పట్టాలు పంచటానికి ఒక పల్లెకి వెళ్ళారు. అప్పటి దాకా నిలువ నీడ లేకుండా వుంటున్న ఆ లబ్ధిదారులు ఆనందంతో ఆయన్ని సత్కరించుకోవాలని ఎగబడ్డారు.

దాదాపు 300 మంది పూల దండలు పట్టుకుని నిలబడ్డారు.

"దండకు ఎంతైంది" అని మంత్రి వాళ్ళని ప్రశ్నించారు.

"మూడు రూపాయలు సారూ..!"

"మీ రోజు కూలీ ఎంత?"

"మూడు రూపాయలు సారూ.."

తాను మూడు క్షణాలైనా మెడలో ఉంచుకోని పూలదండల కోసం ఆ శ్రమజీవులు ఒక్కొక్కరు రోజంతా కష్టించి పనిచేస్తే తమకు లభించే మూడు రూపాయలను ఖర్చు పెట్టారు - అన్న భావనతో ఆ మంత్రి చలించిపోయారు.

అంతే! జీవితంలో ఇంకెన్నడూ ఎవరి నుంచీ పూలమాలలు స్వీకరించకూడదు అని నిర్ణయించుకున్నారు. జీవితాంతం ఆ నిర్ణయాన్నే పాటించారు.

ఆ మంత్రి పేరు మండలి వేంకటకృష్ణారావు.

అంతేకాదు, సామాన్య ప్రజల మధ్యలో తిరగాలన్న స్వీయ నియమానికి అనుగుణంగా ఆయన అనేక సార్లు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించారు.

సమాజంలో వందల ఏళ్ళుగా అణగారిపోయి, అట్టడుగుస్థాయిలో దయనీయమైన స్థితిలో ఉన్న పల్లె ప్రజలకు తిండి, బట్ట, గూడు లభించేటట్టు చేయడమే తన జీవిత ధ్యేయంగా ఎంచుకొని, చిన్ననాటి నుంచి తదేక దీక్షతో పాటుపడ్డ శ్రీ మండలి వెంకట కృష్ణారావు 1972 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మార్చి నెలలో ఏర్పడిన శ్రీ పి.వి. నరసింహారావు మంత్రివర్గంలో కృష్ణారావు గారికి మంత్రి పదవి లభించింది. "ఏ శాఖ కావాలి" అని ముఖ్యమంత్రి అడిగితే, తనకు సాంఘిక సంక్షేమ శాఖ మీద ఆసక్తి వుందని కృష్ణారావు చెప్పారు.

"అదేమిటి? ఆ శాఖను అందరూ వద్దంటారే! ఇంకా ముఖ్యమైన శాఖను మీకు ఇవ్వాలనుకున్నాను" అని శ్రీ పి.వి. నరసింహారావు అన్నారు. ఆ శాఖకు

తాను మంత్రిగా ఉంటే పేదసాదలకు సాయం చేయడానికి అవకాశం ఉంటుంది కనుక తాను ఆ శాఖను కోరుకున్నానని కృష్ణారావు గారు ముఖ్యమంత్రితో చెప్పారు. ఈ విషయాన్ని ఒక సాంఘిక సంక్షేమ సదస్సులో నరసింహారావు గారు స్వయంగా వెల్లడించారు.

బడుగు, బలహీన వర్గాల సముద్ధరణ ఒక పవిత్ర కర్తవ్యం. సాంఘిక సంక్షేమ మంత్రిగా బలహీన వర్గాల వారికి తగిన న్యాయం చేసే అవకాశం లభిస్తుందని కృష్ణారావుగారు భావించారు. సాంఘిక సంక్షేమ శాఖతో పాటు మత్స్యశాఖను కూడా చేపట్టి, ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించి ఎన్నో మార్పులు తెచ్చారు.

కృష్ణారావుగారు సాంఘిక సంక్షేమ, మత్స్య శాఖలకు మంత్రి అయ్యే నాటికి సాంఘిక సంక్షేమం అంటే ఎస్.సి. విద్యార్థుల వసతి గృహాలకు గ్రాంట్లు మంజూరు చేయడం మాత్రమే. విద్యాశాఖలో ఒక విభాగంగా అది పనిచేసేది. అందుకు సంబంధించిన అధికారులు ఎక్కువ మంది అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో ఆ శాఖకు అంత మన్నన ఉండేది కాదు. కృష్ణారావు గారు దానిని సచివాలయంలో ఒక ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయించారు.

వివిధ శాఖల్లో ఉన్న సంక్షేమ కార్యక్రమాలన్నీ ఈ శాఖ క్రిందికి తెచ్చారు. వ్యక్తుల ఆధీనంలో నడిచే హాస్టళ్ళలో ఎన్నో లోపాలు ఉండటం మూలంగా ఆ వసతి గృహాలను స్వాధీనం చేసుకొని వాటిని ప్రభుత్వమే నిర్వహించేలా ఏర్పాటు చేశారు.

ఎస్.సిలకు 10 కోట్ల రూపాయలతో 50 వేల ఇండ్లు కట్టే బృహత్ ప్రణాళికను చేపట్టి, విజయవంతంగా పూర్తి చేశారు. ఎస్.సి.లకు, వెనుకబడిన తరగతుల వారికి విడివిడిగా ఆర్థిక సహాయం కార్పొరేషన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయించారు.

రాష్ట్రంలో నిలువ నీడలేని 17 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఇళ్ళస్థలాలు సమకూర్చడానికి గాను 64 కోట్ల రూపాయలు ఖర్చు కాగల బృహత్ ప్రణాళికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. వర్ణాంతర వివాహాలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం ఇచ్చే కార్యక్రమానికి నాంది పలికారు.

సాంఘిక సంస్కరణలపై ఒక సదస్సును, మత్స్య పరిశ్రమాభివృద్ధిపై మరొక సదస్సును నిర్వహించి, సమస్యలను అర్థం చేసుకున్నారు. రాష్ట్రంలో జాలరుల జీవనోపాధిని మెరుగుపరచడం కోసం బెస్తవారికి నాటు పడవలను, నైలాన్ వలలను సమకూర్చడానికి, చేపలు పట్టడానికి అనువైన స్థలాలను వృద్ధి చేయడానికి ప్రణాళికలను రూపొందించి అమలు పరిచారు. బందరులో మత్స్య పరిశ్రమ శిక్షణా కేంద్రం, పడవల తయారీ కేంద్రం ఏర్పాటు చేశారు. బెస్తవారి పిల్లలకు కూడా ఎస్.సి పిల్లలతో సమానంగా పాఠశాలల్లోను, విద్యార్థి వసతి గృహాల్లోనూ సీట్లను కేటాయించారు.

సమాజంలో అట్టడుగు వర్గానికి చెందిన

సెప్టెంబర్ 27న హైద్రాబాద్‌లో శ్రీ మండలి వేంకటకృష్ణారావు 16వ వర్థంతి సభ నిర్వహణ సందర్భంగా...

తరతరాల విముక్తి కోసం

మాలతి వెళ్ళిపోయిందా!

పాఠకురాలిగా ఎన్నో పుస్తకాలు చదివారు. రచయిత్రిగా ఎన్నో నవలలు, కథలూ రాశారు. ఒకే వార పత్రికలో (ఆంధ్రప్రభ) 47 సంవత్సరాల పాటు 'ప్రమదావనం' శీర్షిక (ప్రతి వారమూ తప్పకుండా) నిర్వహించారు. ఎన్నెన్నో ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఎందరికో ఆమె ఆదర్శ రచయిత్రి. ఎందరికో ఆమె దగ్గర స్నేహితురాలు - ఆమే మాలతీ చందూర్.

మద్రాసులో స్థిరపడి, క్షుణ్ణంగా తమిళం నేర్చుకుని, తమిళ నవలల్ని తెలుగు వారికి అందించినట్టే, అనేక ఆంగ్ల నవలల్ని తెలుగులో పరిచయం చేశారు. ఒక పక్క ఇల్లాలుగా (ఆ దంపతులకు పిల్లలు లేరు) ఆ పనీ, రచయిత్రిగా ఈ పనీ రెండు చేతులతోనూ నిర్వహిస్తూ నెగ్గుకొచ్చిన మాలతీ చందూర్ - చెన్నైలో 21వ తేదీ (ఆగస్టు)న సాహితీలోకం విడిచిపెట్టి సుదూర లోకానికి వెళ్లిపోడం రచయితలకు, వేలాది అభిమానులకూ, మిత్రులకూ పిడుగుపాటు!

ఎప్పుడో ఏలూరు నుంచి వచ్చే 'కథా వీధి' పత్రిక మాలతి గారి పేరుని పరిచయం చేసింది. ఆమె మేనమామ చందూర్ గారు సంపాదకుడు. దరిమిలా మద్రాసుకు మారి ఆయన 'జగతి' పత్రికను నడిపారు. ఇద్దరూ రచయితలు. ఇద్దరివీ ఒకే భావాలు. ఇంట్లో ఇద్దరూ ఆ మాటా ఈ మాటా అనుకున్నా పై మాట ఆమెదే. గలగలా మాట్లాడే వారు. ఏ సందర్భం వచ్చినా, ఇంట్లో చిన్న చిన్న సమావేశాలు. పెద్ద పెద్ద రచయితలందరికీ చందూర్ల గృహం - ఆట విడుపు. సాహితీ సమావేశాలు ఎక్కడ జరిగినా, ఆ జంట అక్కడ వుండేది. ఎప్పుడైనా, ఒకరు కనిపించకపోతే -

"ఆడ చందూర్ వచ్చారు. మగ చందూరు ఎక్కడ?" అని చమత్కరించే వాళ్లం. ఎలా చేరువ అయ్యామోగాని, నేను, నా భార్య ఆ దంపతులకి చేరువయ్యాం. ఏ చిన్న సందర్భం వచ్చినా మమ్మల్ని పిలిచేవారు. రావడానికి నసిగితే, 'దండింపే'. "కుదరదు. నాకు తెలియదు. మీరు వస్తున్నారు!" అని ఫోన్ పెట్టేయగల దమ్ము మాలతి గారిది. ఇంటికెళ్ళాకా అంతే. పెట్టినది తినకపోతే, గద్దింపే. మమ్మల్నే కాదు - అందర్నీ మాట పెళుసు. ఆ

పెళుసు ఆత్మీయతకి పరాకాష్ఠ. నేను ఆకాశవాణికి ఏ పని మీద వెళ్లినా, అక్కడికి వాళ్ల ఇల్లు దగ్గరే కాబట్టి - చెప్పా చెయ్యకుండా ఇంటికి వెళ్తే, "వేళాపాళా ఏం లేదా? చెప్పా చేయకుండా వచ్చేయడమే?" అని నవ్వుతూ వెటకారంతో అన్నా - ఆ వెంటనే మర్యాదలూ మన్ననలూ.

"ఇలా ఇంతమంది వస్తూ వుంటారు కదా, మీ రాతకి భంగం కాదా?" అని అడిగితే - "దానిదారి దాందే. మీలాంటి వాళ్లు ఎప్పుడొచ్చినా ఏ ఇబ్బందీ వుండదు" అన్నది జవాబు.

బెజవాడ గోపాల రెడ్డి గారి వంటి రచయిత, రాజకీయవేత్తా ఎప్పుడు మద్రాస్‌కు విచ్చేసినా ఆ జంట ఇంటికి వెళ్లకుండా వుండరు. ఎప్పుడూ సాహిత్యం మీద చర్చలే!

మేము ఒకసారి ఢిల్లీలో నాటక ప్రదర్శన ముగించి, తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో తిరిగి వస్తూ వుంటే- ఘోరమైన రైలు ప్రమాదం జరిగింది. మాకు సంగీతం కూర్చిన హనుమంతాచార్యులు ప్రమాదంలో మరణించినా, మేం దెబ్బలు తిని ప్రాణాలతో బయట పడితే, మద్రాసులో మమ్మల్ని పలకరించడానికి అందరికంటే ముందు వచ్చిన వారు - చందూర్ దంపతులే. పైగా, గోపాలరెడ్డి గారితో! ఈ ఆత్మీయత మా పట్లే కాదు-అందరి పట్లా.

ఆ రోజుల్లో ఎందరో అభిమాన పాఠకులకి మాలతి గారి ఫోటోనయినా చూడాలని వుండేది. ఆవిడ ఎప్పుడూ ఫొటో ఇచ్చేవారు కాదు. పత్రికల్లో వేయనిచ్చేవారు కాదు. 'వనిత' పత్రికను నేను నిర్వహిస్తున్నపుడు, "మీ కలర్ ఫొటో తీసి, 'వనిత' కవర్ పేజీ వెయ్యాలని...." అని గొణిగితే- మూడో కన్ను తెరచినట్టు - రెండు కళ్లూ తెరిచి ఉరిమారు. డాంబికం కిట్టదు, ఆడంబరం కిట్టదు. 'తను గొప్ప రచయితని' అని చాటుకోడం లేదు. ఎవరైనా ఎక్కువ పొగడ్తలతో స్తుతిస్తున్నారనిపిస్తే ఆమె 'హృదయ నేత్రి' ఎర్రగా చూసేది. వంటలు, పిండి వంటలు, రాజకీయ వ్యాసాలు, సాహిత్య వ్యాసాలు, స్త్రీల ప్రగతికి వ్యాసాలు, 30 నవలలు, రేడియో నాటికలు, ప్రసంగాలు ఎన్ని రాసినా, వాటిలో స్త్రీకి ప్రాధాన్యత వుంటుంది.

కొంతకాలం ఆమె ఫిల్మ్ సెన్సార్ బోర్డులో సభ్యురాలు. ఏ కారణంగానైనా, ఆమె సినిమా చూడ్డానికి రాకపోతే, నిర్మాతలు 'హమ్మయ్య' అనుకునే వారు. ఆవిడ చూశాక, ఎక్కడైనా ఒక తప్పు మాట, ఒక అసభ్యత కనిపిస్తే విడిచిపెట్టేది కాదు. ఎంత వాదించినా, అంగీకారం కుదిరేది కాదు. అసభ్యతని సహించని- ఉన్నత భావాల రచయిత్రి. మహానటి భానుమతికి అత్యంత ఇష్టురాలు. ఆవిడని మాలతి 'గురువు గారూ' అనేది. ఒకసారి, భానుమతి గారిని భోజనానికి పిల్చి, మా ఇద్దర్నీ పిలిచారు. ఎన్ని గంటల చర్చలో! చమత్కారాలు, చతురోక్తులు, సాహిత్యం, సినిమా ఎన్నో

చదువరులను విసిగించకుండా నవల చదివించడం ఆమెకి తెలుసు. పాఠకుల నాడి తెలుసు. ఎన్నో పురస్కారాలు, సత్కారాలు, సాహిత్య అకాడమీ అవార్డులు వచ్చినా, ఆమె అందరికీ "మా మాలతే."

నిత్యం సాహితీవేత్తలతో శోభించిన ఆ గృహం రెండేళ్ళ క్రితం చందూర్‌గారిని కోల్పోయింది. మాలతిని కోల్పోయి ఇవాళ వెలవెలబోవచ్చునుగాని - ఆమె రచనలు, వ్యక్తిత్వం మాత్రం - తేజోమయమై శాశ్వత కాంతిని వెదజల్లుతూనే వుంటుంది. అందుకే మాలతి వెళ్ళిపోయిందంటే నమ్మలేకపోతున్నాను.

- రావి కొండలరావు

98480 71175

నివాళులు

కమ్మని కృష్ణమ్మ ఒడిలో పెరిగి
మమతానురాగాలు పంచుకొని
తెలుగు సాహితి జగత్తున
ఉన్నత శిఖరాలు అధిగమించి
మా సోదరి మాలతి సాగే
బహుదూరపు బాటసారిగా
మా మదిలో సాహితీ
లతలకు సుమాల గుబాళింపు
తీయని ఫలాలు తినిపించు
చందమున మా మదిలో నిలిపే
దూర తీరాలకు సాగె మాలతి చందు
రు గార్కి ఇవే మా నివాళులు !

- దూపాటి శేషకుమారాచార్యులు



కథ

తల్లీ కూతుళ్ళు

[illegible]

మనిషి

పొద్దున్నే సూర్యుడు
[illegible] ఉదయించాలి !
రాత్రికి వెలుగు వెన్నెల కావాలి !
ఎప్పటిలాగే ఆకాశం మబ్బుల
ముసుగు కప్పుకోవాలి !
సకాలంలో వర్షాలు కురవాలి !
ప్రకృతిలో ప్రతిదానినుంచీ
ప్రతిఫలం ఆశించే మనిషి
తన గురించి ప్రకృతి మాత్రం
తల తిప్పుకు పోవాలా !
[illegible]
[illegible] !!

– [illegible]

[illegible]

[illegible]

కాశ్మీర్‌లో క్రీస్తుని 'కన్గొన్నాడు'

గణితశాస్త్రం, గణాంక శాస్త్రం, భౌతిక శాస్త్రం, జన్యుశాస్త్రం, చరిత్ర, చరిత్ర రచన, బౌద్ధ పురావస్తు శాస్త్రం, సంస్కృతం, పాకృతం, బ్రహ్మలిపి, నాణేలకు సంబంధించిన విజ్ఞానం, భాషాశాస్త్రం, మార్క్సిజం, సాహిత్యం ఇలా ఏ శాఖ వారైనా డి.డి. కోశాంబిని ఇష్టపడతారు. గౌరవిస్తారు.

నిజానికి కోశాంబి కృషి పరిధిని పరికిస్తే ఎవరికైనా విస్మయం కలుగుతుంది. మానవత్వం, సామాజిక శాంతి పట్ల ఎంతో గౌరవం, ప్రేమ తపన గల విలక్షణ మేధావి దామోదర్ ధర్మానంద కోశాంబి (1907-1966).

డి.డి. కోశాంబి మహాశయులు గోవాలోని కోస్‌బెన్ అనే గ్రామంలో 1907 జూలై 31 న జన్మించారు. తండ్రి ధర్మానంద కోశాంబి బౌద్ధాన్ని అధ్యయనం చేసిన పండితుడు. ఆయన పూనాలోని ఫెర్గుసన్ కళాశాలలో పాళీ భాషను బోధించిన వ్యక్తి. హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో గౌరవ ఆచార్యులుగా పని చేసిన విద్వాంసులు. ప్రాథమిక చదువు పూనాలో సాగినా 1918 లో కోశాంబి తన సోదరితో కలసి హార్వర్డ్‌కు వెళ్ళారు. తండ్రికది రెండవ సారి.

నాలుగేళ్ళ తర్వాత తండ్రి, సోదరి భారతదేశం తరలిరాగా, తానుమాత్రం చదువు కోసం కేంబ్రిడ్జిలో ఉండిపోయారు. పాఠశాల విద్య అయ్యాక భారత దేశంలో చదువు కొనసాగించాలని వచ్చారు. అయితే ఏ కళాశాలలోనూ ప్రవేశం దొరకక, ఒక సంవత్సరం తర్వాత మళ్లీ కేంబ్రిడ్జి వెళ్ళిపోయారు.

1929 లో హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి పట్టా పొందారు. అక్కడే పి.హెచ్.డి. చేయాలని ఉండేది, కానీ ఆర్థిక సమస్యల వల్ల సాధ్యం కాలేదు. అదే సంవత్సరం వారణాసిలో కాశీ విశ్వవిద్యాల యంలో గణిత శాస్త్ర ఆచార్యులుగా చేరారు. అక్కడ పని చేసిన రెండేళ్ళలో ఆయన గణితం, జర్మనీ భాష బోధించారు.

పిమ్మట అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాల యంలోని గణిత శాఖలో చేరారు. అక్కడ శాఖ అధ్యక్షులుగా ఉండే ఫ్రెంచి గణిత శాస్త్రవేత్త అంద్రి వెయిల్ ఆహ్వానం మేరకు కోశాంబి అక్కడకు తరలి వెళ్ళారు. కానీ అక్కడ కూడా ఓ సంవత్సరమే పని చేశారు.



దామోదర్ ధర్మానంద్ కోశాంబి

1933లో తన తండ్రి ఒకప్పుడు పని చేసిన ఫెర్గుసన్ కళాశాల (పూనా) లో చేరి 14 సంవత్సరాల పాటు ఉద్యోగం చేశారు. తెలివైన విద్యార్థులు ఎంతగానో ఇష్టపడే కోశాంబి, కళాశాల యాజమాన్యంతో విభేధాలు వచ్చి ఉద్యోగం నుంచి వైదొలిగారు.

అణుశాస్త్ర విజ్ఞానాన్ని భారతదేశంలో గొప్పగా వికసింప చేసిన శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభా. అప్పుడప్పుడే టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ (టి ఐ ఎఫ్ ఆర్) ప్రారంభించారు. కోశాంబిని ఆహ్వానించగా 1946లో అక్కడ చేరారు. తొలుత భాభాతో ఎంతో సఖ్యంగా ఉన్నా - అణు విజ్ఞానం పట్ల విముఖత కారణంగా వారిద్దరి మధ్యా సంబంధాలు దెబ్బతిన్నాయి. వరల్డ్ పీస్ కౌన్సిల్‌లో చాలా చురుకుగా ఉండేవారు కోశాంబి.

1955 జూన్‌లో హెల్సింకిలో జరిగిన ప్రపంచ శాంతి సమావేశానికి భారతదేశపు బృంద నాయకుడిగా కోశాంబి వెళ్ళారు. ఆ సమావేశానికి నోబెల్ బహుమతి పొందిన భౌతిక శాస్త్రవేత్త ఫ్రెడరిక్ జూలియట్ క్యూరి అధ్యక్షత వహించగా, సైన్స్ చరిత్ర కారులు జె.డి. బెర్నాలు, తత్వవేత్త జీన్ పాల్ సార్త్రె వంటి వారు పాల్గొనడం విశేషం. (ఈ నేపథ్యం గల కోశాంబి సహజంగానే అణుశక్తి పరిశోధన నుంచి వైదొలగడంలో ఆశ్చర్యంలేదు.) 1962 లో ఆయన ఉద్యోగపు కాంట్రాక్టు కొనసాగించక పోవడంతో, అక్కడి నుంచి తప్పుకున్నారు.

1949లో ఆయన చికాగో విశ్వవిద్యాలయ గౌరవ ఆచార్యులుగా పనిచేస్తూ పాత్ జామెట్రీ బోధించారు. ఈ శాఖను ఆయనే ఆవిష్కరించడం గమనార్హం. ప్రిన్స్‌టన్‌లో గౌరవ అతిథిగా ఉన్నప్పుడు సాపేక్షతా సిద్ధాంతం గురించి ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో సమావేశమై, చర్చలు జరిపారు. 1964లో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్ ఎమిరటస్ సైంటిస్టుగా నియమింపబడ్డారు.

పాత నాణేల గురించి అధ్యయనం చేస్తున్నపుడు సంస్కృతం తప్పనిసరిగా అవసరమని గ్రహించి, సంస్కృతాన్ని అధ్యయనం చేశారు. భర్తృహారిని అధ్యయనం చేయడం మొదలు పెట్టగానే, ఆ గ్రంథం లోపభూయిష్టమైందని భావించారు. ఐదేళ్ళ కాలంలో సుమారు 400 రాత ప్రతులు శోధించి 50 మందికి పైగా మరుగున పడిన కవుల కృషిని వెలుగులోకి తెచ్చారు. అది సంస్కృత సాహిత్యానికే పెద్ద ఊరట అయ్యింది.

పండిట్ కె.వి.కృష్ణమూర్తితో కలసి భర్తృహరి కవిత్వాన్ని వ్యాఖ్యలతో ప్రచురించారు. తర్వాత సుభాషిత రత్నకోశంపై దృష్టి పెట్టారు. సంస్కృత సాహిత్యం అధ్యయనం చేస్తున్నపుడు కోశాంబికి చరిత్ర మీద ఆసక్తి కలిగింది. నిజానికి ఆయన భారతదేశపు చరిత్ర స్వభావాన్ని, విస్తృతిని పునర్

వేదాల్లోంచి బయటకొస్తోంది లోహశాస్త్రం

టిప్పు సుల్తాన్... వాడిన కత్తి ఇప్పటికీ తుప్పు పట్టకుండా ఎలా వుంది?

ఢిల్లీలోని కుతుబ్‌మినార్ దగ్గరున్న ఇనుపస్తంభం వందలాది సంవత్సరాలుగా ఎండకి ఎండి, వానకి తడుస్తున్నా, తుప్పు లేదూ, పొరలు లేచి పోవటము లేదు. ఎందుకని?

... ఇలాంటి విషయాలు అధ్యయనం చేసిన దేశ, విదేశీ శాస్త్రవేత్తలు భారతదేశంలో అనేక చోట్ల కనిపించే ఇలాంటి అసాధారణ -అతి ప్రాచీన లోహ నిర్మాణాలలో వాడిన లోహ మిశ్రితాలు అతి విశిష్టమైన గుణాలు కలిగినవై వుండటం వల్లనే వాటికి దీర్ఘకాలిక మన్నిక సాధ్యపడింది అని తేల్చారు.

లోహ మిశ్రమాలు ఏమిటై వుంటాయి? ఇది ఎలా తెలుస్తుంది? ఇది తెలుసుకుంటే రక్షణ, వైమానిక అవసరాల కోసం ఇప్పుడు మనం వాడుతున్న లోహ మిశ్రమాల కన్నా మెరుగైన మిశ్రమాలను వాడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలను సాధించవచ్చు గదా!

జ్యోతిశ్శాస్త్రాన్ని మథించి, నవగ్రహాల నడక మీద 'మానవ ఫలితం'పై వీటి ప్రభావం మీద పరిశోధన చేసి గౌరవ డాక్టరేట్ పొందిన ఆమంచి బాలసుధాకర శాస్త్రి, నాడీ జ్యోతిషం అధ్యయనంలో భాగంగా తాళపత్ర గ్రంథాలను అధ్యయనం చేస్తున్నప్పుడు ఈ 'రహస్యం' బయటపడింది.

లోహ శాస్త్రం (Metallurgy), వైమానిక శాస్త్రం (Aeronautical Engineering), అంశుబోధిని (Space Physics), రసాయన శాస్త్రం .... విజ్ఞాన శాస్త్రాలలో అతి ప్రాచీన భారతీయ విధానాలన్నీ వేదాలలో వున్నాయనీ, వాటి ఆధారంగా మన మునులు సంస్కృతంలో ఆయా శాస్త్రాలను తాళ పత్ర గంథ్రాలుగా రచించిపెట్టారనీ డాక్టర్ శాస్త్రి గుర్తించారు. అప్పట్నుంచి గత 10-12 సంవత్సరాలుగా ఈ విజ్ఞానాన్ని దేశ ప్రయోజనాలకు ఉపయోగపడేలా వెలుగులోకి తీసుకురావాలని ఆయన సాగిస్తూ వచ్చిన కృషి ఇప్పుడు హైదరాబాద్ లోని శ్రీ మహర్షి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వేదిక్ టెక్నాలజీ (SRIVT) లో సాగిస్తున్న పరిశోధనల ద్వారా జాతీయ గుర్తింపు పొందింది.

తాజాగా భారత ప్రభుత్వపు రక్షణ విభాగం ఈ పరిశోధనా సంస్థ నుంచి కోరిన రెండు పరిశోధనా ప్రాజెక్టు లేమిటంటే -

1. రక్షణ శాఖ వాడే వాహనాలకి బుల్లెట్ ప్రూఫ్ కవచంగా వాడేందుకు తక్కువ బరువుతో ఎక్కువ శక్తిమంతంగా వుండే లోహ మిశ్రమాన్ని రూపొందించడం.

2. విద్యుత్ అవసరాలను తీర్చే 'Solar PV Cells' కి అవసరమైన నానో పదార్థాలను తక్కువ ఖర్చుతో ఆర్థిక సామర్థ్యంతో తయారు చేసే ప్రక్రియను రూపొందించడం.

SRIVT ఈ స్థాయికి ఎదగటం అంత సులభంగా జరగలేదు.

గుంటూరుకి చెందిన డాక్టర్ బాల సుధాకరశాస్త్రి మాటల్లో చెప్పాలంటే- 1990 దశకంలో రోజుకి 16-17 గంటల జ్యోతిశ్శాస్త్ర అధ్యయనం, ప్రయోగాల మీద గడిపే రోజుల్లో నాడి జ్యోతిష్యానికి సంబంధించిన తాళపత్ర గ్రంథాలను అధ్యయనం చేస్తున్నప్పుడు వేద విద్య ఆధారంగా మన ప్రాచీన మునులు రూపొందించిన విజ్ఞాన శాస్త్రాలను ఆయన దర్శించటం జరిగింది. 'వేద విద్య కేవలం ఆధ్యాత్మిక విద్య కాదు, అందులో అపారమైన విజ్ఞాన శాస్త్రం దాగి వుంది. లోహశాస్త్రం, వైమానిక శాస్త్రం, ఖగోళ శాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం వగైరా శాస్త్రాల మూల ప్రక్రియలన్నీ వేద విద్యలో వున్నాయి' అని తెలుసుకున్నారు.

ఈ వేద విజ్ఞాన శాస్త్రాన్ని వెలుగులోకి తెచ్చేందుకు 1994-95లలో 12 మంది వేదాధ్యయన విద్యార్థులతో వేద విహిత శ్రీ విద్యా పీఠం ప్రారంభించారు.

వేద విద్య ప్రధానంగా మూడు జ్ఞాన శాఖలుగా విభజింపబడింది. అవి సంజ్ఞానం (సంస్కారం), విజ్ఞానం, ప్రజ్ఞానం. వీటిలో విజ్ఞాన శాఖ ప్రచారంలోకి రావాలన్న తపనతో సనాతన విద్యా విధాన పునరుద్ధరణ కోసం 'శ్రీ మహర్షి ఎడ్యుకేషనల్ ట్రస్ట్' ని ప్రారంభించారు. ఇందుకోసం ఒక పత్రికను ప్రారంభించారు.

1996-1999 కాలంలో దేశంలోని వివిధ పురాతన గ్రంథాలయాలను దర్శించి, ఇలాంటి సమాచారం వున్న తాళ పత్ర గ్రంథాలను అధ్యయనం చేస్తున్న సమయంలో ఈయన్ని బాగా ఆకర్షించిన శాస్త్రం - వైమానిక శాస్త్రం. మూడు సంవత్సరాల పాటు నిర్విరామంగా కృషి చేసి, ఈ వైమానిక శాస్త్రాన్ని తెలుగులోకి, ఇంగ్లీషులోకి అనువదించారు. 2004లో తెలుగు ప్రచురణ అయింది. హరిద్వార్‌లో 2004లో జరిగిన 'అంతర్జాతీయ వేద మహాసభ'

2012లో గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ SRIVT పరిశోధనా సంస్థను సందర్శించి నానో ఉత్పత్తులను పరిశీలించినప్పటి చిత్రం. సంస్థ ఛైర్మ్ శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.ఎస్. శాస్త్రి తదితరులు.

(International Vedic Conference) లో ఈ వైమానిక శాస్త్ర రహస్యాలను వెలుగులోకి తెస్తూ డాక్టర్ శాస్త్రి సమర్పించిన ఇది అధ్యయన పత్రానికి (ఇంగ్లీషు) ప్రథమ బహుమతి లభించింది.

పూర్వపు ఐఏఎస్ అధికారి శ్రీ వి.వి.ఆర్.కె. ప్రసాద్ ప్రోత్సాహంతో లోహాలను కరిగించే ఒక ప్రయోగశాల ఏర్పాటు చేసి ఆ ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఉదహరించిన విధంగా లోహ మిశ్రమాల తయారీకి శ్రీకారం చుట్టారు.

అలా తయారైన కొన్ని లోహ మిశ్రమాలను ఐఐటి (చెన్నై)లో ప్రొఫెసర్ టి.ఎస్. మూర్తి, 'మిధాని' పూర్వపు ప్రధాన సైంటిస్టు డాక్టర్ ఎం.ఎస్.రావులు తమ ప్రయోగశాలలో విశ్లేషించి తేల్చింది ఏమిటంటే – "ఈ లోహ మిశ్రమాలు ఇప్పటి కాలంలో తయారవుతున్న లోహ మిశ్రమాల కన్నా అత్యుత్తమ గుణాలు కలిగి వున్నాయి."

వాళ్ళ ప్రోత్సాహం డాక్టర్ శాస్త్రికి కొత్త ఉత్సాహాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కల్గించింది.

ఫలితంగా 'శ్రీ మహర్షి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వేదిక్ టెక్నాలజీ' హైదరాబాద్‌లో బేగంపేట వివహ్రాశ్రయంల వెనకాల తిరుమల తిరుపతి దేవస్థానం వారిచ్చిన భవనంలో ఏర్పాటై వేద విజ్ఞాన శాస్త్ర ఆధారిత పరిశోధనలు ప్రారంభించింది.

***

ఎనిమిదేళ్ళ క్రితం...

అప్పటి అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ మాధవన్ నాయర్ 'డాక్టర్ నాయుడమ్మ' స్మారక అవార్డు' స్వీకరించటం కోసం హైదరాబాద్ నుంచి తెనాలి కారులో వెళ్తున్నారు.

లోహ మిశ్రమాలను వేద విజ్ఞానం ఆధారంగా తక్కువ ఖర్చుతో తయారు చేయవచ్చని నిరూపించే పరిశోధనా ఫలితాల పత్రాలను తెనాలిలో SRIVT సంస్థ శ్రీ నాయర్‌కి అందించింది. అక్కడే డాక్టర్ సుధాకర్ శాస్త్రిని అడిగారు.

"పొదరన ఇంధనం, తక్కువ బరువుతో వినియోగపడగల లోహ మిశ్రమాన్ని తయారు చేయాలి. మీరు ప్రతిపాదనలు సిద్ధం చేయండి. నా వైపు నుంచి పూర్తి మద్దతు వుంటుంది."

SRIVT ఇప్పటివరకూ వేదిక్ టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి చేసిన కాలుష్య రహిత నానోమెటీరియల్స్ కొన్ని:

- నానో కాపర్ (రాగి)
- నానో టిన్ (తగరం)
- నానో జింక్
- నానో లెడ్ (సీసం)
- నానో బ్రాస్ (ఇత్తడి)
- నానో అల్యూమినియమ్
- నానో ఐరన్ (ఇనుము)
- నానో కాపర్ ఆక్సైడ్
- నానో టిన్ ఆక్సైడ్
- నానో జింక్ ఆక్సైడ్
- నానో లెడ్ ఆక్సైడ్
- నానో బ్రాంజ్ (కంచు)
- నానో అల్యూమినియం ఆక్సైడ్
- నానో ఐరన్ ఆక్సైడ్
- నానో నికెల్

SRIVT అభివృద్ధి చేసిన లోహాలు, లోహ మిశ్రమాలలో కొన్ని :

- చిలుమును అధికశాతం నిరోధించే రాగి
- బాగా మెత్తగా వుండే కంచు
- బాగా శుద్ధమైన రాగి, తగరం, జింక్ వగైరా
- పటిష్టమైన అల్యూమినియమ్

ఖనిజాలని, లోహాలని వేద విజ్ఞాన శాస్త్రం ఆధారంగా తక్కువ ఖర్చుతో, ఎక్కువ ప్రయోజనం ఇచ్చేలా ప్రాసెసింగ్ (కరిగించటం, రంగరించటం వగైరా) చేయవచ్చని నిరూపించటంలో శ్రీ మహర్షి ఇన్‌స్టిట్యూట్ సాధించిన విజయాలు ఒకటో రెండో కాదు.

ఇప్పటి వరకూ 10 లోహ మిశ్రమాల్ని ఈ సంస్థ తమ పరిశోధనశాలలో రూపొందించింది. కొలిమిలో (ధూప యంత్రం) కావలసిన ఉష్ణోగ్రతనిచ్చే మంట మీద, క్రూసిబుల్స్ (లోహాలు కరిగించేందుకు వాడే పాత్రలు) వేద విజ్ఞాన శాస్త్రంలో సూచించిన విధంగా లోహాలను కరిగించి, నిర్దిష్ట పాళ్ళలో కలిపి, అధిక శక్తిమంతంగా వుండే లోహ మిశ్రమాన్ని తయారు చేయటం జరుగుతోంది.

ఓషధి మొక్కల రసాలను ఉపయోగించి ఒక ఖనిజాన్ని ఏక దశ ప్రక్రియ ద్వారా నానోమెటల్ పౌడర్‌గా చేయవచ్చని ఈ వేద విజ్ఞాన పరిశోధనా సంస్థ నిరూపించింది. ఈ విధానంలో విద్యుత్ ఖర్చు తక్కువ. పైగా పర్యావరణ సానుకూలమైంది. ఈ విధానంలో ఉత్పత్తయిన నానోపౌడర్‌లు దీర్ఘకాల మన్నికనిస్తాయనీ, అందుకే నానో కాపర్ (రాగి), దాని ఆక్సైడ్‌లను ఇంక్‌లు, కోటింగ్ పెయింట్లు, లూబ్రికెంట్స్, ఎలక్ట్రానిక్స్, బయో మెడికల్, ఇంక్ జెట్ ప్రింటింగ్ వంటి వాటిల్లో వాడతారని ఈ సంస్థ పరిశోధనా పత్రాలు పేర్కొంటున్నాయి.

వేద శాస్త్ర విధానంలో నానో టెక్నాలజీని ఉపయోగించి, రాగి ఖనిజం నుంచి రాగి పౌడర్‌ని తయారు చేసి, నౌకల అడుగు నుండే ఇనుపపొర తుప్పు పట్టకుండా వాడితే 6 రెట్లు ఎక్కువ ప్రభావంతో పనిచేస్తుందని SRIVT నిరూపించింది.

"దీనికి కారణం – ఇక్కడ వేద విజ్ఞానం ఆధారంగా

మట్టి హారతి

మీ పోరాటం సరిహద్దుల్లోనే కాదు
ప్రకృతి వైపరీత్యాల బాధితుల కోసం కూడా!
అయిన వాళ్లే ప్రాణాలరచేత బట్టి పారిపోతుంటే
నిద్రాహారాలు మాని అందరి కోసం
ఆలోచించి శ్రమించే అన్నల్లారా!
రణరంగం నుంచి మరలి వస్తారో... రారో
ఏ తూటా మీ గుండెల్ని చీలుస్తుందో...!
మీ ప్రాణాలు దేశాని వని అనాడే అన్నారు కదా!
సమరమైనా.. ఏ సంక్షోభమైనా
హృదయ విదారక అశక్త దృశ్యాల మధ్య

మానవత్వ హస్తాలు చాపే మతం మీది!
చార్‌ధాం విలయంలో
గ్రామాలే మాయమైన బురద సునామీలో
చేయి అందుకున్న ప్రతి వాళ్ళకీ రక్షకులయ్యారు
బాధితులందరికీ దారి చూపినప్పుడు
దేవుళ్ళందర్నీ ఒకే చోట చూసినట్లుంది
రకరకాల మీ తెగింపులకు
మంచుకొండలు కరిగి కన్నీళ్ళు కార్చాయి
ఉగ్ర ప్రకృతి సిగ్గుపడి తలొంచి సలాం చేసింది.
దైవస్మరణ ఆర్తనాదాలైన చోట
మీసేవలే జేజేల గంటలయ్యాయి
ప్రాణాలు కాపాడటమో.... ఇవ్వటమో మీ కర్తవ్యమైతే
నిలువునా పులకించిన ఈ నేల మట్టితో
హారతులిస్తున్నాం జెండాలా గౌరవిస్తున్నాం.

– బొంతలకోటి అప్పారావు

కుంకుడు, చింతపండు వంటి ఔషధ మొక్కల రసాలతో కలిపి రాగి ఖనిజాన్ని నిర్దిష్ట ప్రక్రియలో ప్రాసెస్ చేసినప్పుడు వాటి అణువులు సూక్ష్మ పరమాణువులుగా విచ్ఛిన్నం చెందుతాయి. అలా ఏర్పడిన పరమాణువుల కలయికతో ఏర్పడే రాగి పౌడర్‌కి దృఢత్వం, ప్రభావం ఎక్కువ వుంటాయి. అంతేకాక ఈ విధానంలో తయారు చేసిన నానో రాగి 800 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకూ నానో స్థాయిని నిలుపుకోగలగడం విశేషం. అదే నానో టెక్నాలజీ. అప్పటి వరకూ వివిధ మెటీరియల్స్‌ని నానో టెక్నాలజీ ద్వారా తయారు చేయటానికి విద్యుత్‌ని ఉధృతంగా ఖర్చు పెడుతున్నారు. కాని అదే నానో టెక్నాలజీని వేద విజ్ఞాన శాస్త్ర విధానంలో ఉపయోగిస్తే ఖర్చు తక్కువ, వాతావరణ కాలుష్యం తక్కువ, కాని వినియోగంలో ప్రభావం ఎక్కువ" అంటారు డాక్టర్ శాస్త్రి.

SRIVT పరిశోధనల్లో తయారైన రాగి పరమాణువులు మనం తాగే నీటిలోని అతి సూక్ష్మ బాక్టీరియాను సైతం నిర్మూలించగలవని నిరూపితమైందని కూడా ఆయన అంటారు.

రాగి, గంధకం, పొటాషియమ్, అల్యూమినియమ్, కంచు–ఇత్తడి, జింక్, ఫెర్రస్ (ఇనుము) ఖనిజాల నుంచి నానో మెటీరియల్స్‌ని వేదిక టెక్నాలజీ విధానంలో తయారు చేయవచ్చని SRIVT పరిశోధనలు నిరూపించాయి.

నానో రాగి పదార్థాలను వాటి మిశ్రమాలను వేద విజ్ఞాన శాస్త్ర పరంగా చవకగా, వాతావరణ కాలుష్య రహితంగా, ఔషధ మొక్కల రసాలతో తయారు చేయవచ్చని చేసిన పరిశోధనలకు గాను SRIVT కి 2011లో భారత ప్రభుత్వం నుండి 'India Innovation Initiative' అవార్డు లభించింది.

ఈ ప్రాచీన విజ్ఞాన శాస్త్రం ఆధారంగా ఏయే లోహ మిశ్రమాల తయారీలో, లేదా నానో మెటీరియల్స్ తయారీలో ఎలాంటి ప్రక్రియల్ని అమలు చేస్తే తక్కువ వ్యయం, కాలుష్య రహితం, అధిక ప్రయోజనం సాధ్యపడతాయో అలాంటి 10 ప్రక్రియలను ఈ సంస్థ ప్రమాణీకరించి పెట్టింది. ముఖ్యంగా ఖనిజాలను / లోహాలను కాలుష్య రహితంగా శుద్ధి చేసే Green Technologies ని కూడా రూపొందించింది.

జాతీయ అవసరాల దృష్ట్యా, వ్యవసాయ రంగంలో జింక్‌లోపం వున్న వ్యవసాయ క్షేత్రాలలో భూసారాన్ని ఇనుమడింప జేసేందుకు–ఎక్కువ సామర్థ్యంతో పనిచేసే (తక్కువ వ్యయం కాగల) నానో జింక్‌ని రూపొందించే పరిశోధనలు సాగిస్తోంది SRIVT. అలాగే ఐఐటీ ముంబై, సహకారంతో కంప్యూటర్‌ల వినియోగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రాగల (జింక్ ఆధారిత) నానో సెన్సార్స్‌ని రూపొందించే పరిశోధనలు చేస్తోంది.

"వేద శాస్త్రాలు ఆధారంగా మన ఋషులు అన్ని రకాల విజ్ఞానాన్ని మనకి అందించారు. ఉదాహరణకి, వ్యవసాయం – ఇంజనీరింగ్ గురించి అశ్వలాయన మహర్షి 'అగతత్వ లహరి' గ్రంథంలో వివరించారు. వాతావరణ శాస్త్రం గురించి 'ఋతు కల్పం'లో అత్రిమహర్షి వివరించారు. నవరత్నాల గురించి వివరించే విజ్ఞానాన్ని 'రత్నప్రదీపిక'లో భరద్వాజ మహర్షి అందించారు. వైమానిక శాస్త్రాన్ని ఆయనే అందించారు. వస్త్రాల తయారీలో మనం వాడే ప్రకృతి సహజమైన రంగులు (డైస్) కి ఆధారం బోధాయన మహర్షి రచించిన వర్ణ సర్వస్వమ్ పతంజలి మహర్షి అందించిన 'లోహ రహస్యమ్'. శకటాయన ఋషి రచించిన 'లోహ తంత్రమ్ ' వగైరా అనేక గ్రంథాలు మన ఖనిజాలు, లోహాలు, ప్రకృతి సహకారంతో కాలుష్య రహితంగా మనం తయారు చేయగల పదార్థాలు, విజ్ఞానాలు వినియోగాలు అన్నీ వివరించాయి. సంస్కృతంలో తాళపత్ర గ్రంథాల్లో వున్న వాటిని అధ్యయనం చేసి, వెలికి తీసి, ఇప్పటి మానవాళి అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకు రావాలన్నదే SRIVT లక్ష్యం" అంటారు సంస్థ పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పి.వి.ఆర్.కె.ప్రసాద్.

– జీ.వి

'ఇందిర జలప్రభ'తో జీవనోపాధి భద్రం

బడుగు, బలహీనవర్గాలవారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సత్సంకల్పంతో సాగునీటి సౌకర్యాలు కల్పించడం ద్వారా తమ భూములను ఇతరులకు అమ్ముకోకుండా లబ్ధిదారులే ఆ ఫలాలు అనుభవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'ఇందిర జల ప్రభ'ను ప్రవేశ పెట్టింది.

దశాబ్దాలుగా కొండల మధ్య జీవితాన్ని గడుపుతున్న గిరిజన వర్గాల వారు సాగు చేస్తున్న భూములపై సేద్యపు హక్కులు కలిగించేందుకు అటవీ హక్కుల చట్టం 2006 ను కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. తద్వారా సుదీర్ఘ గిరిజన పోరాటానికి ఫలితం వచ్చి గిరిజనులు రైతులుగా మారి బ్రతికే అవకాశం కలిగింది.

ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పంపిణీ చేసిన భూములు, భూపంపిణీ, ఇతరత్రా పట్టాలు ఇచ్చిన భూముల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా అభివృద్ధి చేస్తున్నారు. సేద్యపు హక్కులు లేకుండా జీవిస్తున్న గిరిజనులకు ఈ అటవీ హక్కుల చట్టం వరంగా మారింది.

'ఇందిర జలప్రభ' ద్వారా పేదలకు సుస్థిర ఆస్తులు, జీవనోపాధి భద్రత, భూములను సేద్యానికి అనువైనవిగా మార్చడానికి అవసరమైన అన్ని వసతులను ఈ కార్యక్రమం కింద ప్రభుత్వమే సమకూరుస్తోంది.

భూగర్భజలాలు అందుబాటులో ఉన్నదీ లేనిదీ తెలుసుకోవడానికి సమగ్ర సర్వే జరపడానికి జియాల జిస్టుల సేవలు ప్రభుత్వ పరంగా వినియోగిస్తున్నారు. బోరు బావులు తవ్వి, విద్యుత్ సౌకర్యం కల్పించి, మోటారు పంపుసెట్లు అమర్చుతున్నారు. బోర్‌వెల్స్ నిర్మాణంతో పాటే భూగర్భజలాలు రీచార్జ్ నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. తద్వారా భూగర్భజలాలు ఎంతో కొంత మళ్లీ పునరుత్పాదన చేసే అవకాశం కలుగుతుంది.

ఈ క్రమంలోనే రంపచోడవరం మండలం పెదగెద్దాడకు చెందిన కోండ్ల రామిరెడ్డి తనకున్న పొలంలో ఇందిర జలప్రభ ద్వారా బోరు బావిని ఏర్పాటు చేసుకుని ఐటిడిఎ ఉద్యానవన సాగు విభాగం ప్రోత్సాహంతో శాటిలైట్ నర్సరీని నెల కొల్పారు. సుమారు 25 వేల మొక్కలు ఐటిడిఎ ద్వారా గిరిజన రైతాంగానికి సరఫరా చేశారు. మొక్కలు పెంచడానికి ప్లాస్టిక్ సంచులు, జీడిమామిడి విత్తనాలు ఉపాధి హామీ అనుసంధానంతో ఐటిడిఎ అందించింది.

ఒక్కొక్క మొక్కను పెంచడానికి, నీరు పోయడానికి సస్యరక్షణకు రూ.2.20 పైసలు వంతున రూ.55 వేలు చెల్లించిందని, తనకు నర్సరీ నిర్వహణకు రూ.25 వేలు ఖర్చయ్యిందని, ఆదాయం రూ.30 వేలు లభించిందని, ప్రస్తుతం నర్సరీ మొక్కలను ఐటిడిఎ కు సరఫరా చేయడం పూర్తయ్యిందని, ఈ పొలంలో కూరగాయల సాగుకు సమాయత్తమవుతున్నట్లు రైతు రామిరెడ్డి తెలిపారు. ఈ పథకాలు బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రైతు రామిరెడ్డి అన్నారు.

– వి.వి. రామిరెడ్డి, రంపచోడవరం

సినిమా(యు)

చివరి రోజుల్లో...

విజయావారి 'పాతాళభైరవి' శతదినోత్సవం. 1951.

నటుల్నీ, టెక్నీషియన్లనీ చూడగానే ప్రజలు ఒళ్లు తెలియని ఆవేశంలో పడ్డారు. చప్పట్లు, ఈలలు, కేకలు, 'జై పాతాళభైరవి',

'సాహసం చేయరా డింభకా!', 'మోసంగురో'... 'తప్పు తప్పు', 'అఫట్' అని అరుస్తున్నారు. ఇవన్నీ పింగళి నాగేంద్రరావు గారు రాసిన మాటలు. పాటలతో పాటు మాటలు కూడా ప్రసిద్ధి పొందాయి.

కొత్త మాటలు రాయడంలోనూ, దృశ్యం పండించడంలోనూ, చమత్కారాలు గుప్పించడంలోనూ నాగేంద్రరావు కలం - కొత్త దారిలో నడుస్తుంది.

సొంత ఇంట్లో అద్దెకు !

"అవన్నీ ఉన్న మాటలే. నేను కల్పించినవి కావు" అనేవారు పింగళి వారు. 'గుణ సుందరి కథ' లోని 'గిడిగిడి' నాయక పాత్రధారి శివరావుకి ఊతపదం. "గిడి గిడిఅంటే నమస్కారం. ఢింగరి, డింభకా లాంటి అన్నీ మాటలూ నిఘంటువులో వున్నాయి" అన్నారాయన.

ఇక 'మాయాబజార్' సరేసరి! సినిమా మొత్తం వినోదం. తెలుగు సినిమా సాహిత్యానికి ఒక గొప్ప వరం నాగేంద్రరావు గారు. ఆయన సంస్కృతాంధ్రాలు చదువుకున్నారు. ఎన్నో నాటకాలు రాశారు, వేయించారు. మచిలీపట్నం-మల్లాది రామకృష్ణ శాస్త్రిగారిని ప్రసాదించింది, పింగళి నాగేంద్రరావు గారినీ అందించింది. కొన్నాళ్ళు ఆయన ఖరగ్‌పూర్‌లో రైల్వేలో పనిచేశారు.

1941లో 'తారుమారు', 'భలే పెళ్లి' అని రెండు చిన్న సినిమాలు ఒకే సినిమాగా వచ్చాయి. రెండూ హాస్య చిత్రాలు. అందులోని 'తారుమారు'కు కొడవటిగంటి కుటుంబరావు గారు రచన చేశారు. 'భలేపెళ్లి' నాగేంద్రరావు రాశారు. అంతే! తర్వాతేమీ రాయలేదు. ఆయన రాసిన 'వింధ్య రాణి' నాటకాన్నే సినిమాగా (1948) తీశారు. అది పరాజయం పొందింది. పూర్తిగా సినిమా ఆశ వదులుకుని వెళ్లిపోయారు.

ఐతే, ప్రతిభ అన్నది నిశ్శబ్దంగా కూచోదు. ఎప్పుడో అది వెలికి వస్తుంది. నాగేంద్రరావు గారి కథా కల్పన, సంభాషణా చాతుర్యం తెలిసిన కమలాకర కామేశ్వరరావు గారి ద్వారా, నాగేంద్రరావు గారు మద్రాసు వచ్చి వాహినీ వారి 'గుణ సుందరి కథ' (1949)కి రచన చేశారు. కె.వి. రెడ్డి గారి దర్శకత్వంలో ఆ సినిమా విజయ పతాకం ఎగరవేసింది. నాగేంద్రరావు గారి రచనా నైపుణ్యం, సినీ ప్రపంచానికీ, ప్రేక్షక జనానికీ తెలిసింది. 'గుణసుందరి కథ'లో పాటలు, మాటలూ ఆయనే రాశారు. పాటలు, మాటల్లో కొత్తదనం కనిపించిందని సినిమా అభిమానులు శ్లాఘించారు.

'పాతాళభైరవి'తో విజయ సంస్థలో ఆస్థాన రచయితగా స్థిరపడ్డారు. విజయవారు తీసిన 'పెళ్లి చేసి చూడు, 'మిస్సమ్మ, 'గుండమ్మ కథ' చిత్రాల్లో పింగళి వారు పాటలు రాశారు. సరళమైన పదాలతో, సులభమైన భావాలతో ఆ పాటలు ప్రజల నోట పలికాయి. 'పెళ్లిచేసుకుని ఇల్లు చూసుకుని చల్లగ కాలం గడపాలోయ్', 'ఏడుకొండలవాడ' 'బృందావన మది అందరిదీ', 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' వంటి పాటలన్నీ ప్రసిద్ధి పొందినవే. 'మాయాబజార్', 'జగదేక వీరుని కథ', శ్రీకృష్ణార్జున యుద్ధం, 'పెళ్లినాటి ప్రమాణాలు', 'చంద్రహారం', 'హరిశ్చంద్ర', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' 'ఉమాచండీ గౌరీ శంకరుల కథ' మొదలైనవి నాగేంద్రరావు రచనలో వచ్చిన కొన్ని సినిమాలు. చమత్కార ధోరణిని పాటల్లో ప్రవేశపెట్టి ప్రాచుర్యం కల్పించారాయన. ఆయన ఒక మాట చెప్పేవారు. "భావం ముఖ్యం. భాషకి భావం బందీ కాకూడదు. భావానికి ప్రాధాన్యత వుందనిపిస్తే భాషకోసం బాధపడకూడదు"

'హై హై నాయకా', 'తస్మదీయులు' లాంటి మాటల్ని, ఎవరూ పుట్టించకుండా మాటలెలా పుడతాయని సమర్థించుకున్నాడు. ఆయన రాసిన పాటలు, మాటలతో వచ్చినన్ని సినిమా పేర్లు - ఇంకెవారి పాటలకీ రాలేదు. లాహిరి లాహిరి లాహిరిలో, ప్రేమకోసమై వలలో పడెనే, ఎంత ఘాటు ప్రేమయో, ఆహా నా పెళ్లంట, మాపులు కలసిన శుభవేళ, వివాహ భోజనంబు, కనులు మూసినా నీవాయే, రావోయి చందమామ వంటివి. 'సాహసం చేయరా డింభకా' 'మహాజనానికి మరదలు పిల్లా' లాంటి మాటల్లోని మాటలతో కూడా సినిమాలు వచ్చాయి. 'ఘాటు ప్రేమ', 'మా భాగ్యం కొద్ది దారి కావయ' 'చాలు చాలు నీ సాముదాయకపు వలపు పంపిణీ' వంటి చమత్కారాలు కొల్లలు. నాగేంద్రరావు గారు శృంగార, విషాద, వేదాంత, హాస్య, బీభత్స రసాలన్నింటిలోను గీతాలు రాశారు.

'ఉమా చండీ గౌరీ శంకరుల కథ' పరాజయం పొందడంతో విజయసంస్థ-కె.వి. రెడ్డి, నాగేంద్రరావులతో వున్న యూనిట్‌ను మూసేసింది. తర్వాత ఎన్.టి.రామారావుకు చాణక్య చంద్రగుప్త, శ్రీకృష్ణ సత్య చిత్రాలు రాశారు. ఎన్ని రాసినా, ఎంత ఖ్యాతి పొందినా, ఈ రోజుల్లో రచయితలు

సంపాదించినంతగా ఆ రోజుల్లోని రచయితలు సంపాదించలేదు. నాగేంద్రరావు గారు మద్రాసులో ఒక ఇల్లు కొనుక్కున్నారు. ఐతే, ఆయనకు గొంతు కాన్సర్ వ్యాధి వచ్చింది. దాని నివారణకు చాలా ధనం ఖర్చు పెట్టారు.

నాగేంద్రరావు గారు బ్రహ్మచారి. 90 సంవత్సరాల తల్లిగారుండేవారు. అనసూయమ్మ గారనే ఆవిడని వంటకీ, తల్లిని చూసుకోవడానికీ ఏర్పాటు చేశారు. తల్లిగారు మరణించిన తర్వాత కూడా అనసూయమ్మ కొనసాగారు. ఆమె కొడుకు రామూర్తికి చదువు చెప్పించి పబ్లిసిటీ నేర్పించారు. వాళ్లు దగ్గర బంధువుల కంటే మిన్నగా నాగేంద్రరావు గారిని చూసుకున్నారు. ఆయన వ్యాధి ముదిరింది. డబ్బు అవసరాన్ని బట్టి, తన ఇంటిని ఘంటసాల గారికి చౌకగానే అమ్మేశారు. ఆ ఇంట్లోనే పైన ఒక గది అద్దెకి తీసుకుని వుండేవారు.

మద్రాసులో ఇంకేం పనిలేదని, తనవూరు వెళ్లిపోదామన్న ఉద్దేశంలో వున్నారు గాని, వ్యాధి తీవ్రత 'ధనం' కోరుతూనే వుంది. ఎన్నో చిత్రాలకు వచ్చిన శతదినోత్సవ బహుమతులు (ఆ రోజుల్లో వెండి షీల్డు ఇచ్చేవారు) అమ్మేశారు! తన దగ్గర వున్న పెద్ద లైబ్రరీ కూడా అమ్మేయాలని ఆరుద్ర గారితో చెప్పి వుంచారు. నరసరాజు గారితో కూడా ఆ మాట అంటే, లైబ్రరీ అమ్మ వద్దని, ఆయనకు ఎంత అవసరమో అడిగి ఆ డబ్బు ఇచ్చారు నరసరాజు గారు. శ్రీకృష్ణ సత్య, చాణక్య చంద్రగుప్త చిత్రాలకు చేసిన రచనలకు సంబంధించి కొంత బకాయి వున్నట్టుంది గాని, అడగలేక పోయారు.

నాగేంద్ర రావు గారి ఆరోగ్య స్థితి, ఆర్థిక పరిస్థితి తెలిసి వుంటే, నాగిరెడ్డిగారో, రామారావు గారో సహాయం అందించే వారే గాని, వారికి తెలియలేదు. దగ్గర మిత్రులు కూడా డబ్బు అడుగుతారేమోనని కాబోలు, తెలిసి కూడా రాలేదుట! ఎప్పుడో ఆయన దగ్గర అప్పు తీసుకున్న వాళ్లెవరో ఇచ్చిన ప్రామిసరీ నోట్లున్నాయి. వాటిని రామ్మూర్తి పేర రాశారు. అతన్ని దత్తత తీసుకున్నారు. తను సంపాదించుకున్న ఇంట్లోనే అద్దెకున్న నాగేంద్రరావు గారు - కాన్సర్ వ్యాధికి బలయిపోయారు! రామ్మూర్తి దహన సంస్కారాలు నిర్వర్తించాడు... తెలుగు సినిమా రచనకి కొత్తదారి వేసి, ప్రేక్షక జనం గుండెల్లో గూడు కట్టుకున్న పింగళి వారి చివరి రోజులు అలా గడిచాయి. ఐతే, ఆయన చిరంజీవి! ఒక్క 'మాయబజార్' చాలదా?- ఆయన చిరంజీవత్వానికి?

- రావి కొండలరావు *98480 71175*

జీవగడియారం

భూమి సూర్యుడి చుట్టూ గుండ్రంగా తిరగడంవల్లే రాత్రీపగళ్లూ ఏర్పాటయ్యాయన్నది తెలిసిందే. వాటి మీద ఆధారపడే మన దైనందిన జీవితం ఉంటుంది. దీన్నే జీవగడియారం అంటుంటాం. అయితే అది మన మెదడు ఆదేశానుసారం ఒక రిథమ్‌లో తన పని చేసుకుపోతుంది. నిద్ర, వేకువ, తిండి, జీవక్రియ... ఇవన్నీ కూడా ఇందులో భాగాలే. అయితే ఆధునిక రాత్రి పూట మెలకువగా ఉండి పనిచేయడం, తినడం... వంటి పనులు చేయడం వల్ల మన జీవగడియారం వాటిని జీర్ణించుకోలేదు. ఫలితంగానే డిప్రెషన్, పార్కిన్‌సన్స్... వంటి వ్యాధులు వస్తున్నాయని న్యూరాన్ పరిశోధకులు పేర్కొంటున్నారు.

అంతేకాదు, జీవగడియారం లేదా మెదడు గడియారం ప్రొటీన్ల తయారీ అనే ప్రక్రియ మీద ఆధారపడి ఉంటుంది. ఈ విషయాన్ని లోతుగా అధ్యయనం చేసిన పరిశోధకులు ఓ రకమైన ప్రొటీన్‌ను తొలగించి చూడగా మెదడు గడియారం పనితీరు మరింత మెరుగయినట్లు గుర్తించారు. ఎలుకల్లో చేసిన ఈ పరిశోధనలో 4ఇ. బి.పి.1 అనే ప్రొటీన్‌ను తొలగించి చూడగా జీవగడియారం కారణంగా తలెత్తే ఇబ్బందులన్నీ తొలగిపోయాయట. దీన్ని బట్టి ప్రస్తుత కాలంలో రాత్రి పగళ్లకు తేడా లేకుండా పనిచేయాల్సి రావడం, ప్రయాణాలు చేయడం తప్పదు. కాబట్టి జీవగడియారం వల్ల తలెత్తే ఇబ్బందులన్నీ తొలగిపోవాలంటే ముఖ్యంగా జెట్‌లాగ్ వంటి సమస్యలను నివారించాలంటే ఈ ప్రొటీన్ పనిచేయకుండా చేస్తే చాలని వాళ్లు పేర్కొంటున్నారు.

గుండెనొప్పి ఎందుకొస్తుంది?

కొలెస్ట్రాల్ పెరగడం, మందు కొట్టడం, పొగని పరోక్షంగా పీల్చడం... వంటి కారణాల వల్లే గుండెనొప్పుల సంఖ్య పెరిగిందని కోల్‌కతాకి చెందిన కెమిల్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన పరిశోధకులు పేర్కొంటున్నారు. ఈ విషయం గురించి వీళ్లు యాభై ఏళ్ల వయసు దాటిన వృద్ధ మహిళలూ, పురుషుల మీద పరిశోధనలు చేసి తేల్చారట. ఇంకా వీటికి అదనంగా శారీరక వ్యాయమం లోపించడం, ఊబకాయం, మధుమేహం, వారసత్వం... వంటి ఇతర కారణాలన్నీ జోడించారు. కాబట్టి ఆయా అలవాట్లు ఉన్నవాళ్లు వాటిని ఎంత త్వరగా మార్చుకోగలిగితే అంత మంచిదని హెచ్చరిస్తున్నారు.

టెస్ట్‌ట్యూబు బేబీలు ఇక చౌక!

క్షమించండి.... మార్కెట్లో ఏదో ఉల్లిపాయల ధర తగ్గిందహో అన్నంత తేలిగ్గా పిల్లల ధర కూడా తగ్గిపోయిందంటున్నారేంటీ అని ఫీల వకండి. కానీ మున్ముందు టెస్ట్ ట్యూబుల ద్వారా పిల్లల్ని కనేవాళ్ల సంఖ్య పెరుగుతుందనేది నిజం. ఎందుకంటే సుమారు 20 వేల రూపాయలకే బేబీ వచ్చేస్తుందట. మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీ పుట్టి ఇప్పటికి సుమారు ముప్పయ్యేళ్లు. ఆ రోజు నుంచి ఇప్పటివరకూ పరిశోధకులు మరింత చౌక పద్ధతుల కోసం అన్వేషిస్తూనే ఉన్నారు. ఎందుకంటే పాశ్చాత్య దేశాల్లో ఈ పద్ధతిలో పిల్లల్ని కనాలంటే ఆయా తల్లిదండ్రులు చాలా పెద్ద మొత్తాన్నే వెచ్చించాల్సి వస్తోంది.

అయితే మొత్తంగా ప్రయోగశాలలో వాడే పరికరాలనూ అందులో వాడే ఫెర్టిలిటీ మందుల ను ఉంచేందుకూ కేవలం చిన్న షూ బాక్సులాంటి ఓ పరికరాన్ని తయారుచేశారట. దీనివల్ల చాలా ఖర్చు తగ్గిపోనుందట. అదెలా అంటే తక్కువ రకం ట్యాబ్లెట్ల ద్వారా మహిళల్లో సంతానవృద్ధిని పెంచి గుడ్లను సేకరిస్తారు. అలాగే కేవలం రెండే టెస్ట్‌ట్యూబుల్లో ప్రత్యేకమైన ద్రావకాల్ని ఉంచుతారట. అదే ఇంక్యుబేటర్లకయితే వేల డాలర్లు ఖర్చవుతాయి. ఒక పరీక్షనాళికలో కార్బన్‌డైఆక్సైడ్ ద్రావణం తయారీకి వాడతారు. అంటే ఈ పరీక్షనాళికలో గర్భాశయ వాతావరణం నెలకొనేలా చేస్తారు. తరవాత దీన్ని మరో పరీక్షనాళికకి కలుపుతారు. అందులో ఓ అండం, వేలకొద్దీ శుక్రకణాలూ ఉంటాయి. అప్పుడు ఈ రెండింటినీ నులివెచ్చని వాతావరణం ఉన్న ప్రదేశంలో రెండు మూడు రోజులు ఉంచుతారు. పిండం రూపొందిందా లేదా అన్నది ఎప్పటికప్పుడు మైక్రోస్కోపు ద్వారా పరీక్షించి ఏర్పడిన వెంటనే తల్లి గర్భాశయంలోకి చొప్పిస్తారు. దీనివల్ల రకరకాల సమస్యలతో పిల్లలు పుట్టని అనేకమంది దంపతులు సంతానాన్ని పొందవచ్చని బెల్జియం నిపుణుల బృందం పేర్కొంటోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం సుమారు 16 కోట్ల మంది దంపతులు సంతానలేమితో బాధపడుతున్నారట. ముఖ్యంగా వర్ధమాన దేశాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉన్నదట. అందుకే దీన్ని వాడుకలోకి తీసుకువచ్చేందుకు నిపుణులు ప్రయత్నిస్తున్నారు.

దంత శుభ్రత లోపిస్తే....

క్యాన్సర్ రానూ వచ్చు అంటున్నారు అమెరికన్ అసోసియేషన్ ఫర్ క్యాన్సర్ రిసెర్చ్ నిపుణులు. ఎందుకంటే నోటి క్యాన్సర్లు వచ్చే కేసుల్లో 80 శాతం కేవలం తరచూ నోటి వ్యాధులతో బాధపడేవాళ్లలోనే వస్తున్నట్లు వాళ్లు గుర్తించారు. ముఖ్యంగా తరచూ చిగుళ్ల నుంచి రక్తం కారడం,

దంత సమస్యలు ఉన్న వాళ్లలో ఓరల్ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇన్ఫెక్షన్‌ను తగ్గించవచ్చట. నిజానికి ఈ ఇన్ఫెక్షన్ వల్ల దంతాలు కూడా పుచ్చిపోతుంటాయి. ఇది తీవ్రంగా ఉంటే క్యాన్సర్ వచ్చే అవకాశాలూ ఎక్కువే. కాబట్టి నోటిలో తరచూ సమస్యలు వస్తుంటే ముందుగానే జాగ్రత్త పడటం మంచిది. అదీగాక నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంది అని వెనకి ఓ సామెత ఉంది. దీన్ని కాస్త మార్చుకుని 'నోరు మంచిగా ఉంచుకుంటే మన శరీరమూ బాగుంటుంద'న్నది గుర్తుంచుకోవాలి.

గోడల్లోనూ విషవాయువులు!

కర్బన్ మోనాక్సైడ్ ఎంతటి కాలుష్యకారకమో మనకు తెలుసు. అయితే అది జిప్సమ్ గోడల్లోకి చాలా సులభంగా చొచ్చుకుపోతుందట. అయితే జిప్సమ్ ఎక్కడ ఉంటుందీ అనుకుంటున్నారా? ఇది మన ఇంటిగోడల నిర్మాణంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంటే మనకు తెలియకుండానే మన ఇంట్లో కార్బన్ మోనాక్సైడ్ తిష్ఠ వేసుకుంటుందని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాహనాల్లోంచి వెలువడే ఈ వాయువు చాలా సులభంగా పోడి గోడల్లోకి చొచ్చుకుపోతుందట. అంతేకాదు, అమెరికాలో యేటా అనేకమంది ఏటా ఈ విషవాయువు కారణంగా చనిపోతున్నారట. అందువల్ల ఇంటి గోడల నిర్మాణంలో జిప్సమ్ వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

– హేమంత్

ఒక విశ్లేషణ

పర్యాటకంలో మనం ఎక్కడున్నాం?

పర్యాటక రంగం ఎంతగా అభివృద్ధి చెందుతూ ఉంటే ఆ దేశానికి లేదా ఆ రాష్ట్రానికి ఆదాయంతోపాటు అక్కడి యువతకు సత్వరంగా ఉపాధి లభిస్తుంది. మన దేశంలో పర్యాటకులను అత్యధికంగా ఆకర్షిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి చెందింది. మన రాష్ట్రంలో ఉన్న ఆధారాలు, సాంప్రదాయాలు, కళలు, ప్రాచీన గుహలు, వారసత్వ వనరులు, ప్రకృతి రమణీయత, ప్రత్యేకించి తిరుమల తిరుపతి, మొదలైన వాటివల్ల పర్యాటక రంగం దినదినాభివృద్ధి జరుగుతోంది.

ఇటీవల వెల్లడించిన టూరిజం శాఖవారి నివేదిక ప్రకారం స్వదేశీ పర్యాటకులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ 2012వ సంవత్సరంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

ఐక్యరాజ్య సమితి నిర్వచనం ప్రకారం ఆనందంకోసమో, సెలవుల్లోనో, స్వస్థత నిమిత్తమో, తీర్థయాత్రగానో, కుటుంబ సమేత యాత్రగానో, ఏదైనా పనిపైనో, సమావేశాలు, సదస్సుల కోసమో మరొక దేశాన్ని సందర్శించి అక్కడ కనీసం 24 గంటలు ఉండే వ్యక్తిని అంతర్జాతీయ పర్యాటకుడు అంటారు.

పర్యాటకం రెండు రకాలు : 1. దేశీయ పర్యాటకం, 2. అంతర్జాతీయ పర్యాటకం.

పర్యాటక ప్రాధాన్యత

* జాతీయ ఆదాయం, రాష్ట్ర ఆదాయం పెరగడానికి పర్యాటకం ఎంతగానో ఉపయోగపడుతుంది.
* కీలకమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జనతో పాటు విదేశీ వాణిజ్యంలోని శేషాలను భర్తీచేయడానికి కీలకమైనది.
* పర్యాటకం వలన స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ఏర్పడుతుంది.
* గ్రామీణ పర్యాటకం వలన ఆర్థికాభివృద్ధి జరిగి ప్రాంతీయ వ్యత్యాసాలు తగ్గించవచ్చు.
* రవాణా, హోటళ్ళు, విద్యుత్ మొదలైన మౌలిక సౌకర్యాల వృద్ధి జరుగుతుంది.
* పర్యాటక రంగం శ్రమాధారమైంది. ప్రత్యేక నైపుణ్యాలు అవసరం లేకుండానే ఉపాధి లభిస్తుంది.
* ఆర్థిక మందగమన పరిస్థితుల నుంచి ఆర్థిక వ్యవస్థను రక్షించే సత్తా పర్యాటక రంగానికి ఉంది.
* తక్కువ కాలంలో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం లభించేది పర్యాటక రంగం నుంచి మాత్రమే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోంది. ఎ.పి.యస్.ఆర్.టి.సి.కి అనుబంధ సంస్థగా ఆంధ్రప్రదేశ్ ప్రయాణ, పర్యాటక అభివృద్ధి సంస్థను 1976లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సంస్థను 1981లో స్వతంత్ర ప్రభుత్వ సంస్థగా మార్పు చేశారు. 1986లో మన రాష్ట్రంలో పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రయాణ, పర్యాటక అభివృద్ధి సంస్థను 2000 సంవత్సరంలో ఏ.పి.టి.డి.సిగా మార్చారు (ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ).

పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏ.పి.టి.డి.సి. పలు చర్యలు చేపట్టింది.

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం అవసరమైన అవస్థాపన సౌకర్యాలు కల్పించడం. పర్యాటక అవకాశం ఉన్న ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం. తీర్థ యాత్ర పర్యాటకం, వైద్యపర్యాటకం, సముద్రతీర పర్యాటకం, ఆవరణ పర్యాటకం మొదలైనవాటి ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడం. పర్యాటకులను ఆకర్షించడం కోసం వివిధ రకాలైన టూరిస్టు ప్యాకేజీలు ప్రకటించడం.

దేశంలోను మరియు విదేశాలలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకం గొప్పతనాన్ని గూర్చి ప్రచారం నిర్వహించడం. పర్యాటకులకు అవసరమైన సమాచారం సలహాల కోసం ఉచిత టోల్‌ఫ్రీ నెం. 1-800-4254-5454 ను నిర్వహించడం.

సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం

పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా పర్యాటక రంగం మన రాష్ట్రంలో విస్తరిస్తోంది.

సంవత్సరం	ప్రయాణికులు (లక్షల్లో)	ఆదాయం (కోట్ల రూపాయల్లో)
2005-06	24.96	59.18
2006-07	53.54	76.46
2007-08	62.47	100.89
2008-09	73.79	109.00
2009-10	77.48	116.70
2010-11	41.63	124.68
2011-12	42.22	137.03

అయితే ఇటీవల వెల్లడించిన టూరిజం శాఖవారి గణాంకాల ప్రకారం 2012వ సంవత్సరంలో 20.68 కోట్ల మంది స్వదేశీ పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం సాధించింది.

అత్యధిక స్వదేశీ పర్యాటకులను ఆకర్షించిన మొదటి ఐదు రాష్ట్రాలు -

ఆంధ్రప్రదేశ్ -20.68 కోట్లు (సందర్శించిన పర్యాటకుల సంఖ్య), తమిళనాడు -18.41 కోట్లు, ఉత్తరప్రదేశ్ -16.84 కోట్లు, కర్ణాటక -9.4 కోట్లు, మహారాష్ట్ర - 6.63 కోట్లు.

కాగా 2012 గణాంకాల ప్రకారం అత్యధికంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించిన మొదటి ఐదు రాష్ట్రాలు

మహారాష్ట్ర - 5.1 లక్షలు (సందర్శించిన పర్యాటకుల సంఖ్య), తమిళనాడు - 3.6 లక్షలు, ఢిల్లీ -2.3 లక్షలు, ఉత్తరప్రదేశ్ - 2.0 లక్షలు, రాజస్తాన్ - 1.6 లక్షలు.

మన రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధి కోసం ఏ.పి.టి.డి.సి. ఆధ్వర్యంలో 50 హరిత హోటళ్లు, 3 టూరిస్టు కాంప్లెక్సులు (తిరుపతి, కర్నూలు, పుట్టపర్తి) 1288 గదులతో ఏర్పాటు చేశారు. అవేకాక 50 హోటళ్ళను 1049 గదులతో ఏర్పాటు చేసింది. దేశంలోనే మొదటిసారిగా పర్యాటకుల సౌకర్యం కోసం వాల్వో బస్సులను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టింది.

ప్రస్తుతం ఏ.పి.టి.డి.సి. ఆధ్వర్యంలో అనేక రకాల పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయి. టూరిజంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్' సంస్థను 2005లో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం దీనిని డా.వై.యస్. ఆర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌గా మార్చారు. ఈ సంస్థ 2012వ సంవత్సరం ఉత్తమ టూరిజం ఎడ్యుకేషనల్ అవార్డు గెలుచుకుంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే తిరుపతి, జహీరాబాద్‌లలో హోటల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి రాష్ట్రస్థాయి సంస్థలు నెలకొల్పేందుకు నిధులు కేటాయించింది. 2013-14 బడ్జెట్‌లో పర్యాటక శాఖ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 163 కోట్లు కేటాయించింది.

2013 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది.

భారతదేశానికి అత్యధికంగా వచ్చే విదేశీ యాత్రికులలో మొదటి స్థానం అమెరికాది. రెండవ స్థానం శ్రీలంకది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా వచ్చే స్వదేశీ పర్యాటకులతో మహారాష్ట్ర మొదటి స్థానం, కర్ణాటక రెండవ స్థానం. మన రాష్ట్రంలో స్వదేశీ పర్యాటకులను అత్యధికంగా



ఆకర్షించే జిల్లా చిత్తూరు. విదేశీ పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించే జిల్లా రంగారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక విధానాలు

ఆరు వందలకు పైగా పర్యాటన ప్రదేశాలు ఉండి 'కోహినూర్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి చెందిన మన రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం పర్యాటక విధానాలను అమలు పరుస్తోంది. దీనిలో భాగంగా మొదటి పర్యాటక విధానం 1994లో ప్రవేశ పెట్టారు. రెండవ పర్యాటక విధానం 1998, మూడవ పర్యాటక విధానం 2006, నాల్గవ పర్యాటక విధానం 2010. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యాటక విధానం ఇదే.

2010 పర్యాటక విధానం ముఖ్యాంశాలు

ఇన్‌బౌండ్ టూరిజాన్ని ప్రోత్సహించారు, టూరిజం అభివృద్ధిలో ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. ముఖ్యంగా ఆమ్ ఆద్మీ టూరిజం, ఏకో టూరిజం, గ్రామీణ టూరిజంను ప్రోత్సహించాలి, సురక్షితమైన మరియు బాధ్యాతాయుతమైన పర్యాటకాన్ని వృద్ధిచేయాలి, అడ్వెంచర్ పర్యాటకాన్ని ప్రోత్సహించాలి.

పర్యాటక అభివృద్ధికి అవరోధాలు

పర్యాటకం విరాజిల్లడానికి కావలసిన ప్రధానమైన అంశం భద్రతా వాతావరణం. ఎప్పుడైతే పర్యాటకులు అభద్రతకు లోనవుతారో దాని ప్రభావం పర్యాటకుల రాకమీద పడుతుంది. అసోచామ్ వారి సర్వే ప్రకారం ఢిల్లీ రేప్ ఘటన వల్ల భారతదేశం 25 శాతం విదేశీ పర్యాటకుల రాకను కోల్పోయింది. ప్రస్తుతం పర్యాటకం ధనిక వర్గాల వారికి ఆటవిడుపుగా వుంది. అలాకాకుండా మధ్యతరగతి వర్గాల లక్ష్యంగా ప్రత్యేక చర్యలు లేకపోవడం. దేశ స్థాయిలో వీసా సౌకర్యాలు సులభతరమైనప్పుడే విదేశీ పర్యాటకం అభివృద్ధి చెందుతుంది.

ప్రస్తుతం వీసా ఆన్ ఎరైవల్ కింద 11 దేశాల ప్రజలకు మాత్రమే టూరిస్టు వీసా సౌకర్యం ఉంది. దీనిని మరిన్ని దేశాలకు విస్తరించాలి. వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం అవసరం.

మనకున్న వనరులను పూర్తిస్థాయిలో విని యోగించి, అవస్థాపన సౌకర్యాలు వృద్ధిపరిచి, సరైన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక సంస్థలను పర్యాటక అభివృద్ధిలో భాగస్వామ్యం చేసినట్లైతే మన రాష్ట్రంలో పర్యాటక రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లటం ఖాయం.

– *ధూళిపూడి మహేంద్రబాబు*

తాజా గోరింటపూల గుత్తిని తురుముకుంటారట. చెవులకు జూకాలుగా శిరీష పుష్పాలను ధరిస్తారట. పాపిటలోంచి నుదుటిమీదికి కడిమి పువ్వును అలంకరించుకొంటారట. చేతిలో కమలం ఉంటుందిట – అంటే, బహుశా దాని తూడును చెయ్యి పొడవునా గాజుల్లోకి దోపుకుంటారేమో! ఈ శ్లోకం ఏంటంటే, 'హస్తే లీలాకమలం, అలకే బాలకుందాను విద్ధం'... అదయ్యా మన సంస్కృతి! అంతే గాని, చెప్పులూ, చెంబులూ, చెముడు కాకి ఈకలూ కాదు! మనం ఇప్పుడు ఇదిచూసి 'ఇదే కాబోలు ఫ్యాషనంటే' అనే భ్రమలో పడిపోతున్నాం. దాన్ని అనుసరించటానికి తెగ ఉబలాటపడిపోతున్నాం!"

హేతుపతి, నిశ్శంకరావు వైపు మెచ్చుకోలుగా చూశాడు.

సంరంభం అన్నాడు, "నువ్వేన్నయినా చెప్పు నిశ్శంకరావూ, నేను ఉండబట్టలేకపోతున్నాను. ఏదేదో అయిపోతోంది. 'ఎక్కడో పుందు, చెప్పుకుంటే మానం పోయే, చెప్పకుంటే ప్రాణం పోయే' అన్నట్టుగా ఉంది నా పరిస్థితి."

నిశ్శంకరావడిగాడు, "అవునయ్యా హేతుపతీ, ఎఫ్ టీవీ వాడు చూపిస్తూన్న ఆ పట్టణాల్లో – అదే, మిలన్, పారిస్, లండన్, న్యూయార్కు – వగైరాల్లో వీధుల్లో మగాళ్లూ ఆడాళ్లూ వేసుకుని తిరుగుతూ ఉండే ఫాషన్ దుస్తులివ్వేనా?"

హేతుపతి నచ్చచెబుతున్నట్టుగా అన్నాడు, "కాదు, అక్కడి వాళ్లు బయటికొస్తే మనలాగే గౌరవప్రదమైన దుస్తులేసుకుని తిరుగుతూంటారు. విచ్చలవిడిగా దుస్తులు వేసుకోవటం తగ్గింది. అసలు విచ్చల విడితనం పట్లే ప్రజలు మొహం ముడుచుకుంటున్నారు. కనుకనే పూర్వపు అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్, తన వివాహేతర శృంగారం విషయం బయటపడగానే, జాతి యావత్తూ తనను తప్పుపడుతుందేమోనని వణికిపోయాడు! నిశ్శబ్దంగా తన తప్పుని ఒప్పేసుకున్నాడు. ఆ అమ్మాయితో రాజీకొచ్చేశాడు!"

సంరంభం అడ్డవచ్చాడు, "అక్కడ తగ్గిందంటావేంటి! మన దేశానికి ఫాషన్ పేరుతో దిగుమతి అవుతూన్న అర్ధనగ్న ప్రదర్శన అంతా అక్కడిది కాదా? వాళ్లేమో బహిరంగంగా సుఖంగా బతికేస్తున్నారు, మనం మడి, మడి అంటూ రహస్యంగా ఏడుస్తున్నాం!"

హేతుపతి అన్నాడు, "నిజమే, అరవైల్లో అమెరికాలో సెక్స్ వెర్రితలలు వేసిన మాట నిజం. దానివల్ల భార్యా భర్తల మధ్య అనుమానాలూ, ఈర్ష్యాద్వేషాలూ పెచ్చరిల్లి విడాకులు పెరిగిపోయాయి. కుటుంబ వ్యవస్థ పతనమైపోయింది. ఒంటరి వాళ్లయిన వాళ్లు డిప్రెషన్‌తో పిచ్చివాళ్లయ్యారు. పిల్లలు నేరమనస్కులయ్యారు! ..... కానీ, తొంభైల్లో ఆ జాతి మేల్కొనటం మొదలైంది. అంతే కాదు. విడాకులు తీసుకున్న తర్వాత కూడా వాళ్లే మళ్లీ పెళ్లిచేసుకుని కలిసి జీవించాలనే తపన కూడా మొదలైంది. దాని ప్రభావమే – కుటుంబ సంక్షేమదినం, మహిళా సంక్షేమదినం, మాతృసంక్షేమ దినం, శిశు సంక్షేమదినం – వగైరాల కేటాయింపు. మనకి ఇప్పుడు దిగుమతి అవుతున్నది వాళ్ల తాలూకు గతకాలపు మరీ భ్రష్టు పట్టిన సంస్కృతి... మనం వాళ్లకెప్పుడూ వెనగ్గా ఉంటాం గదా!"

ఆలోచిస్తూ సంరంభం అన్నాడు, "మరయితే నాలాంటి మేధావిని కూడా ఇంతగా ప్రభావితం చేస్తోందే ఈ టీవీ, నీ ఉద్దేశ్యంలో ఇలాంటి ఛానళ్ళ లక్ష్యం ఏమిటంటావు?"

చటుక్కున నిశ్శంకరావన్నాడు, "నీలాంటి మేధావులొక లెక్కే కాదు. రాబోయే మన పిల్లల తరాలే మనకు సమస్య... మొన్న మా మనవరాలు– నాలుగేళ్ల గుంట– పరికిణీతో గుండ్రంగా తిరుగుతూ తిరుగుతూ హఠాత్తుగా నేలమీద వెల్లకిలా పడిపోయింది. కాళ్లు రెండూ చెరో దిక్కుకీ చాపేసి, 'తాతా, టీవీలో అమ్మాయిలాగా నేను బాగున్నానా?' అంది అదీ పరిస్థితి!"

